ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

18-11-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 290 పేజీలు: 12 వెల: 6.50

బిజెపి నేత నవనీత్ కౌర్‌పై పార్టీ ర్యాలీలోనే దాడులు
హైపర్ సోనిక్ క్షిపణి పరీక్ష సక్సెస్
9లో

# రాష్ట్రానికి పెట్టుబడుల వరద



● విశాఖలో రూ. 84 వేల కోట్ల ప్రాజెక్టును 29న ప్రారంభించనున్న ప్రధాని మోడీ ● 25 వేల ఉద్యోగాలకు అవకాశం ● రూ. 30 లక్షల కోట్లు లక్ష్యంగా చర్యలు ● కొత్త పారిశ్రామిక విధానాలకు భారీగా స్పందన: సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగంలో తీసుకుని వచ్చిన విధానాలు, ప్రణాళికలకు మంచి స్పందన లభిస్తోందని సిఎం నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వేర్వేరు పోస్టుల్లో చంద్రబాబు పలు విషయాలు వెల్లడించారు. ఆయన నూతన పారిశ్రామి విధానాల అమలులోకి తీసుకుని వచ్చిన తరువాత జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులు అనుహ్యంగా భారీ వచ్చాయన్నారు.రూ 84 వేల కోట్ల పెట్టుబడితో 25 వేల ఉద్యోగాలు కల్పించే భారీ ప్రాజెక్టుకు నవంబర్ 29న విశాఖలో ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేస్తున్నట్లు ప్రకటించారు.

ఎపి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన పాలసీలపై సీఎం చంద్రబాబు సభా ముఖంగా ప్రకటన చేశారు. గడిచిన ఐదేళ్లలో 227 ఎంవోయూలు జరిగినా పైసా పెట్టుబడి రాష్ట్రానికి రాలేదని సిఎం చంద్రబాబు అన్నారు. పన్నులు, కరెంటు ఛార్జీలు పెంచటం వల్ల పరిశ్రమలు మనుగడ సాధించలేని పరిస్థితి ఏర్పడిందని చంద్రబాబు తెలిపారు. 2047 నాటికి ఎపి దేశంలోనే నెంబర్ వన్‌గా ఉండాలనే ఈ పాలసీలు తీసుకువచ్చామని, ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త అనే నినాదాన్ని సాధ్యం చేసి చూపుతామని స్పష్టం చేశారు. రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల మందికి ఉపాధి రావాలనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన అన్నారు. ప్రభుత్వ నూతన పాలసీలు అప్పుడే ఫలితాలను ఇస్తున్నాయని రెండు భారీ ప్రాజెక్టులు రాష్ట్రానికి వచ్చాయని చంద్రబాబు తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కోసం ఎన్టీపీసీ సంస్థ ముందుకు వచ్చిందని ఈ నెల 29న విశాఖపట్నం జిల్లా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేస్తారని సిఎం చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటించారు. మూడు దశల్లో మొత్తం రూ. 84 వేల 700 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో ఈ ప్రాజెక్టు వస్తోందని, ఎన్టీపిసితో పాటు ఎపి జెన్కో కూడా సంయుక్తంగా ఈ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉంటారని తెలిపారు.

రిలయన్స్ సంస్థ కూడా 65 వేల కోట్లతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్స్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిందని, రాష్ట్రంలో పరిశ్రమలు వస్తే వాటిని ప్రోత్సహించాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులకు ఉందని స్పష్టం చేశారు.ఉత్పత్తిలో ఏపీని గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చాలనేది ప్రభుత్వ విధాన మని, అదే సమయంలో రూ.83 వేల కోట్ల విదేశీ పెట్టుబడులు రాష్ట్రానికిరావాలని ఆశిస్తున్నామని చంద్రబాబుతెలిపారు. 175 నియో >>2



## ప్రధాని మోడీకి నైజీరియా అత్యున్నత పురస్కారం

### 'ఆర్డర్ ఆఫ్ ది నైజర్'ను ప్రదానం చేసిన అధ్యక్షుడు

**అబూజా, నవంబరు17:** ప్రధాని నరేంద్రమోడీకి పశ్చిమాఫ్రికా దేశంనైజీరియా తమ దేశ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించింది. 'ది ఆర్డర్ ఆఫ్‌ది నైజర్' పేరిట ఉన్న ఈ అత్యున్నత పురస్కారం ఆయనకు ప్రధానంచేసింది. 1969లో క్వీన్ ఎలిజబెత్‌కు నైజీరియా ప్రభుత్వం ఈ పురస్కారం ప్రధానంచేసింది. ఆ తర్వాత ఈ గౌరవం అందుకున్న విదేశీ ప్రముఖుడిగా భారత ప్రధాని నరేంద్రమోడీకి స్థానం దక్కింది. విదేశాల్లో మోడీకి ఉన్న అత్యున్నత అంతర్జాతీయ అవార్డుల్లో 17వ పురస్కారంగా భారత విదేశాంగ వెల్లడించింది అబూజా చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ఫెడరల్ క్యాపటల్ టెరిటరీ మంత్రి నైసోమ్ ఎజెన్‌వో సాదర స్వాగతం పలికి జ్ఞాపికను అందచేసారు. భారత ప్రధానిపై వారికున్న నమ్మకం, >>2

## ఒంగోలు వద్ద ఘోర ప్రమాదం

### ముగ్గురు బాలురు మృతి

**ఒంగోలు, నవంబరు 17, ప్రభాతవార్త:** దురదృష్టవ శాత్తు జరిగిన రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని, వేదనను మిగిల్చింది. తన లేని కుటుంబంలో తన ఇద్దరు బిడ్డలను చూసుకుని బ్రతుకుతున్న ఓ తల్లికి కుమారులు ఇద్దరి మృతి తీవ్ర మనోవేదనకు గురి చేసింది. మరో కుటుం బంలో ఇంటర్‌మీడియట్ చదువుతున్న విద్యార్థి చేతికి అందివస్తాడనుకున్న కుటుంబానికి ఆదివారం జరిగిన ప్రమాదంలో మృత్యువాతకు గురి కావడంతో వారి తల్లిదండ్రుల మనోవేదన అంతా ఇంతా కాదు. వివరాల్లోకి వెళ్తే.. ఒంగోలు నగర పరిధిలోని తొమ్మిదో డివిజన్ పరిధిలో కొప్పోలు గ్రామంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు బాలురు మృతి చెందారు. ఈ విషాద సంఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళ్తే.. స్థానిక కొప్పోలు మాల పల్లెకు చెందిన పల్లెదార యశ్వంత్(17), అదే ప్రాంతానికి అన్నదమ్ములు అయిన వడ్డే అశ్విన్(13), వడ్డే వికాస్(11) ఒంగోలు పట్టణం నుంచి తిరిగి స్కూటీపై తమ ప్రాంతానికి తిరిగి వెళ్తున్నారు. ఈ క్రమంలో కొప్పోలు వచ్చిన ట్యాంక్ పక్క నుంచి వెళ్లే క్రమంలో ఆంజనేయ స్వామి దేవస్థానం దగ్గర ప్రమాదవశాత్తు ట్రాక్టర్ వెనుక చక్రాలకింద స్కూటీతోసహా పడిపోయారు. ఈ ప్రమాదంలో యశ్వంత్, అశ్వినిలు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర >>2

## త్వరలో మరో ఆరు ఎయిర్‌పోర్టులు



### సాధ్యాసాధ్యాల అధ్యయనానికి 2.27 కోట్లు: మంత్రి జనార్ధన్ రెడ్డి

### ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో 9 అంశాలపై అధ్యయనం

**విజయవాడ,నవంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అదనంగా మరో 6 గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధిలో భాగంగా.. ఆ ప్రాజెక్టుల సాధ్యాసాధ్యాల అధ్యయనం కోసం రూ.2.27 కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టు బడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా రాష్ట్రంలోని కుప్పం, శ్రీకాకుళం, నాగార్జునసాగర్, తుని, అన్నవరం, తాడేపల్లిగూడెం, ఒంగోలు ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. సిఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా ఈ ప్రతిపాదిత ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రంలో ఎయిర్ కనెక్టివిటీని, కార్గో సేవలను పెంచడం ద్వారా ప్రయాణీకులకు మరింత విస్తృతంగా సేవలు అందించాలన్న ఆలోచన సాకారం అవుతుందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధి సాధ్యాసాధ్యాలపై ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియాకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించడం జరిగింద న్నారు. దీంతో ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతిపాదిత ఎయిర్ పోర్టుల అభివృద్ధికి తగిన భూమి గుర్తించి, నివేదికలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

దీనికి సంబంధించి కుప్పంలో 1501 ఎకరాలు, నాగార్జున సాగర్ - 1670 ఎకరాలు, తాడేపల్లి గూడెం-1123 ఎకరాలు, శ్రీకాకుళం-1383 ఎకరాలు, తుని - అన్నవరం 787 ఎకరాలు, ఒంగోలు - 657 ఎకరాలు ఎయిర్ పోర్టు అభివృద్ధికి తగిన భూమి అందు బాటులో ఉన్నట్లు కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రభుత్వానికి నివేదికను అందించడం జరిగింది. అనంతరం ప్రతిపాదిత 6 గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధికి గుర్తించిన భూమిలో సాధ్యాసాధ్యాలపై ముందస్తు అధ్యయనంకు ప్రాథమికంగా 9 అంశాలకు సంబంధించి, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఒక సాంకేతిక కమిటీ, అక్కడ అధ్య యనం చేయనుందన్నారు.ఈ అధ్యయనంలో 9 అంశాలు (ప్రతిపాదిత భూమిలో 84 వ్యవస్థ, రెవెన్యూ మ్యాప్, ప్రతిపాదిత భూమి లైన్ డైయాగ్రమ్ స్కెచ్, ప్రతిపాదిత భూమి విండోర్స్ దయాగ్రమ్, కాంటూర్ మ్యాప్, ప్రతిపాదిత సైట్ లో ప్లాన్ చేయబడిన క్రిటికల్ ఎయిర్ క్రాఫ్ట్ టైప్, 1:50000 లో సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్, గత 10 ఏళ్లలో మెటలార్జికల్ డిపార్ట్ మెంట్ డేటా, టైప్ ఆఫ్ ఆఫరేషన్స్ డిసైర్డ్ ప్రతిపాదిత ఎయిర్ పోర్టు ప్రాంత అభివృద్ధికి సంబంధించిన భూమిలో అధ్యయనం చేయనున్నారు. ఈ అధ్యయనం చేయడానికి ఒక్కో ఎయిర్ పోర్టుకు రూ. 37.87 లక్షలు ఖర్చు అవుతోందని.. మొత్తంగా ఈ 6 ఎయిర్ పోర్టులకు కలిపి దాదాపుగా రూ. 2.27 కోట్లు వ్యయం అవుతోందన్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు మొత్తంగా రూ. 2.27 కోట్లతో ఈ 6 ఎయిర్ పోర్టుల అభివృద్ధికై సాధ్యాసాధ్యాల అధ్యయనం చేయడానికి నిధులు కేటాయించినట్లు మంత్రి తెలియజేయడం జరిగింది. ఈ నివేదికల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధికి ఒక నిర్ణయానికి రానుంది. మరోవైపు ఇప్ప టికే నెల్లూరు ఎయిర్ పోర్టుకు సంబంధించి, ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా తగిన భూమికోసం అధ్యయనంచేయడం, కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వడం జరిగింది.



## 'మిస్ యూనివర్స్'గా డెన్మార్క్ సుందరి

### మొదటి, రెండో రన్నరప్‌లుగా నైజీరియా, మెక్సికో యువతులు

**కొపెన్‌హ్యాగెన్, నవంబరు 17:** ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన అందాల సుందరి పోటీల్లో మిస్ యూనివర్స్‌కు ఎంతోప్రాధాన్యత ఉంది. తాజాగా జరిగిన ఈపోటీల్లో డెన్మార్క్‌కు చెందిన విక్టోరియా కెజార్ హెల్విగ్ గెలిచారు. మిస్ యూనివర్స్ 2024 కిరీటం అందుకున్నారు. మెక్సికో వేదికగా ఈపోటీలుజరిగాయి. 125 మంది పోటీపడగా 21 ఏళ్ల విక్టోరియా కెజార్ విజయం సాధించారు. నైజీరియాకు చెందిన చిడిమ్మ అడెట్షినా,మెక్సికోకు చెందిన మరియా ఫెర్నాండా బెల్‌ట్రాన్ మొదటిరెండో రన్నరప్‌లుగా నిలిచారు. గతవిజేత షెన్నిస్ ఫలాసియోష్ విజేతకు కిరీటం అందచేసారు. కొత్తశకం ఆరంభం అయింది. 73వ విశ్వసుందరిగా గెలుపొందినందుకు అభినందనలు, ప్రపంచ వ్యాప్తంగా మహిళల్లో స్ఫూర్తి నింపేలా మీ ప్రయాణం సాగాలని కోరుకుంటున్నామని మిస్‌యూనివర్స్ టీమ్ వెల్లడించింది. ఆమెకు ఫ్యాషన్ ప్రియులు అభినందనలు తెలిపారు. మరోవైపు ఈ పోటీల్లో భారత్ తరపున రియా సింఘా పాల్గొన్నారు. టాప్ 5లోనూ ఆమె నిలవ >>2



ఆదివారం రామ్మూరినాయుడి పాడెను మోస్తున్న సిఎం చంద్రబాబు

## రామ్మూర్తి నాయుడుకు కన్నీటి వీడ్కోలు

### తమ్ముడి పాడె మోసిన చంద్రబాబు

### తండ్రి అంత్యక్రియలు జరిపిన రోహిత్

### నివాళులర్పించిన పలువురు ప్రముఖులు

**చంద్రగిరి, నవంబరు17 ప్రభాతవార్త:** మాజీ ఎంఎల్ఎ నారా రామ్మూర్తి నాయుడు పార్థీవదేహానికి అశ్రునయనాల నడుమ అంతిమ వీడ్కోలు పలికారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు స్వయాన తమ్ముడు, మాజీ ఎంఎల్ఎ నారా రామ్మూర్తి నాయుడు హైదరాబాద్ ఎఐజి ఆసుపత్రిలో గుండె సంబంధిత వైద్య చికిత్సలు పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. ఈ నేపధ్యంలో ఆయన భౌతికకాయాన్ని నారా కుటుంబ సభ్యులు మంత్రి లోకేష్, బ్రాహ్మిణి సహా ఆదివారం ప్రత్యేక విమానంలో రేణిగుంట తీసుకు రాగా, ఎయిర్‌పోర్టు నుండి చంద్రగిరి ఎంఎల్ఎ పులివర్తి నాని అంబులెన్స్‌లో నారావారిపల్లికి తీసుకువచ్చారు. పార్థివదేహాన్ని ప్రజల సందర్శనార్థం ఇంటి ఆవరణలో పెట్టారు. చంద్రబాబు, భువనేశ్వరీ, నారా లోకేష్, నారా బ్రాహ్మిణి, కుటుంబ సభ్యులు రామ్మూర్తి నాయుడు పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం వుంచి నివాళులర్పించారు. నారా రామ్మూర్తి నాయుడు తనయులు నారా గిరీష్, నారా రోహిత్ తండ్రి పార్థివదేహం వద్ద కన్నీటిపర్యంతమవుతుండగా పెదనాన్న చంద్రబాబు ఓదార్చి ధైర్యం చెప్పారు. మధ్యాహ్నం చేపట్టిన అంతిమ యాత్రలో చంద్ర బాబు, లోకేష్, పులివర్తి నాని పాడెను మోసుకుని తల్లి దండ్రులు అమ్మణమ్మ, ఖర్జూరనాయుడు సమాధుల చెంతకు >>2

## 'హాయ్' చెప్పండి.. ధాన్యం కొనేస్తాం



### వాట్సప్ సందేశం కూడా ఇవ్వచ్చు: మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ, నవంబరు 17, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేసిందని రాష్ట్ర పౌరసర ఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.ఎక్స్ వేదికగా ఆయన ఈ విషయం తెలిపారు. రైతుల సమయం వృథా కాకుండా వాట్సాప్ ద్వారా సేవలు అందిస్తున్నామని, 7337359375 నెంబర్‌ను ఇందుకు కేటాయించామన్నారు. ధాన్యం అమ్మదలచిన రైతులు నెంబర్‌కు బై అని సందేశం పంపగానే ఆర్టిఫిషి యల్ ఇంటిలిజెన్స్ ద్వారా ప్రత్యేక వాయిస్‌తో సేవల వినియోగంపై మార్గ దర్శకం చేస్తుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను మంత్రి నాదెండ్ల మనోహర్ తెలియచేశారు. "రైతు మొదట తన ఆధార్ నెంబర్ నమోదు చేసిన తరువాత... రైతుపేరును ధృవీకరించాల్సి ఉంటుంది. అనంతరం ధాన్యం అమ్మదలచిన కొనుగోలు కేంద్రం పేరును ఎంచుకోవాల్సి ఉంటుంది. తరువాత ధాన్యం అమ్మదలిచిన తారీఖుకు సంబంధించి మూడు ఆప్షన్లు ఇస్తారు. దానిలో ఏదో ఒక తేదీని నిర్ణయించుకోవాల్సి ఉంటుంది. అనంతరం సమయాన్ని కూడా నిర్ణయించుకోవాలి. ఆ పైన ఎలాంటి రకం ధాన్యం అమ్మదలిచారో ప్రత్యేక ఆప్షన్ ఉంటుంది. అనంతరం వచ్చే సందేశంలో ఎంత మేర ధాన్యం బస్తాల రూపంలో అమ్మదలిచారు అన్నది అక్కడ నమోదు చేయాల్సి ఉంటుంది.

అనంతరం ఓ ప్రత్యేక సందేశం ద్వారా రైతులకు తన ధాన్యం అమ్మకం స్లాట్ బుక్ అయినట్లు షెడ్యూల్ చేయబడిన కూపన్ కోడ్ వస్తుంది. దీంతో రైతు సులభంగా తన ధాన్యం అమ్మకం తేదీ, సమయాన్ని బట్టి తాను ఎంచుకున్న కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి సులభంగా ధాన్యాన్ని ఎలాంటి బాదరబందీ లేకుండా అమ్ముకోవచ్చు. ప్రతి ఆప్షన్ కేవలం ఒక క్లిక్‌తో రైతు సుల భంగా స్లాట్ చేసుకునే విధంగా వాట్సప్ ఆప్షన్లు అందరికీ అర్థమయ్యే >>2




## ఢిల్లీలో మరింతగా వాయు కాలుష్యం

### దట్టమైన మంచుతో విమానాలు ఆలస్యం

**న్యూఢిల్లీ, నవంబరు 17:** దేశ రాజధాని ఢిల్లీ మహానగరంలో వాయునాణ్యత రోజురోజుకూ క్షీణిస్తోంది. ఐదోరోజు కూడా వాయునాణ్యత సూచీ 428గా నమోదయింది. అత్యంత తీవ్రస్థాయి అధ్వాన్నస్థితికి చేరినట్లు అధికారులు వెల్లడించారు. ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో 800 మీటర్ల మేర దృశ్యాలు కనిపించని పరిస్థితి అలుముకుంది. దీనితో 107 విమానసర్వీసులు ఆలశ్యం అయ్యాయని, మూడు రద్దుచేసినట్లు ఫ్లైట్‌రాడార్‌సంస్థ వెల్లడించింది. ఈ పరిస్థితులపై ఢిల్లీ ఎయిర్‌పోర్టు విమానాయాన సంస్థలు ప్రయాణీకులను అప్రమత్తంచేసాయి. వాతావరణశాఖ ప్రకారం జాతీయ రాజధాని ప్రాంతాల్లోని అనేక మానిటరింగ్ స్టేషన్లలో వాయునాణ్యతాసూచీ 400పైనే నమోదయింది. బవానాలో అత్య ధికంగా 471, అశోక్‌విహార్, జహంగీర్‌పురిలో 466, ముండ్కా వజీర్‌పూర్‌లో 463గా వాయునాణ్యత సూచీ నమోదయింది. దీనితో ఈప్రాంతాలన్నీ కూడా సివియర్‌ప్లస్ వాయు నాణ్యతా కేటగిరీలోకి పడిపోయాయని అధికారులు వెల్లడించారు. ఢిల్లీలో కాలుష్యస్థాయిలు విపరీతంగా పెరుగుతుం డటంతో ప్రజలు శ్వాసకోస కంటి సమస్యల బారినపడే అవకాశం >>2

## కొండపై రాజకీయ వ్యాఖ్యలకు చెక్!



### దేవుని దర్శనానికి వచ్చి నోరుపారేసుకుంటే కేసులే

### నేడు టిటిడి నూతన బోర్డు తొలిసమావేశం

**ప్రభాతవార్తప్రతినిధి -తిరుమల:** వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వచ్చి తమ కోర్కెలు చెప్పుకుని,కష్టాలు తీర్చమని సామాన్య భక్తుల నుండి వివిఐపిలు వేడుకోవడం పరిపాటి. కోట్లాది మంది హిందూ భక్తుల పుణ్యక్షేత్రం తిరుమల పవిత్రతను కాపాడాలనే ఉద్దేశ్యంతో రాజకీయ వ్యాఖ్యలు చేయరాదని దశాబ్ధకాలం క్రిందటే అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోని తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి ప్రతిపాదనలు చేసింది. అయితే ఇది కార్యరూపం దాల్చలేదు. గత దశాబ్ధంగా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న ప్రజాప్రతినిధులు, రాజకీయనేతలు, ప్రముఖులు ఆలయం వెలుపల రకరకాల రాజకీయ వ్యాఖ్యలు చేయడం, ఆరోపణలతో ఆలయ పవిత్రతను మంటగలుపుతున్నారు. దీన్ని గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం పెద్దలు కూడా పట్టించుకోలేదు. పైగా అప్పటి వైసిపి ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలు కొండకు వచ్చి మరీ తమ నోరుపారేసుకున్న సందర్భాలు లెక్కలేకుండా పోయాయి. దీంతో సామాన్యభక్తులేగాక టిటిడి ఉద్యోగులు కూడా తీవ్రస్థాయిలో అసహనం వెలిబుచ్చారు.

ఈ నేపధ్యంలో రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమిలోని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండటం, ఇప్పటికే వెంకన్నకు ప్రియ భక్తుడైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేసిన తరువాత తిరుమలకు వచ్చి స్వామివారి ఆశీస్సులందుకున్న సందర్భంలో తిరుమల >>2

## అంబులెన్స్‌కు దారి ఇవ్వలేదని యజమానికి 2.5 లక్షలు జరిమానా

9లో

18-11pg2exHMNWJQE.qxd:18-11pg2exHMNWJQE.qxd 01/01/01 9:44 AM Page 1





ఆదివారం నారావారిపల్లెలో రామ్మూర్తి నాయుడు భౌతికకాయంవద్ద నివాళర్పిస్తున్న సిఎం చంద్రబాబు దంపతులు

## రామ్మూర్తి నాయుడుకు కన్నీటి వీడ్కోలు

>> తీసుకువచ్చారు. మహారాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణ, ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎంఎల్ఏలు డాక్టర్ కలికిరి మురళీమోహన్, గురజాల జగన్మోహన్, అమర్నాథ్ రెడ్డి, భాను ప్రకాష్, శాప్ చైర్మన్ రవినాయుడు, ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ఎంఎల్సి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి, తనయుడు పులివర్తి వినీల్, టిడిపి మహిళావిభాగం రాష్ట్ర కార్యదర్శి సింగు సుధ, టిడిపి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు తదితరులు నివాళులర్పించారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తన ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేశారు. ఒక మంచి మనస్సున్న నాయకుడిని కోల్పోవడం బాధాకరమని, ఆయనతో తనకు గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వ హించగా, నారా రోహిత్ తండ్రి చితికిచ్చిన సంస్కారాలు నిర్వహించారు.

## బీరేన్‌సింగ్ సర్కారుకు ఎన్పీపీ మద్దతు ఉపసంహరణ

**ఇంఫాల్, నవంబరు 17:** మణిపూర్‌లో శాంతి భద్రతలను అదుపుచేయడంలో బీరేన్‌సింగ్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని, అందువల్ల తాము మద్దతును ఉపసంహరించు కుంటున్నట్లు మేఘాలయ సిఎం కోన్రాడ్ సంగ్మా ఆధ్వర్యంలోని ఎన్పీపీ ప్రకటించింది. ఆదివారం బిజెపి ఆధ్వర్యంలోని ప్రభుత్వానికి ఈమేరకు సమాచారం అందించింది. అలాగే బిజెపి అధ్యక్షుడు జెపినడ్డాకురాసిన లేఖలో ఎన్పీపీ చీఫ్‌మేఘాలయ సీఎం సంగ్మా తనవాదనలు వినిపించారు. మణిపూర్ సంక్షోభాన్ని పరిష్క రించి సాధారణ స్థాయికి తీసుకురావడంలో బీరేన్‌సింగ్‌ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని ప్రస్తుత పరిస్థితిని గమనించి నేషనల్‌పీపుల్స్ పార్టీమణిపూర్‌లోని ప్రభు త్వానికి తన మద్దతును ఉపసంహరించుకోవా లనినిర్ణయించిందని, ఈనిర్ణయం తక్షణమే అమలులోకి వస్తుందనిసంగ్మా స్పష్టంచేసారు. 60 మంది సభ్యులున్న మణిపూర్ అసెంబ్లీలో ఎన్పీపీకి ఏడుగురు ఎమ్మెల్యేలున్నారు. బిజెపిఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికి సభలో 46 మంది సభ్యులున్నారు. బిజెపికి చెందిన డజనుకు పైగా ఎమ్మెల్యేల ఇళ్లు,ఆస్తులు లక్ష్యంచేసుకున్న నిరసనకారులు దాడులు చేసిన మరుసటిరోజు ఎన్పీపీ మద్దతు ఉపసంహరించుకుంది. అందువల్లనే మహారాష్ట్ర పర్యటనలో ఉన్న కేంద్ర హోంమంత్రి హడా విడిగా తన పర్యటనమొత్తం రద్దుచేసుకుని ఢిల్లీ చేరుకుని మణిపూర్‌పై అత్యవసర సమీక్ష నిర్వహించారు. పోలీస్ బలగాలను అదనంగా నియమించాలనిచెప్పిన హోంమంత్రి రాష్ట్ర పరిస్థితిపై మణిపూర్ సీఎంతో సమీక్షచేసారు.

## ధాన్యం కొనేస్తాం

>> రీతిలో ఇవ్వడం విశేషం. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గంటలకు గంటలు రైతులు వేచి ఉండటం... ధాన్యాన్ని ఎప్పుడు కొంటారా అని కొనుగోలు కేంద్రాల వద్ద బతిమిలాడుకోవడం వంటి విషయాలకు చెక్ పెడుతూ కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ ఫార్మర్ సర్వీస్ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుంటూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే విధానం తరహాలో ఈజ్ ఆఫ్ డూయింగ్ ఫార్మర్ చేస్తోంది మా కూటమి ప్రభుత్వం. ఇది రైతులకు మేలు చేసే ప్రభుత్వం. వారి ఇబ్బందులను గ్రహించి సాంకేతికత వినియోగించి ధాన్యం కొనుగోలు సరళతరం చేశాము. ఈజ్ ఆఫ్ డూయింగ్ ఫార్మర్ సర్వీస్ కింద ఈ సేవలు రైతులకు ఎంతో మేలు చేస్తాయ"ని పేర్కొన్నారు.

# పెట్టుబడుల వరద

>> జకవర్గాల్లో ప్రతీ చోటా పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ప్రణాళిక చేశామని తెలిపారు. గతంలో ప్రతీ రెవెన్యూ డివిజన్ లోనూ ఓ ఇంజనీరింగ్ కళాశాలను పెట్టి ఇంజనీర్లను తయారు చేశామని అన్నారు. పోర్టు ఆధారిత పరిశ్రమలు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని తెలిపారు. ఎంతవేగంగా అనుమతులు ఇస్తామన్నదే ప్రాతిపదికన పాలసీలు రూపొందాయని తెలిపారు. అమరావతిలో భూ సమీకరణ అనేది ఒక భూ సేకరణ మోడల్ అని, భూములు ఇచ్చిన రైతులు కూడా లాభపడాలని తెలిపారు. రాజధాని అమరావతి నిర్మాణానికి 15 వేల కోట్లు మంజూరైందని మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామని తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలోనూ ఓ పారిశ్రామిక ఎకో సిస్టం రావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసారు. వ్యవసాయంతో సమానంగా ఏపిలో పరిశ్రమలు కూడా రావాలన్నారు. గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా 10 లక్షల కోట్ల పెట్టుబడులు రావాలన్నది తమ ప్రభుత్వ విధానమని వివరించారు. గ్రీన్ హైడ్రోజన్ లాంటి కొత్త ఇంధనాల ఉత్పత్తి చేసేలా కొత్త విధానం ఉపకరిస్తుందని వ్యాఖ్యానించారు. వ్యవసాయం చేసుకునే రైతులు కూడా సౌర విద్యుత్ ఫలకాలు పెట్టుకుని విద్యుత్ ఉత్పత్తి చేసే విధంగా ప్రోత్సహిస్తున్నారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కోసం ఎన్టీపీసీ సంస్థ ముందుకు వచ్చిందన్న సీఎం, ఈ నెల 29 తేదీన గ్రీన్ హైడ్రోజెన్ ప్రాజెక్టుకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేస్తారన్నారు. 1995 కంటే ముందు లైసెన్స్ రాజ్ కారణంగా పెట్టుబడులు రాలేదన్న సిఎం, ఆ తర్వాత ఆర్థిక సంస్కరణల కారణంగా ఎపిలోనూ ఐటీని ప్రోత్సహించగలిగామని గుర్తు చేశారు. ప్రతీ నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు తెలుగువారే ఉన్నారంటే అప్పటి విధానపరమైన నిర్ణయమే కారణమన్నారు.2047 నాటికి దేశంలోనే ఎపి నెంబర్ వన్ రాష్ట్రంగా ఉండాలన్న ఉద్దేశంతో పారిశ్రామికవేత్తల కోసం ఉత్తమ పాలసీలు తీసుకొచ్చినట్లు తెలిపారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే తమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా విధానం మార్చుకున్నామని, ఉత్పత్తి వ్యయం తగ్గించటం, బ్రాండ్ ఇలా అన్ని అంశాల్లోనూ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సీఎం వివరించారు. ప్రతీ కుటుంబంలోనూ ఒక పారిశ్రామికవేత్త అనే నినాదాన్ని సాధ్యం చేసి చూపుతామని పేర్కొన్నారు. పెట్టుబడి ప్రాజెక్టులు అనుకున్న సమయానికే మొదలయ్యేలా ఓ ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రియల్ టైమ్ లోనే అనుమతులు జారీ, సెల్ఫ్ సర్టిఫికేషన్ అంశాన్ని కూడా తీసుకురావాలని భావిస్తున్నామని తెలిపారు. 50 వేల కోట్ల రూపాయల మేర పెట్టుబడులు సూక్ష్మ చిన్న, మధ్య తరహా పరిశ్రమల ద్వారా వచ్చేలా లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఉత్పత్తిలో ఏపీని గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చాలన్నది తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ పాలసీ అన్ని రాష్ట్రాల విధానాల్ని అధ్యయనం చేసి రూపొందించామని తెలిపారు. ఏ విధానమైనా 202429 వరకూ అమల్లో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. మొత్తంగా 30 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రావాలన్నది తమ లక్ష్యం అని వెల్లడించారు. 20 లక్షల మంది ఉపాధి వచ్చేలా ఈ విధానాలు రూపొందించామన్నారు. 83 వేల కోట్ల మేర విదేశీ పెట్టుబడులు రావాలన్నది తమ ప్రభుత్వ ఉద్దేశమని వివరించారు.

175 నియోజకవర్గాల్లో ప్రతీ చోటా పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ప్రణాళిక చేశామని తెలిపారు. గతంలో ప్రతీ రెవెన్యూ డివిజన్ లోనూ ఓ ఇంజనీరింగ్ కళాశాలను పెట్టి ఇంజనీర్లను తయారు చేశామని అన్నారు. పోర్టు ఆధారిత పరిశ్రమలు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని తెలిపారు. ఎంతవేగంగా అనుమతులు ఇస్తామన్నదే ప్రాతిపదికన పాలసీలు రూపొందాయని తెలిపారు. అమరావతిలో భూ సమీకరణ అనేది ఒక భూ సేకరణ మోడల్ అని, భూములు ఇచ్చిన రైతులు కూడా లాభపడాలని తెలిపారు. రాజధాని అమరావతి నిర్మాణానికి 15వేలకోట్లు మంజూరైందని మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామని తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలోనూ ఓ పారిశ్రామిక ఎకో సిస్టం రావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసారు. వ్యవసాయంతో సమానంగా ఏపీలో పరిశ్రమలు కూడా రావాలన్నారు. గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా 10 లక్షల కోట్ల పెట్టుబడులు రావాలన్నది తమ ప్రభుత్వ విధానమని వివరించారు.

**29న గ్రీన్ హైడ్రోజెన్ ప్రాజెక్టుకు శంకుస్థాపన:**

గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కోసం ఎన్టీపిసి సంస్థ ముందుకు వచ్చిందన్న సిఎం, ఈ నెల 29 తేదీన గ్రీన్ హైడ్రోజెన్ ప్రాజెక్టుకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేస్తారన్నారు. మొత్తం 84 వేల 700 వేల కోట్ల రూపాయల మేర పెట్టుబడితో ప్రాజెక్టు వస్తుందని, ఎన్టీపిసితో పాటు ఎపి జెన్కో కూడా సంయుక్తంగా ఈ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉంటారని తెలిపారు. రిలయన్స్ సంస్థ కూడా 65 వేల కోట్లతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్స్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిందన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తే వాటిని ప్రోత్సహించాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులకు ఉందని స్పష్టం చేశారు. ఉద్యోగాలు, ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాలు ఇచ్చేలా కొత్త విధానాలను ర్పూపొందించామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. మొదటిగా వచ్చిన 200 పరిశ్రమలకు కూడా ప్రోత్సాహకాలు ఇచ్చేలా విధానాలు ఉన్నాయన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. అమరావతి, విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి, అనంతపురంలో టాటా ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేస్తామన్నారుపారిశ్రామిక పార్కులు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో ఉంటాయని, పోర్టు ఆధారిత పరిశ్రమల ద్వారా ఏపీని అభివృద్ధి పథంలో నిలుపుతామని సిఎం చంద్రబాబు చెప్పారు.



ఆదివారం నాగ్‌పూర్ బిజెపి ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న కంగనా రనౌత్

# తిరుమలలో అన్యమత పాటల రీల్స్

## షికారీలుగా గుర్తించిన విజిలెన్స్, భక్తుల్లో దుమారం

**తిరుమల,నవంబరు 17ప్రభాతవార్తప్రతినిధి:** ఆదివారం మధ్యాహ్నం ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల పాపవినాశనంలో ముగ్గురు షికారీ మహిళలు అన్యమతానికి సంబంధించిన పాటల రీల్స్ చేశారు. ఈ రీల్స్‌ను వీడియోచేసి సోషల్‌మీడియాలో పోస్టు చేయడంతో పెద్ద దుమారం రేపింది. ఆదివారం సాయంత్రం ఈ ఘటనపై కొందరు భక్తులు తిరుమలలో విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి వచ్చింది. పాపవినా శనం అటవీ ప్రాంతంలో కొన్ని షికారీకుటుం బాలు నివాసముంటున్నాయి. ఇక్కడ చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుం టున్నారు. ఆదివారం మధ్యాహ్నం ప్రాంతంలో ముగ్గురు షికారీ మహిళలు అన్యమతానికి సంబంధించి పాటల రీల్స్ చేశారు. దీన్ని అక్కడ ఉన్న కొందరు దుకాణాల వ్యాపారులు, భక్తులు గమనించి సెల్ ఫోన్‌లో వీడియో తీశారు. దీన్ని కొందరు సామాజిక మాధ్యమాల్లో పెట్టడంతో సాయంత్రానికి సంచలనం కలిగించి దుమారం రేపింది.

ఇప్పటికే తిరుమలలో అన్యమత ప్రచారం జరగకుండా కఠినచర్యలు తీసుకుంటామని, అన్యమతస్తులను కొండపై నుండి తరిమేస్తామని తాజా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు ప్రకటించిన వారంరోజులకు ఈ దుమారం రేగడంతో నేడు జరిగే బోర్డు సమావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనేది సంచలనమే. ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఈ అన్యమత ప్రచారం పాటల రీల్స్ సంచలనం కలిగించడంతో టిటిడి విజిలెన్స్ అధికారులు రంగంలోకి దిగి ఆరా తీశారు. అన్యమతప్రచార రీల్స్ చేసిన వారిని అదుపులోకి తీసుకున్నారు.

## అత్యున్నత పురస్కారం

>> గౌరవానికి ప్రతీక అని విదేశాంగశాఖ వెల్లడించింది. దేశ అధ్యక్షుడు బొలా అహ్మద్ టినుబు ఆహ్వానంమేరకు మూడుదేశాల పర్యటనలోభాగంగా ప్రధాని మోడీ ఆదివారం నైజీరియా చేరారు. ఇరుదేశాలమధ్య ద్వైపాక్షిక బంధంపై చర్చలుజరిపారు. ఆ తర్వాత జి20 శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు బ్రెజిల్ వెళతారు. అక్కడ వివిధ సభ్యదేశాధినేతలతో భేటీ అవుతారు. 18,19 తేదీల్లో రియో డీజెనీరోలో జరిగే శిఖరాగ్ర సమావేశానికి మోడీ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తదితరులు హాజరు కానున్నారు. 19న మోడీ గయానాకు చేరతారు. ఆదేశ అధ్యక్షుడి ఆహ్వానంమేరకు వెళుతున్న ఆయన 21వ తేదీ వరకూ అక్కడ ఉంటారు.

## డెన్మార్క్ సుందరి

>> లేకపోయారు. విశ్వసుందరి కిరీటాన్ని అందుకున్న తొలి డెన్మార్క్‌భామగా విక్టోరియా రికార్డు నమోదుచేసింది. 2004లో సోబోర్గ్‌లో జన్మించిన ఆమె బిజినెస్ అండ్ మార్కెటింగ్‌లో డిగ్రీ పొందారు. వ్యాపారవేత్తగా మారారు. డ్యాన్స్ లోనూ శిక్షణ తీసుకున్నారు.మానసిక ఆరోగ్యం మూగ జీవాల సంరక్షణ వంటి విషయాలపై పోరాటం చేస్తున్నారు. అందాలపోటీల్లోకి అడుగు పెట్టాలనే ఉద్దేశ్యంతో మోడలింగ్‌లోకి వచ్చింది. మిస్ డెన్మార్క్‌గా తొలిసారి విజయం సాధించింది. 2022లో జరిగిన మిస్‌గ్రాండ్ ఇంటర్నేషనల్ పోటీల్లో టాప్ 20 స్థానంలో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది.

## వాయు కాలుష్యం

>> ఉందని, ఇతర అనారోగ్యసమస్యలు రావచ్చని నిపుణులు సూచిస్తున్నారు. దేశ రాజధానిలో వాయుకాలుష్య తీవ్రత ఇలాగే పెరిగితే అత్యవసరం కానినిర్మాణాలు కూల్చివేతలపై నిషేధం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. మరోవైపు ఢిల్లీలోని నోయిడా, గురుగ్రామ్, ఘజియాబాద్, ఫరీదాబాద్‌లలో వరుసగా వాయునాణ్యతాసూచీ 308,307, 372, 260గా నమోదు చేసారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 248744
2nd Prize Rs.7000/- 71594
3rd Prize Rs.3500/-
06497 08395 21539 32468 53883
64798 66461 81453 97867 99310
4th Prize Rs.200/-
0032 0937 1385 1815 6681
6969 7169 8560 8726 9764
5th Prize Rs.100/-
0110 1793 2918 3232 4752
5865 6544 8064 8206 8276
6th Prize Rs.50/-
0135 2193 4050 5733 6987 9130
0363 2239 4235 5755 7020 9157
0422 2353 4494 5782 7040 9173
0660 2393 4571 5848 7141 9182
0686 2569 4578 5913 7355 9187
0721 2825 4635 5927 7387 9219
0769 2880 4682 5970 7710 9228
0878 2923 4810 6035 7865 9343
1336 3236 4914 6285 7866 9431
1602 3240 4935 6290 7874 9463
1668 3357 4973 6401 7900 9568
1677 3508 5022 6429 7976 9614
1820 3684 5161 6550 8094 9776
1879 3729 5243 6593 8131 9869
2045 3939 5566 6801 8207 9903
2087 4022 5635 6864 8439
2119 4026 5683 6880 8734

SINGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 277046
2nd Prize Rs.7000/- 32238
3rd Prize Rs.3500/-
18172 35835 44147 49200 53982
54837 62683 73227 90792 94397
4th Prize Rs.200/-
0795 2828 3362 3539 5819
5820 8710 9028 9303 9841
5th Prize Rs.100/-
2133 3042 3205 3784 6106
7484 7979 9197 9611 9771
6th Prize Rs.50/-
0161 1443 3750 5100 6804 8570
0312 1460 3779 5113 6869 8611
0315 1591 3812 5183 7092 8756
0332 1768 3903 5278 7169 9036
0477 2001 4143 5362 7199 9127
0486 2062 4157 5435 7256 9134
0610 2086 4201 5694 7376 9295
0611 2110 4203 5825 7433 9449
0628 2265 4246 5907 7452 9561
0753 2526 4385 5954 7552 9592
0904 2674 4432 6242 7639 9807
0937 2726 4467 6264 7720 9857
0943 3293 4505 6367 7870 9874
1258 3314 4957 6476 8015 9897
1346 3322 4996 6593 8027 9954
1367 3347 5028 6603 8057
1415 3562 5037 6734 8437

ABBLE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 926458
2nd Prize Rs.7000/- 44222
3rd Prize Rs.3500/-
[illegible]

NALLANERAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 191967
2nd Prize Rs.7000/- 04425
3rd Prize Rs.3500/-
[illegible]

KUIL SERIES Dr No:20
1st Prize Rs.100000/- 826923
2nd Prize Rs.7000/- 64620
3rd Prize Rs.3500/-
27087 29851 35239 42421 46818
50213 58629 70728 93457 94391
4th Prize Rs.200/-
[illegible]

ROSA SERIES Dr No:20
1st Prize Rs.100000/- 719594
2nd Prize Rs.7000/- 00563
3rd Prize Rs.3500/-
08132 33691 35841 38738 43193
45747 62640 72009 87202 96961
4th Prize Rs.200/-
[illegible]

KUMARAN SERIES Dr No:20
1st Prize Rs.100000/- 638150
2nd Prize Rs.7000/- 26176
3rd Prize Rs.3500/-
[illegible]

VISHNU SERIES Dr No:20
1st Prize Rs.100000/- 772217
2nd Prize Rs.7000/- 62326
3rd Prize Rs.3500/-
[illegible]

DEAR SERIES Dr No:20
1st Prize Rs.100000/- 539381
2nd Prize Rs.7000/- 37476
3rd Prize Rs.3500/-
[illegible]

THANGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 146269
2nd Prize Rs.7000/- 26896
3rd Prize Rs.3500/-
[illegible]

SWARNALAXMI SERIES Dr No:20
1st Prize Rs.100000/- 258783
2nd Prize Rs.7000/- 82861
3rd Prize Rs.3500/-
[illegible]

LION SERIES Dr No:20
1st Prize Rs.100000/- 135822
2nd Prize Rs.7000/- 92792
3rd Prize Rs.3500/-
[illegible]

# ఒంగోలు వద్దఘోర ప్రమాదం

>> గాయాల పాలైన వికాస్‌ను స్థానికులు హుటాహుటీన రిమ్స్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించాడు. ప్రమాదం విషయం తెలుసుకున్న తాలూకా సీఐ అజయ్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని అక్కడ జరిగిన సంఘటన విషయాలను ఆ ప్రాంత వాసులను అడిగి తెలుసుకున్నారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు దర్యాప్తు చేపట్టారు.

**కొత్తమాలపల్లిలో విషాదం**

ఈ ప్రమాదంలో మీతి చెందిన వడ్డె అశ్విన్, వికాష్‌లు అన్నదమ్ములు, కొప్పోలు కొత్తమాలపల్లికి చెందిన బాలయ్య, కోటేశ్వరీల సంతానం అయిన ఈ ఇద్దరు చిన్నారులకు గత కొన్ని సంవత్సరాల కిందట తండ్రి బాలయ్య మరణించడంతో తల్లికోటేశ్వరి కూలి పనులకు వెళ్తూ తన బిడ్డలే ప్రపంచంగా బ్రతుకుతుంది. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కుమారులు మరణించడంతో ఆ తల్లి దుఖాన్ని ఆపడం ఎవరి తరం కావడం లేదు. ఎప్పుడు ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపే ఇద్దరు చిన్నారులు మృతి చెందడంతో చుట్టు పక్కల వారిని సైతం కన్నీరుపెట్టిస్తుంది. ఇదే క్రమంలో ఇదే ప్రాంతానికి చెందిన యశ్వంత్ కూడా మరణించడంతో ఆ కుటుంబంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

యశ్వంత్ తల్లిదండ్రులు బుచ్చిబాబు, పుష్పాంజలి కూలి పనులకు పోయి తన కుమారుడిని ఒంగోలులో చదివించుకుంటున్నారు. యశ్వంత్ ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. చేతికి అంది వచ్చిన పిల్లాడు మృతి చెందడంతో వారి తల్లిదండ్రుల మనోవేదన వర్ణణాతీతంగా ఉంది. అక్కడికి వచ్చిన చూపరులను కంటతడి పెట్టిస్తుంది. తమ ప్రాంతానికి చెందిన మాలపల్లె అంతా విషాధఛాయలు అలుము కున్నాయి. తమ ప్రాంతానికి చెందిన ముగ్గురు చిన్నారులు మృతి చెందడంతో స్థానికులు జీర్ణించుకో లేకపోతున్నారు.

# రాజకీయ వ్యాఖ్యలకు చెక్!

>> పవిత్రతను కాపాడ తామని, ఇక్కడ గోవింద నామస్మరణ తప్ప మరో పదం వినిపించకూడదని స్పష్టంగా ఆదేశించారు. ఇప్పుడు తాజాగా తిరుమల తిరుపతి దేవస్థానం నూతన ధర్మకర్తలమండలి ఛైర్మన్‌గా దేవునిపై ఎంతో విశ్వాసమున్న భక్తుడు బొల్లినేని రాజగోపాల్‌నాయుడు(బిఆర్‌నాయుడు)బాధ్యతలు చేపట్టారు. ఆయన నేతృత్వంలోని ధర్మకర్తలమండలి సభ్యులు కూడా దాదాపు దేవునిపై భక్తివిశ్వాసాలు కలిగిఉన్నవారే ఉండటంతో తిరుమల పవిత్రతకు ప్రాధాన్యతనివ్వనున్నారు. ఇందులో భాగంగా సోమవారం(నేడు) తిరుమలలో జరిగే తొలి ధర్మకర్తలమండలి సమావేశంలో తిరుమల ఆలయ పవిత్రతను కాపాడటంలో భాగంగా కొండపై రాజకీయాలు మాట్లాడకూడదనే నిబంధనలు అమలుచేసే దిశగా చర్చించి నిర్ణయం వెలువడించనున్నారు.

**రాజకీయవ్యాఖ్యలు చేస్తే కేసు నమోదు:**

దేవుని దర్శనానికి వచ్చి ఆయన సన్నిధిలో రాజకీయాలు మాట్లాడకూడదనే నిబంధనను కూటమి ప్రభుత్వం అమలుచేసే దిశగా టిటిడి ధర్మకర్తలమండలికి సూచనలు చేసింది. అంతేగాక ఏ పార్టీకి చెందిన నేతలైనా, ప్రజాప్రతినిధులైనా రాజకీయ వ్యాఖ్యలు చేస్తే కేసు నమోదు చేసేందుకు కూడా కీలకంగా ఆదేశాలు వెలువడించే దిశగా నేటి సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు దేవుని సన్నిధిలో ప్రశాంతంగా భక్తితో వ్యవహరించాల్సింది పోయి రాజకీయాలు గురించి వ్యాఖ్యలు చేస్తున్నా టిటిడి అధికారులు కూడా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అయితే తాజా నూతన ధర్మకర్తలమండలి రాజకీయ వ్యాఖ్యలు చేయకుండా చూడటమేగాక ఎవరైనా ఏ పార్టీకి చెందిన నేతలైనా రాజకీయాలు గురించి మాట్లాడితే ,కొండ దిగడానికి ముందే కేసులు పెట్టాలని ఆలోచన చేస్తోంది. ఇప్పటికే ఈ కోణంలో మంత్రులు, ఎమ్మెల్యేలకు కూటమి పార్టీలు స్పష్టమైన సమాచారం తెలియజేసినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని టిటిడి అధికార వర్గాలు కూడా ధృవీకరిస్తున్నాయి. పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలకు వచ్చి దేవదేవుడిని దర్శించుకునే భక్తులు అంతే పవిత్రంగా భక్తితో కొండ దిగాలిగానీ రాజకీయాలు మాట్లాడటం మంచిదికాదనే సూచన చేస్తున్నారు. ముఖ్యంగా విఐపి బ్రేక్ దర్శనాలకు వస్తున్న ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు,ఎంఎల్‌సిలు ఇప్పుడు రాజకీయ వ్యాఖ్యలు చేయకుండా దూరంగా ఉండాలనేది నేడు జరిగే టిటిడి బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకుని వెలువడించనున్నారు. మొత్తానికి తిరుమలలో రాజకీయ వ్యాఖ్యలు చేస్తే కేసులు తప్పవనేది స్పష్టమవుతోంది. ఇదిలా ఉండగా రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, మంత్రులు సిఫార్సులేఖలపై విఐపి బ్రేక్ దర్శనాలు కోటా, సుపథం కోటా టిక్కెట్లు దర్శనాలు ఖరారుచేసి ఆమోదించనున్నారు. ఇప్పటికే టిటిడి ధర్మకర్తలమండలిలో సభ్యుల దర్శనాల కోటాను ఆమోదించి ఆ దిశగా దర్శనాలు కేటాయిస్తున్న విషయం విదితమే. ప్రతిరోజూ సోమవారం నుండి గురువారం వరకు ఒక్కో బోర్డు సభ్యునికి 20 విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు, 300 రూపాయలు సుపథం దర్శనాలు 20 టిక్కెట్లు, వారంలో సుప్రభాతం 4 టిక్కెట్లు, కల్యాణోత్సవం వారంలో 4టిక్కెట్లు, తోమాల,అర్చన సేవలు వారంలో 2 టిక్కెట్లు ఇలా కేటాయించేలా ఉత్తర్వులు జారీచేశారు. ప్రతి నాలుగునెలలకోసారి రెండు అభిషేక సేవ టిక్కెట్లు కూడా మంజూరుచేసేలా నిర్ణయం తీసుకున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 18-11-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
తదియ సా.6.56
మృగశిర మ.3.48
వర్జ్యం : రా.11.53-1.26
దు.మ.12.24-1.09, 2) మ.2.39-3.24
శుభసమయం: ఉ.5.30-6.00, సా.5.30-6.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థికంగా బలం చేకూరుతుంది. ముఖ్యమైన కార్యక్రమమాలు సకాలంలో పూర్తిచేస్తారు.

**వృషభం :** సంతానంనకు నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**మిథునం:** ఉద్యోగులు ఊహించని ప్రమోషన్లు పొందుతారు. పట్టింది బంగారంగా వుంటుంది.

**కర్కాటకం :** భూ, గృహ యోగాలు పొందుతారు. శ్రమకు తగ్గ ఫలితం పొందుతారు. ప్రయాణాలు.

**సింహం:** పారిశ్రామిక, రాజకీయ వర్గాల వారు విదేశీ పర్యటనలు పొందుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**కన్య :** ఉద్యోగాలలో ఎదురైన అదనపు బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. ఆకస్మిక ధనలాభం.

**తుల :** ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు పొందుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**వృశ్చికం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**ధనుస్సు:** ఋణ బాధల నుండి బయటపడతారు. సంఘంలో గౌరవం పొందుతారు. వస్తులాభం.

**మకరం:** ముఖ్యమైన పనులలో అవాంతరాలు ఎదురై చికాకులు కలిగిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు.

**కుంభం:** అదనపు బాధ్యతలు మీద పడతాయి. విలువైన వస్తు, వస్త్రాభరణాలు కొనుగోలు చేసారు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. ఆరోగ్యం మెరుగు పడుతుంది. వాహనసౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

18-11Pg3exHMNWJQE.qxd:18-11Pg3exHMNWJQE.qxd 01/01/01 9:39 AM Page 1



# మంచినీటి ప్రాజెక్టుల పనులకు మళ్లీ టెండర్లు

## ప్రభుత్వం నిర్ణయం

**విజయవాడ నవంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** పట్టణాల్లో మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపర్చేందుకు ఏషియన్ ఇన్‌ఫ్రాక్టర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు రుణంతో చేపట్టిన పనులను తిరిగి ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు ఆదేశాలు మేరకు సంబంధిత శాఖ చర్యలు చేపట్టింది. గత ప్రభుత్వంలో అసంపూర్తి చేసిన పనులను రద్దుచేసిన వాటికి మళ్లీ టెండర్లు పిలవాలని నిర్ణయించింది. ఈ ఏడాది జూన్‌తో ముగిసిన ఈ ప్రాజెక్టు గడువు మరో రెండేళ్ల వరకు పొడిగింపునకు బ్యాంకు సూత్రప్రాయంగా అంగీకరించింది. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం లక్షలోపు జనాభా ఉన్న 50 పట్టణాల్లో మంచినీటిఇ సమస్య పరిష్కారానికి రూ.5350.62 కోట్లతో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. దీనికి రూ.3487.67 కోట్ల రుణం ఇచ్చేందుకు ఏఐఐబీ ముందుకొచ్చింది. ఇందులో ప్రభుత్వ వాటా రూ.1494.72 కోట్లు, పట్టణ స్థానిక సంస్థల వాటా రూ.362.23 కోట్లుగా నిర్ణయించారు. వైకాంగ్రెస్ ప్రభుత్వం మంచితాగునీటి ప్రాజెక్టు పనులకు నిదులివ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. 2019 ఎన్నికల ముందు ప్రారంభించిన 17 ప్రాజెక్టుల్లో 2024 జూన్ గడువు ముగిసేనాటికి ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తిచేయలేకపోయింది. గత ఐదేళ్లలో చేసిన రూ.597.50 కోట్ల ఖర్చుపై ఏఐఐబీ తన వాటాగా రూ.333.76 కోట్లు విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వ తన వాటాగా రూ.142.91 కోట్లు కేటాయించింది. ఇందులో రూ.60.20 కోట్లే సింగిల్ నోడల్ ఎకౌంట్‌కు జమయ్యాయి. మిగతా రూ.82.71 కోట్లు జమ చేయలేదు. కాంట్రాక్టర్లు రూ.191.90 కోట్ల మేర బిల్లులను బకాయి పెట్టింది. గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి కారణంగా పనులు అసం పూర్తిగా నిలిచిపోయి, రిజర్వాయిర్లు, సంపులు అలంకారప్రాయంగా మారాయనే ఆరోపణలు న్నాయి. పలుచోట్ల పైపులైన్లు దెబ్బతిన్నాయి. కూటమి ప్రభుత్వం అసంపూర్తి పనులను రద్దు చేసి తాజా అంచనాలతో కొత్తగా టెండర్లు పిలవనుంది. దీనికి అనుగుణంగా గత మూడు నెలల్లో పెండింగ్ బిల్లులు రూ.125 కోట్ల వరకు చెల్లించింది. ఏఐబీ వాటా నిధులు ముందుగా విడుదల చేసేలా రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుతో సంప్రదింపులు చేస్తోంది. గత ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధులు సరిగా ఇవ్వకపోగా బ్యాంకు విడుదల చేసిన నిధులనూ ఇతర అవసరాలకు మళ్లించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులను ఖర్చు చేశాకే తమ వాటా నిధులు విడుదల చేస్తామని బ్యాంకు షరతు పెట్టింది. రాష్ట్రవాటా నిధులు సమకూర్చేందుకు ఇతర బ్యాంకుల నుంచి రుణం తీసుకునే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. ప్రతిపాదిత 20 ప్రాజెక్టుల పనులు పూర్తి చేయాలంటే రాష్ట్ర వాటాగా రూ.1350 కోట్ల వరకు సమకూర్చాల్సి ఉంటుంది.

## వైఎస్సార్సీపై కూటమి ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు

### మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాత వార్త:** ఉద్యోగుల సొమ్ము ఇతర అవసరాలకు వినియో గించారని కూటమి ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు చేస్తోందని మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. అప్పుల లెక్క విషయంలో గతప్రభుత్వంపై టీడీపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై ఆయన హైదరాబాద్ సోమజిగూడా ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుగ్గన టీడీపీ హయాంలో పబ్లిక్ అకౌంట్లోని రూ.57,378 కోట్లు ఇతర పర్పస్లకు వాడారని, వైయస్ఆర్సీపీ హయాంలో ప్రభుత్వ అవసరాలకు వినియోగించిన పబ్లిక్ అకౌంట్ నిధులు రూ.655 కోట్లు మాత్రమేనని బుగ్గన వెల్లడించారు. గ్యారెంటీలు, కార్పొరేషన్ అప్పుల విషయంలోనూ టీడీపీ దుష్ప్రచారమే చేస్తోందని బుగ్గన మండిపడ్డారు. టీడీపీహయాంలో ఏటా అప్పుల వృద్ధి రేటు 22.63 శాతం ఉందని, అదే వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏటా అప్పుల వృద్ధిరేటు 13.57 శాతం మాత్రమేనని స్పష్టం చేశారు. వైయస్ జగన్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలన్నీ డీబీటీ ద్వారానే ఇచ్చామని తెలిపారు. ప్రభుత్వం ఎంత ఖర్చు చేసిందో అకౌంట్లో ఉందని, ఎవరికి ఇచ్చా మో బ్యాంక్ రికార్డ్స్ ఉందన్నారు. ఇక ఇందులో స్కామ్ అవకాశమే లేదన్నారు. అప్పుల లెక్కల విషయంలో కూటమి ప్రభుత్వం బాగా నటి స్తోందని రాజేంద్రనాథ్ రెడ్డి విమర్శించారు. బ్యాంక్ అప్పు, ప్రభుత్వం ఇవ్వాల్సింది రెండు అప్పులు డబుల్ ఎంట్రీ చేసి లెక్కలు ఎక్కువ చెబుతున్నారని మండిపడ్డారు. రిజర్వ్ బ్యాంకు నుండి తీసుకున్న ఓపెన్ మార్కెట్ బారోయింగ్లో కూడా ప్రభుత్వం కంటే తక్కువ వడ్డీకే రుణాలు తెచ్చామని బుగ్గన పేర్కొన్నారు.

## ముంబై హైకోర్టు తీర్పుతో రైల్వే ఎన్నికలలో ట్రాక్ మెయింటెనర్ యూనియన్ 25వేల ఓట్ల చీలికతో ఫలితాలు తారుమారు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 17,ప్రభాతవార్త:** ముంబై హైకోర్టు న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో భారత రైల్వే కార్మికోద్యమ చరిత్రలో మరో నూతన శకం ఆరంభం కానున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. గ్రూడ్-డి,గ్రూప్-సి క్యాడర్‌తో పాటు దాదాపు 35శాతం మంది రైల్వే ట్రాక్ మెయింటెనర్లు(గ్యాంగ్‌మెన్‌లు) కేటగిరి కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై భుజం..భుజం..కలిపి ఒక్కటిగా ఏర్పడి అఖిల భారత రైల్వే ట్రాక్ మెయింటెనర్ యూనియన్(ఎఐఆర్‌టియు)ను స్థాపించి ప్రస్తుతం రైల్వేలో జరుగుతున్న కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో దేశవ్యాప్తంగా 13రైల్వేజోన్‌లలో పోటీ చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే జోనల్ అధ్యక్షుడు బిఎస్ పాథక్,ప్రధాన కార్యదర్శి అనంత కాంబ్లేలు తెలిపారు. తమది కేటగిరికల్ యూనియన్ అయినప్పటికీ,రైల్వేలోని అన్ని విభాగాలలో పనిచేస్తున్న ప్రతి నాన్ గెజిటెడ్ కార్మికుల సమస్యలను తాము పూర్తి బాధ్యత తీసుకుని ముందుండి పోరాడుతామన్నారు. భారతీయ రైల్వేలో 35శాతం మేర ఉన్న ట్రాక్ మెయింటెనర్ కార్మికులు రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో నిర్ణయాత్మకమైన పాత్రను పోషించనున్నామన్నారు. తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో మొత్తం 78,434 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 17,682మంది ట్రాక్ మెయింటైనర్లు పనిచేస్తున్నారు. మొత్తం మీద 25వేల పైచిలుకు ఓట్లు చీలితే ఫలితాలను తారుమారు అయ్యే అవకాశం ఉంది. జోన్ పరిధిలోని ప్రధాన డివిజన్లైన సికింద్రాబాద్, విజయవాడ,గుంతకల్లు డివిజన్‌లలో ఒక్కో డివిజన్‌లో దాదాపుగా 5వేలమంది ట్రాక్ మెయింటైనర్లు పనిచేస్తున్నారు. వీరితో పాటు సిఆండ్‌డబ్ల్యు విద్యుత్ నిర్వహణ,టిఆర్‌డి, ఎస్‌అండ్‌టీ,పాయింట్స్‌మెన్ డీజిల్, విద్యుత్ లోకోషెడ్‌లలో పనిచేస్తున్న కార్మికులు,ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్, ఆల్ ఇండియా గార్డ్స్ కౌన్సిల్,ఆల్ ఇండియా స్టేషన్ మాస్టర్స్ యూనియన్‌లతో పాటు మరి కొన్ని కేటగిరిలకు చెందిన కార్మికులు, సంఘాలు ఎఐఆర్‌టియుకు తమ సంపూర్ణ మద్దతును ఇస్తున్నట్లు ప్రకటించాయి. రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో మొట్టమొదటిసారిగా ఎన్నికలబరిలో దిగిన ట్రాక్ మెయింటైనర్ యూనియన్ ప్రధానంగా నూతన పెన్షన్ పథకాన్ని(ఎన్‌పిఎస్),ఏకీకృత పెన్షన్ పథకా(యూపిఎస్)లను రద్దు చేసి,పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తోంది.

## పిఎఫ్ ఖాతాల ప్రారంభానికి మున్సిపల్ ఉపాధ్యాయులకు అనుమతి

### అనుమతిచ్చిన ఆర్థిక శాఖ, మున్సిపల్ కమిషనర్లకు ఉత్తర్వులు

**విజయవాడ,నవంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వం మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ ఖాతాలు ప్రారంభించేందుకు అనుమతి ఇచ్చింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఆర్థిక శాఖ ఇటీవల విడుదల చేసింది. పిడి ఖాతాలు ప్రారంభించాలని మున్సిపల్ కమిషనర్లకు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ ఖాతాలకు వడ్డీ చెల్లిస్తుందా? లేదా? అనే స్పష్టత ఇవ్వలేదు. ఈ అంశంపై స్పష్టత ఇవ్వాల్సి ఉంది. మున్సిపల్ ఉపాధ్యాయులకు ఇప్పటి వరకు పిఎఫ్ ఖాతాలు లేవు. వీటిని ప్రారంభించాలని ఏళ్లతరబడి కోరుతున్నారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్‌ను విద్యా శాఖలో కలుపుతూ 2022 జూన్‌లో ప్రభుత్వం 84వ నెంబర్ జిఓను విడుదల చేసింది. ఆ సమయంలో ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు ఉండే సౌకర్యాలు కల్పిస్తామని విద్యాశాఖ హామీ ఇచ్చింది. దీంతో ఏళ్ల తరబడి ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్నారు. మున్సి పల్ ఉపాధ్యాయుల పిఎఫ్‌పై కదలిక రావడం పట్ల యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఉపాధ్యాయులను విద్యాశాఖలో విలీనంచేసే సమయంలో పిఎఫ్, బదిలీలు, ప్రమో షన్లు, అప్‌గ్రేడేషన్ చేస్తామని విద్యాశాఖ హామీ ఇచ్చిందని తెలిపారు. వీటికోసం దశల వారీగా పిడిఎఫ్, యుటిఎఫ్ పోరాటం చేశా యని, ఫలితంగా ఉపాధ్యాయుల ప్రమోషన్ షెడ్యూల్ ఇప్పటికే వచ్చిందని తెలిపారు. భవిష్యత్తులో ఉపాధ్యాయుల వ్యక్తిగత ఖాతాలు తెరిచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా పిఎఫ్‌పై కదలిక తీసుకొచ్చిన విద్య, ఆర్థిక, మున్సిపల్ శాఖల ఉన్నతాధికారులకు అభినందనలు తెలిపారు. మున్సిపల్ ఉపాధ్యా యుల పిఎఫ్ ఖాతాల అనుమతిపై ఎపిటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సివి ప్రసాద్, రాధాకృష్ణ హర్షం వ్యక్తం చేశారు.

## పోలవరం ఎత్తు తగ్గించేందుకు కేంద్రం కుట్రలు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



**విజయవాడ,నవంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో ఏపీకి తీరని అన్యాయం జరగబోతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకవైపు నదుల అనుసంధానం గురించి మాట్లాడుతుంటే... మరోవైపు పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించే ప్రయత్నాలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. ఎత్తు తగ్గిస్తే ఆ ప్రాజెక్టు ప్రయోజనాలు దెబ్బతింటాయని అన్నారు. పోలవరం ఎత్తు తగ్గిస్తే రూ.25 వేల కోట్లు కేంద్రానికి ఆదా అవుతుందని తెలిపారు. ఎడుమ కాల్వ సామర్థ్యాన్ని తగ్గిస్తున్నారని, నిధులు ఆదా చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని రామకృష్ణ మండిపడ్డారు. సీఎం చంద్రబాబు ఈ అంశంపై క్లారిటీ ఇవ్వడం లేదని, కేంద్రం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కృష్ణా ట్రైబ్యునల్ మొదటి కేటాయింపులు చేసిందన్నారు. విభజన చట్టానికి వ్యతిరేకంగా కేటాయింపులు తగ్గించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయంపైన అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని కోరారు. పారదర్శకంగా చర్చ జరగాలని సూచించారు. ప్రాజెక్టులపై, నీటి కేటాయింపులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు మంచి నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నామని రామకృష్ణ అన్నారు. నవంబర్ 18వ తేదీన నగరాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీఎం చంద్రబాబుకు వినతి పత్రాలు ఇస్తామన్నారు. వారం రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని చేపడతామని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలపై భారాలు వేయబోమని చెప్పారని.. కానీ ఇప్పుడు విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపేందుకు సిద్ధమయ్యారని అన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున 19వ తేదీ నుంచి విద్యుత్ చార్జీల ధరలు తగ్గించాలని నిరసనలు చేపడతామని హెచ్చరించారు. నిత్యావసరాల ధరలు తగ్గించడంలో పౌర సరఫరాలశాఖ మంత్రి విఫలమయ్యారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాటలు ఖాతరు చేసే వారే లేరని అన్నారు. డిసెంబర్ నుంచి ధరలపై ఉద్యమాలు చేపడతామని సీపీఐ రామకృష్ణ హెచ్చరించారు.

## ప్రజల్ని చైతన్యపరిచే ఉత్తమ సాహిత్యం రావాలి

### సాహితీవేత్త మొండెపు ప్రసాద్



ఎక్స్‌రే జాతీయ స్థాయి ప్రధాన అవార్డు గ్రహీతను సత్కరిస్తున్న సాహితీవేత్త మొండెపు ప్రసాద్,జిల్లా సెషన్స్ జడ్జి డాక్టర్ మంగారి రాజేందర్(జింబో) తదితరులు

**విజయవాడ,నవంబరు 17,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల్ని నిద్రావస్థ నుండి మేల్కొలిపి చైతన్యపరిచే రచనలు రావాలని, అవి ఉత్తమ సాహిత్యంగా ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలుస్తాయని ప్రముఖ సాహితీవేత్త మొండెపు ప్రసాద్ అన్నారు. ఆదివారం ఉదయం ఎక్స్ రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎక్స్ రే సాహిత్య మాసపత్రిక జాతీయ స్థాయి లో నిర్వహించిన కవితల పోటీ విజేతలకు అవార్డుల బహుకరణ సభ విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటిహాల్ లో జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మొండెపు ప్రసాద్ ప్రసంగం కొనసాగిస్తూ కవి సమాజాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. కాలక్షేపం కోసం కవిత్వం కాదు, జీవితపు లోతుల్ని తెల్పేదిగా కవిత్వం ఉండాలని ప్రసాద్ అన్నారు. సాహితీ అతిథి, న్యాయనిర్ణేత, జిల్లా సెషన్స్ జడ్జి డాక్టర్ మంగారి రాజేందర్(జింబో) ప్రసంగిస్తూ కవికి అధ్యయనం కావాలని, అధ్యయనం ద్వారా మంచి సాహితీ సృజన జరుగుతుంది అన్నారు. కవితల పోటీల్లో ప్రధాన అవార్డు విజేతగా 12 వేల నగదు, శాలువా, జ్ఞాపిక తో కరీంనగర్ కు చెందిన నామని సుజనా దేవి ని సత్కరించారు. ఉత్తమ కవితా అవార్డు గ్రహీతలుగా కోరాడ అప్పలరాజు(అనకాపల్లి), చొక్కర తాతారావు(విశాఖపట్నం), ఎన్ లహరి, రాధశ్రీ(హైదరాబాదు), రేపాక రఘునందన్(తిరువూరు), వెంకు సనాతని(బాపట్ల), పొత్తూరి సీతారామారాజు (కాకినాడ), కమలేష్ (శంకరపల్లి, రంగారెడ్డి జిల్లా), రమాదేవి(స్టేషన్ ఘనాపూర్), జగన్నాథం రామమోహన్( కొత్తూరు, నెల్లూరు) లను ఘనంగా సత్కరించి నగదు, జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు. విజేతలు వారి కవిత చదివి, స్పందన తెలియజేసారు. ఈ సందర్భంగా విజేతల కవితలతో ప్రత్యేక సంచికను శ్రీశ్రీ సాహిత్యానిధి కన్వీనర్ సింగంపల్లి అశోక్ కుమార్ ఆవిష్కరించారు. సభకు అధ్యక్షత వహించిన ఎక్స్ రే మాస పత్రిక సంపాదకులు మాట్లాడుతూ ప్రజల్లో అక్షరజ్ఞానం పెరిగితేనే అన్యాయాలను, అక్రమాలను ఎదిరించేశక్తి వస్తుందని అన్నారు. సుధీర్ సంస్థల అధినేత నూకల వెంకట సాంబశివరావు తెలుగు భాష అభ్యున్నతికి అందరూ కృషిచేయాలన్నారు. ప్రముఖ వైద్యురాలు సి హెచ్ దుర్గారాణి కవుల కృషిని అభినందించారు. సాహితీ పోషకులు పలువురిని సత్కరించారు. సంస్థ ఉపాధ్యక్షులు కందికొండ రవికిరణ్ కవులను పరిచయం చేయగా, ప్రధాన కార్యదర్శి బోడి ఆంజనేయ రాజు స్వాగతం, కోశాధికారి చామర్తి వెంకట సుబ్బయ్య వందన సమర్పణ పలికారు. పొత్తూరి సీతారామారావు, బి వసంత కుమార్, కొండాయగుంట రాము, కొల్లా జయశ్రీ, కనకవల్లి, సామినేని శైలజ, డి శ్రీవల్లి పాల్గొన్నారు. పలువురు సాహితీ ప్రముఖులు పాల్గొన్నారు.

## కొండబిట్రగుంటలో 4.48కోట్లతో పలు అభివృద్ధి పనులకు శృంగేరి పీఠాధిపతిచే శంకుస్థాపన



**బిట్రగుంట,(నెల్లూరు) నవంబరు17,ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ప్రసన్నవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం కర్నాటక రాష్ట్రానికి చెందిన శృంగేరి శారద పీఠ జగద్ గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి మహాస్వామివారిచే 4కోట్ల48 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి,నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కావలి శాసనసభ్యుదు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి,టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంఎల్‌సి బీదా రవిచంద్ర సమక్షంలో శంకుస్తాపనచేశారు. ఆలయంలో 2.60కోట్లతో ఆలయ గాలిగోపురం 1.65కోట్లతో ఆలయ మహాప్రాకారం 23లక్షలతో రధశాల నిర్మాణ పనులకు ఈ సందర్భంగ శిలాఫలకాలని వారు ఆవిష్కరించారు. భక్తుల గోవిందనామస్మరణలు వేదపండితుల వేద మంత్రోశ్చరణలు మంగళకర మేళతాళాలతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగ విధుశేఖర బారతి మహాస్వామి మాట్లాడుతు సనాతన ధర్మ,ప్రాచీన దేవాలయాల సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వంచేస్తున్న కృషిని ఆయన ప్రశంశించారు. తన జిల్లా విజయయాత్రలో భాగంగ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకొని ఆయల అభివృద్ధికార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడం చాలా సంతోషంగ వుందన్నారు. ఈప్రాంతంలో రానున్నరోజుల్లో ఈదేవస్థానం మరింత అభివృద్ధిచెంది భక్తుల కోర్కెలుతీర్చే శ్రీప్రసన్నుడి ఆశీస్సులు అందరికి అందేల వుండాలని తీను ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. దేవాలయాల పరిరక్షణఅందరి బాధ్యతని అది గుర్తెరిగి వాటిని సంరక్షించుకున్నప్పుడే హిందుమతం విరాజిల్లుతుందన్నారు. తొలుత ఆలయానికి విచ్చేసిన శృంగేరి శారదాపీఠం జగద్‌గురువులు విజయశేఖర భారతి మహాస్వామికి,దేవాదయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డికి దేవస్థాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అంతకు ముందు దేవస్తానంచుట్టు గోవింద నామస్మరణతో గిరి ప్రదక్షణ కార్యక్రమం నిర్వహించారు. జగద్‌గురువు శృగేరి పీఠదిపతి విజయశేఖర మహాస్వామి ఈ సందర్బంగ శారదాపీఠం నుండి తనవంతు దేవస్థానానికి లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో కావలి నియోజకవర్గంలోని టిడిపి నేతలు,భక్తులు అధికసంఖ్యలో హాజరై జగద్‌గురువు విజయశేఖర మహాస్వామివారి ఆశీస్సులుపొందడంతోపాటు ఆయన ప్రవచనాలనుకూడ ఆలకించి తమజన్మ ధన్యమైందని వారు భావించారు. కాగ ఆదివారం ఉదయం కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి దేవస్థానాన్ని తొలిసారిగా ఎంఎల్‌ఏ హోదాలో గేలు పొందిన అనంతరం సందర్శించి శంకుస్థాపన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.

## తెలుగు రాష్ట్రాల రైల్వేజోన్‌లో మొత్తం 78,434మంది ఓటర్లు

**తుది జాబితాను ప్రకటించిన ఎన్నికల అధికారులు**

**గుంతకల్లు రైల్వే,నవంబరు 17,ప్రభాతవార్త:** రానున్న డిసెంబరులో తెలుగు రాష్ట్రాల్లో జరగబోయే రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల ఓటర్ల తుది జాబితాను ఎన్నికల అధికారులు ప్రకటించారు. తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 78,434మంది రైల్వే నాన్ గెజిటెడ్ సిబ్బంది/ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. డిసెంబరు 4,5,6వ తేదీల్లో జరుగనున్న రైల్వే రహస్య బ్యాలెట్ ఎన్నికలు-03,జోన్ పరిధిలో ఓటర్ల తుది జాబితాను ఎన్నికల అధికారులు శనివారం విడుదల చేశారు.

సికింద్రాబాద్ డివి జన్‌లో 20,876మంది ఓటర్లు ఉండగా విజయవాడ డివిజన్‌లో 17,577మంది, గుంతకల్లు డివిజన్‌లో 14,359, హైదరాబాద్ డివిజన్‌లో 6,775, నాందేడ్ డివిజన్‌లో 5,245 మంది, గుంటూరు డివిజన్‌లో 4,497 మంది జోనల్ ప్రధాన కేంద్రమైన రైల్వే నిలయంలో 2,941 మంది, లాలాగూడ వర్క్‌షాపులో 2,829 మంది, గుంటుపల్లి వర్క్‌షాపులో 1,999మంది, తిరుపతి సిఆర్ఎస్ వర్క్‌షాపులో 1,336మంది చొప్పున మొత్తం డివిజన్లు,వర్క్‌షాపులలో కలిపి 78,434మంది రైల్వే సిబ్బంది/ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

# తిరుమల సమాచారం

## దేవుడిచ్చిన అవకాశంగా భావిస్తున్నా

### ఎక్స్‌అఫిషియో సభ్యుడుగా టిటిడి ఇఒ శ్యామలరావు ప్రమాణం



**తిరుమల,నవంబరు17ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ధర్మకర్తలమండలిలో ఎక్స్ అఫిషియో సభ్యుడుగా సేవలందించే పవిత్రమైన అవకాశం దేవుడిచ్చిన వరంగా భావిస్తున్నట్లు టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. ఇప్పటికే కలియు గప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో సేవకుడుగా సేవలందించే భాగ్యంతో బాటు ఇప్పుడు ఈ అదనపు అవకాశం స్వామివారి ఆశీస్సులుగా భావిస్తున్నానన్నారు. టిటిడి దర్మకర్తలమండలిలో ఎక్స్ అఫిషియో సభ్యుడుగా ఆదివారం ఉదయం ఆలయంలోపల రంగనాయకుల మండపంలో ఇఒ శ్యామలరావు చేత అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం అదే హోదాలో ఇఒ శ్యామలరావు దంపతులు శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఇఒ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనకీ అవకాశం కల్పించడం పట్ల ధన్యవాదాలు తెలిఆపరు. గత ఐదు నెలలుగా టిటిడిలో ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టామని, సామాన్యభక్తులకు సౌకర్యాల కల్పన, అన్నప్రసాదాలు, లడ్డూల నాణ్యత పెంచామన్నారు. భవిష్యత్తులో టిటిడి ధర్మకర్తలమండలి ద్వారా పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## వైభవోత్సవ మండపంలో వనభోజనం



**తిరుమల,నవంబరు 17ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకమాసంలో కలియుగవైకుంఠం తిరుమలలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సమక్షంలో కార్తీక వనభోజనం ఆదివారం ఉదయం వైభవోత్సవ మండపంలో వేదోక్తంగా నిర్వహించారు. వనభోజన మహోత్సవం సాధారణంగా పచ్చని చెట్లనడుమ,ఉసిరి చెట్లనడు పార్వేటమండపం అటవీప్రాంతంలో చేపడతారు. అయితే ఈ ఏడాది కూడా వర్షం కారణంగా ఈ కార్యక్రమాన్ని ఆలయానికి ఆగ్నేయభాగంలోని వైభవోత్సవ మండపంలో నిర్వహించారు. ఉదయం శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులను ఆలయం నుండి ఇక్కడకు వేంచేపుచేసి అర్చకులు ఆగమోక్తంగా, వేదమంత్రాల నడుమ విశేష స్నపనతిరుమంజనం జరిపించారు. అనంతరం ఉత్సవమూర్తులకు ధూపదీపకర్పూర నివేదనలు, ప్రసాదం సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ జె. శ్యామలరావు దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, విఎస్ఒ సురేంద్ర, అర్చకులు పాల్గొన్నారు.

## 21న ఆన్‌లైన్‌లో ఆర్జితసేవా టిక్కెట్లు

### ఫిబ్రవరి నెల కోటా ఎలక్ట్రానిక్ డిప్, 22న వర్చువల్ ఆర్జితసేవా టిక్కెట్లు

**తిరుమల,నవంబరు 17ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న 2025 ఫిబ్రవరి నెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఆర్జిత సేవా టిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో 21వతేదీ గురువారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తుండగా 23వతేదీ వరకు బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవల టిక్కెట్లు వర్చువల్ కోటా తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 22వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. ఇక ఆర్జితసేవల టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో, కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. అంగప్రదక్షణ టోకెన్లను 23వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు, వసతి కల్పన అదేరోజు విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 23వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు. వృద్ధులు దివ్యాంగులకు సంబంధించిన దర్శనాల కోటాను 23వతేదీ సాయంత్రం 3గంటలకు విడుదల చేస్తోంది. 27న శ్రీవారి సేవ కోటా విడుదలవుతుంది. భక్తులు "టిటిదేవస్థానమ్స్.ఎపి.జివొవి.ఇన్"వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకోవాలి.



## శ్రీవారిదర్శనంతో మనసు సంతోషం: పలువురు ప్రముఖులు

**తిరుమల,నవంబరు 17 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకుంటే మనసు ఎంతో హాయిగా ఉంటుందని, స్వామివారి ఆశీస్సులందుకు న్నామని పలువురు ప్రముఖులు తెలిపారు. ఆదివారం ఉదయం శ్రీవారిని పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, ఛైర్మన్ రాధా మోహన్‌సింగ్, సినీనటుడు రాజేంద్రప్రసాద్, ప్రభుత్వవిఫ్ గణబాబు కుటుంబంతో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శనం చేసు కున్నారు. దర్శనానంతరం అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు,శ్రీవారి చిత్రపటం అందజేశారు.

## 'ఆధార్'తోనే శ్రీవారి సేవలు

### మధ్యవర్తులు, దళారుల నియంత్రణకు చర్యలు




**తిరుమల,నవంబరు 17ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేసే భక్తులకు టిటిడి కల్పిస్తున్న దర్శనం, వసతి తదితర సేవలు దళారుల ప్రమేయం లేకుండా మరింత పారదర్శకంగా నేరుగా అందించేందుకు టిటిడి కార్యచరణ రూపొందించింది. ఇందులో భాగంగా భక్తులకు ఆఫ్‌లైన్(కౌంటర్‌సేవలు), ఆన్‌లైన్ (వెబ్‌పోర్టల్)రెండింటిల అందించే సేవలు అనేకమంది వ్యక్తులు భక్తులను మోసంచేసి భారీ మొత్తంలో డబ్బులు వసూలుచేస్తున్నారు. భక్తులకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా టిటిడి అందిస్తున్న సేవలలో పారదర్శకతను పెంచేందుకు అధికారులు ఆధార్ ఆధారంగా సేవలందించేందుకు చూడాల్సి ఉంది. ఆఫ్‌లైన్‌లో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు పొందే దళారులు, మధ్యవర్తులపై టిటిడి చర్యలు చేపట్టింది. బల్క్ బుకింగ్‌లకు ఉపయోగించే మొబైల్‌నంబర్లు, మెయిల్ ఐడి ప్రూఫ్‌లు రద్దుచేశారు. ఫేక్ మొబైల్ నంబర్లు, మెయిల్ ఐడిలు,ఐడి ప్రూఫ్‌లు ఉపయోగించి ఇప్పటికే బుక్‌చేసిన సేవలను ఉపయోగించడానికి అనుమతింపబడవని తెలిపారు. నిజమైన భక్తులు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ఉపయోగించి మధ్యవర్తి లేకుండా సేవను నేరుగా పొందేలా టిటిడి కార్యాచరణ రూపొందించింది, సరైన ధృవీకరణ కోసం ఆదార్‌సేవలను ఉపయోగించేలా టిటిడి చర్యలు తీసుకుంది.

వార్త

భూమ్మీద మనిషంత గొప్పవాడు ఎవడూ లేడు, మనిషిలో ఉన్న మెదడంత గొప్ప అవయవం మరొకటి లేదు.

-విలియం హామిల్టన్

# బంగ్లాలో మైనార్టీలకు ముప్పు!

సర్వసత్తాక లౌకిక రాజ్యాంగంనుంచి ఒకముస్లిం రాజ్యంగా భాసిల్లాలని ఇప్పుడు పొరుగుదేశం ఉవ్విళ్లూరుతోంది. ఆ దేశ విముక్తి పోరాటంలో భారత్ సాయం అందుకుని స్వేచ్ఛా స్వాతంత్య్రాలు పొందిన దేశం తూర్పుపాకిస్థాన్ అదే బంగ్లాదేశ్.ఆ దేశం లో ఇప్పుడు సెక్యులర్, సోషలిజం అనే పదాలు రెండు తొలగించాలన్న వాదన బలంగా అక్కడి పాలకులు వినిపి స్తున్నారు.అవామీ లీగ్ అధినేత షేక్ హసీనా రాజీనామా చేసి రిజర్వేషన్ల అల్లర్లతో ఆమె దేశం వీడి భారత్‌లో తల దాచుకుంటున్న తరుణంలో ఈ రాజ్యాంగ సవరణలు అనివార్యమని అక్కడి తాత్కాలిక ప్రభుత్వం సుప్రీంకోర్టు లో దాఖలైన పిటిషన్‌తో హిందూ మైనార్టీలకు ఇప్పుడు కష్టకాలం దాపురించినట్లేనని చెప్పాలి. రాజ్యాంగంలో సెక్యులర్, సోషలిజం అన్న పదాలుంటే సర్వమత సమా నత్వం ఉన్న దేశంగా తమదేశం కొనసాగుతుందని స్పష్టం చేసినట్లవుతుంది. అలాకాకుండా ఇప్పుడు దేశంలో 90 శాతం మంది ముస్లింలే ఉన్నారని అందువల్ల తమ దేశ రాజ్యాంగంలో సెక్యులర్ అన్న పదానికి తావులేదని ఆ దేశ అటార్నిజనరల్ సర్వోన్నత న్యాయస్థానంలో తన వాదనలు వినిపించారు. నిజానికి బంగ్లాదేశ్‌లో హిందువుల జనాభా ఎనిమిదిశాతం మాత్రమే. అయినా సహోదరుల మాదిరిగానే దశాబ్దాల తరబడి శాంతియుత సహజీవనం అక్కడ కొనసాగుతోంది. అయితే రిజర్వేషన్ల పుణ్యమా అని చెలరేగిన అల్లర్లతో ఇప్పుడు హిందూ మైనార్టీ జనాభాపై దాడులు మితిమీరిపోయాయి. దాడులు విధ్వంసాలు, అరాచకాలు, అత్యాచారాలు ఒకటేమిటి లెక్కకుమించిన విధ్వంసాలు జరిగాయి. గత ఆగస్టు నుంచి జరిగిన విధ్వంసాలు, అల్లర్లలో వందలాదిమంది మైనార్టీలు మృతి చెందారు కూడా.17 కోట్ల జనాభా ఉన్న దేశంలో మెజార్టీ జనాభా ముస్లింలే అయినప్పటికీ ప్రపంచంలోని ఇతర దేశాల్లో ఎక్కడా ఇలా హిందూ మైనార్టీలపై దాడులు జర గలేదు. అదే బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ల ఉద్యమం పేరిట జరిగిన అల్లర్లలో సుమారు రెండువేలకుపైగా దాడులు జరిగాయి. ఇప్పుడు సవరణలు రద్దుచేస్తే ఆ దేశంలో ఇక మైనార్టీలకు నూకలు చెల్లినట్లేనని చెప్పాలి. తాజాగాబంగ్లా దేశ్ అటార్నిజనరల్ ఎండి అసదుజ్జమాన్ వాదనలను చూస్తుంటే బంగ్లాదేశ్ పూర్తి ముస్లిం దేశంగా కొనసాగేందుకే ఈ ప్రతిపాదనలు తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది. రాజ్యాంగంలోని 15వ సవరణలపై ఆదేశ సుప్రీంకోర్టులో జరుగుతున్న విచారణల్లో ప్రభుత్వ ప్రతినిధిగా ఆయన తన వాదనలు వినిపించడం ఇప్పుడు తీవ్రస్థాయిలో చర్చనీయాంశమైంది. రాజ్యాంగ సవరణలుప్రజాస్వామ్యానికి మద్దతు ఇవ్వాలని, కానీ నిరంకుశత్వానికి మద్దతిచ్చే విధంగా ఉండకూడదని రాజ్యాంగంలోని 2(ఎ) అధికరణంలో దేశంలో అన్నిమతాల ఆచరణలో సమాన హక్కులు, సమానత్వాన్ని నిర్ధారిస్తున్నదని, తొమ్మిదవ అధికరణం బెంగాలి జాతీయవాదంగురించి చెపుతోందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని వాదించారు.బంగ్లాదేశ్ స్వాతంత్ర్యానికి అవిశ్రాంత పోరాటం చేసి సాధించిన షేక్ ముజిబుర్ రెహమాన్‌ను జాతిపితగా పేర్కొనడం తగదన్నారు. షేక్ హసీనాను పరోక్షంగా ప్రస్తావిస్తూ గతప్రభుత్వ హయాంలోజరిగిన రాజ్యాంగ సవరణలు జాతీయ విభజనకు దోహదం చేస్తాయని, వాక్ స్వాతంత్ర్యాన్ని కూడా పరిమితం చేస్తాయని అందువల్ల సెక్యులర్, సోషలిజం అన్న పదాలు తొలగించాలని ఆయనప్రభుత్వ ప్రతినిధిగా వాదనలు వినిపించారు. దేశవిభజనలో ముజిబుర్‌రెహమాన్ కృషిని గౌరవించాల్సిందేనని అయితే ఆయన్నుబంగబంధు అంటే జాతిపితగా రాజ్యాంగబద్ధం చేయడంమాత్రంఅంగీకరించలేని అంశమని ఆయన వాదించారు. సెక్యులర్‌అనే పదం చట్టంతో అమలుచేయడంవల్ల దేశవిభజనను సృష్టిస్తుందని, విముక్తిపోరాటం, జాతీయ ఐక్యత విలువలు ప్రతిబింబించేలా ఈ సంస్కరణలుండాలని, 15వ సవరణ రాజ్యాంగబద్ధతను కోర్టు పరిశీలించాలంటూఅటార్నిజనరల్ తన నిరసన వాణిని వినిపించారు.తమ దేశంలో అల్లాపై నమ్మకం, విశ్వాసం ప్రభలంగా ఉందని, అదేసమయంలో దేశ జనాభానుకూడా పరిగణనలోనికి తీసుకోవాలని ఆయన ప్రస్తావించారు.రాజ్యాంగంలోని 7(ఎ),7(బి) అధికరణాలను కూడా ఆయన విమర్శించారు. రాజ్యాంగ సవరణలు ఏం చేసినా దేశ ప్రజాస్వామ్యాన్ని పక్కదారి పట్టిస్తాయని ఈ చేర్పులు, కూర్పులు మార్పులు ప్రజాస్వామ్య సంస్కరణలను దాచిపెట్టి రాజకీయ అధికారానికి పెద్దపీట వేస్తాయని అన్నారు. దీనితో నియంతృత్వపాలన కొనసాగుతుందని, దీనివల్ల కొన్ని స్వార్థశక్తులకు మాత్రమే మేలు జరుగుతుందని ప్రస్తుత బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ వాదనగా ఆయన తెరపైకి తెచ్చారు. తాత్కాలిక ప్రభుత్వ తొలగింపును కూడా వ్యతిరేకించారు. ఇప్పటివరకూ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఈ కేర్‌టేకర్ ప్రభుత్వం పనిచేస్తుందని, ఈ వ్యవస్థను రద్దుచేయడంఅంటూ జరిగితే దేశ ప్రజల ప్రాథమిక హక్కులను హరించడమేనని,బంగ్లాదేశ్ ప్రజాస్వామిక పునాదులకు హానిచేయడం, ప్రజల్లో విశ్వాసాన్ని సన్నగిల్లేటట్లు చేయడమేనని ఆయన వ్యక్తంచేసిన అబిప్రాయాలను చూస్తుంటే బంగ్లాదేశ్ ఇక ఎంతమాత్రం సర్వసత్తాక లౌకిక రాజ్యంగా కాకుండా కేవలం ముస్లిం రాజ్యంగా మాత్రమే కొనసాగుతుందని తేలిపోయింది.1990లో జరిగిన వవిముక్తిపోరాటం లక్ష్యాలను ఈ 15వ అధికరణం మార్పులు హరించి వేస్తున్నాయని, దేశ స్వాతంత్ర్యపు ప్రాభవాన్ని కూడా విచ్ఛిన్నం చేస్తుందని ఆయన వినిపించిన వాదనలు బంగ్లాదేశ్‌లో కేవలం మెజార్టీ జనాభాకు అనుగుణంగానే రాజ్యాంగం కొనసాగాలన్న ప్రగాఢ విశ్వాసంతో ఉన్నట్లు తేలింది. మొత్తంగా బంగ్లాలో జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే హిందూ మైనార్టీలకు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ముప్పు పొంచి ఉందనడంలో ఎలాంటి అవాస్తవంలేదు.

బాధ్యత తెలిసిన వ్యక్తికి పనే ప్రపంచం. బాధ్యతారహితులకు సోమరులే ఆదర్శం.



సర్వేపల్లి రాధాకృష్ణన్

బుద్ధిహీనులూ, మృతులూ మాత్రమే తమ అభిప్రాయాలను మార్చుకోకుండా ఉంటారు.



లోవెల్

# ప్రజావాక్కు



### ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగేదెన్నడో?

**పశ్చిమ** గోదావరి జిల్లా అత్తిలి రైల్వేస్టేషన్‌లో ఎక్స్ ప్రెస్ రైళ్లకు హాల్ట్ లేకపోవడంతో అత్తిలి మండల పరిధిలోని 35 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం దూర ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులు, వైద్య సదుపాయం కోసం తిరిగే రోగులు, ఉద్యోగులు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగకపోవడంతో రోడ్డు మార్గం ద్వారా 25 కిలో మీటర్లు ప్రయాణించి తణుకు లేదా భీమవరం వెళ్లాల్సి వస్తుంది. గత సంవత్సరకాలం నుండి ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రైల్వే అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు సమర్పించినా ఫలితం లేకుండా పోయింది. కావున ఈ సమస్యను మీ ద్వారా కేంద్ర రైల్వే శాఖామంత్రి దృష్టికి తీసుకెళ్లి వేంటనే అన్ని ఎక్స్‌ప్రెస్ లను ఆగే విధంగా చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, ఊరదాళ్లపాలెం

### ర్యాగింగ్ అనైతికం

**చదువుకునే** విద్యార్థులలో రాక్షసానందం ర్యాగింగ్. దిన్ని నిర్మూలించాల్సిన విద్యార్థులు దీనికి బలి అవ్వడం విచారకరం. కొత్తగా వచ్చిన విద్యార్థులను అల్లరి చేసే పనిలో ఈ ర్యాగింగ్ అనే దిక్కుమాలిన ప్రక్రియగా మొదలయింది. అది కొంత సరదాగా కాసేపు ఉంటే పర్వాలేదు. కానీ ఈ మధ్య కాలంలో ర్యాగింగ్ హద్దులు మీరుతుంది. మానసిక శారీరక హింసకు గురిచేసే విధంగా ఈ ర్యాగింగ్ భూతం పెరిగింది. ఇటీవల పాలమూరులో ఈ ర్యాగింగ్ కలకలం రేపింది. వీటిపై మరిన్ని కఠిన చర్యలు తీసుకోవాలి. ర్యాగింగ్‌కి వ్యతిరేకంగా ప్రముఖులతో ప్రచారం చేయించాలి.

-శ్రీష్టి శేషగిరి, సికింద్రాబాద్

### టిడ్కో గృహాల అప్పగింత ఎప్పుడు?

**వంద** రోజుల్లో రాష్ట్రంలో టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందజేస్తామని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి ఓ నెల రోజుల పాటు మీడియా ముందుకు వచ్చి మరీ చెప్పారు. అయిదు నెలలు గడిచిపోయినా ఇప్పటివరకు ఒక్క గృహం కూడా అప్పగించిన వార్త లేదు! మంత్రి క్షేత్రస్థాయిలో పర్యటించిన దాఖలాలు కూడా లేవు! ఇలా అయితే ప్రభుత్వం ప్రజా విశ్వాసాన్ని నిలుపుకోగలదా?ఇలాంటి మంత్రులను మరింత ఆలస్యం చేయకుండా తొలగించడం ఉత్తమం?

-జి.రామకృష్ణ, ముస్తాబాద్, కృష్ణాజిల్లా

### కేసుల పై చర్యలేవి?

**విజయవాడలో** ఓ భూకబ్జా కేసులో భూయజమాని పై హత్యాయత్నంలో సూత్రధారిగా వైకాపా నేత గౌతం రెడ్డిగా పోలీసులు నిర్ధారించారు.ఆయన పరారీలోఉన్నట్లు,ఆయనపై ఇప్పటికే 42 క్రిమినల్ కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. కొంచెం లోతుగా పరిశీలిస్తే ఆ కేసులు యేళ్ల తరబడి ముందుకు సాగక పరిష్కారానికి నోచుకోని పరిస్థితి!ఇలా వేలాది కేసులు రాష్ట్రంలో వివిధ పోలీసు స్టేషన్లలో దుమ్ము కొట్టుకుపోతున్నాయి.ఈ సౌలభ్యంతో నేరగాళ్లకు చట్టాలు అంటే భయం లేకుండాపోవడం,మరల మరల నేరాలకు పాల్పడటం పరిపాటి అయింది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారు యేళ్ళ తరబడి పరిష్కారం కాని క్రిమినల్ కేసులపై దృష్టి సారించి వాటి సత్వర పరిష్కారానికి చొరవ చూపాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### పేర్లను మార్చడం మంచిదికాదు

**కొత్తగా** పాలనలో కొచ్చిన ప్రభుత్వాలు ఏనాటి నుంచో ప్రజల నోళ్లలో,గ్రంథాలలో వాసికెక్కిన సంస్థల, పుణ్యక్షేత్రాల పేర్లను మార్చడం మంచి పని కాదు. ఎన్.టి.ఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును వై.ఎస్.ఆర్ పేరుగా గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మార్చగా ఇప్పుడు టి.డి.పి. ప్రభుత్వం తిరిగి పాతపేరునే స్థిరపరిచారు.యాదాద్రి పుణ్యక్షేత్రంపేరుని తిరిగి యాదగిరి గుట్టగా మార్పుచేయాలని తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతరెడ్డి నిర్ణయంతీసుకోవడం మిక్కిలిముదావహం. అలాగే భద్రాదిగా మార్చబడినరాములోరి భద్రాచలంకు ఆ పేరు నేతిరిగి పునరుద్ధరించాలని కోరడమైనది.ఈ పురాణ పుణ్యప్రదమైనపేరే రైల్వే స్టేషన్‌కు అనాది నుండి ఉన్నది. పురాతనంగా పిలవబడుతున్న పేర్లనుమార్చడం క్షంతవ్యం కాదు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### గోతులమయంగా మారిన కాళేశ్వరం రోడ్డు

**భూపాల్ పల్లి** జిల్లా మహాదేవ్ పూర్ నుండి దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందింన కాళేశ్వరంకి వెళ్లే రహదారి గోతుల మయంగా మారి నిత్యం ప్రమాదాలు జరిగి మృత్యువాత పడుతూ వున్నారు. ముఖ్యంగా మహాదేవ్ పూర్ నుండి భారీ గోతులు వున్నాయి. రాత్రివేళ అనేక వాహనాలు చీకటిలో రోడ్డు ఏర్పడక ఎగిరి పల్టీలు కొట్టిన సందర్భాలు వున్నాయి. అధికారులు స్పందించి ఈ రోడ్డు ను మరమ్మత్తు చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్, భూపాలపల్లి జిల్లా

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సోషల్ మీడియా నియంత్రణకు చట్టాలు అవసరం

**ఎవరికి వారు ప్రచారం చేసుకొనే సమయంలో తమగురించి తాము ఎంతగొప్పగా ప్రచారం చేసు కోన్నప్పటికీ ఇబ్బంది లేదు, కానీ ఎదుటి వ్యక్తుల వ్యక్తిత్వాన్ని హననం చేసే విధంగా కామెంట్ చేయడం జీవితాలను అతలాకుతలం చేస్తోంది. ఎన్నికలలో విజయం సాధించడానికి కొన్ని సంస్థలు రాజకీయపార్టీలకు ఇచ్చే సూచనలు నీచంగా వుంటున్నాయి. అసాంఘీక ప్రచారాన్ని సమర్థంగా నివారించాల్సిన అవసరం వుంది. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాల్సిన అవసరం వుంది. ఈ మేరకు మేథావులు, సాంకేతిక నిపుణుల సహకారం తీసుకోవాలి. ఇదే సమయంలో సోషల్ మీడియా నియంత్రణకు చాలీచాలని స్థానికి పోలీసులతో కాకుండా నైపుణ్యం కలిగిన వారితో ప్రత్యేకంగా పోలీసింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం వుంది.**



అన్నవరపు బ్రహ్మయ్య

అమెరికా, యూరోప్ దేశాలతో పోల్చుకుంటే భారత దేశంలో సాంఘీక మాధ్యమం (సోషల్ మీడియా) చట్టాలు చాలా బలహీనంగా వున్నాయి. ఇదే సమయంలో ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరించడం వంటి కారణాలతో సాంఘీక మాధ్యమం అసాంఘీక మాధ్యమంగా మారింది. ప్రత్యర్థులను దొంగ దెబ్బతీయడానికి స్వార్థపర రాజకీయ నాయకులకు ఒక ఆయుధంగా మారింది. స్వార్థపరులు ఆగడాలకు హద్దు అదుపు లేకుండాపోయింది. ఈ అసాంఘీక మాధ్యమం కారణంగానే ఎంతోమంది సంస్కర్తలకు ఆదర్శవాదులకు నిలయమైన ఆంధ్రప్రదేశ్ నేడు కులాంధ్ర ప్రదేశ్ గా అపఖ్యాతి పాలవుతోంది. ఎంతోమంది కనీళ్లకు వేదికగా మారింది. అమాయకులైన అనేక మంది జీవితాలు మధ్యంతరంగా ముగుస్తున్నాయి. ఇటువంటి స్థితిలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సోషల్ మీడియాను వేదిక చేసుకొని ఆరాచకంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలకు ఆదేశాలు జారీ చేయడం అభినందనీయం. ప్రభుత్వ చర్యలు చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకొన్నట్టు అనిపించినా కనీసం ఇప్పటికైనా పోలీసు వ్యవస్థ బాధ్యతగా వ్యవహరించడం అవసరం. విజ్ఞానాన్ని పంచుకోవడానికి, ఒకరి నుంచి మరొకరికి లేదా వివిధ సంస్థల, ప్రభుత్వాల సమాచారం ప్రజలకు, ప్రజల సమాచారం ప్రభుత్వానికి చేరవేయడానికి ఉపయోగించుకోవాల్సిన సాంఘీక మాధ్యమాన్ని దుర్బుద్ధితో దుర్వినియోగం చేస్తున్నారు. ఫోటోలను, మాటల మార్ఫింగ్ చేయడం, లేనివి వున్నట్లుగా, వున్నవి లేనట్లుగా సృష్టించడం, ఇతరుల మాటలను ట్రాప్ చేయడం ద్వారా దొంగతనంగా వినడం చేస్తున్నారు. ఫోటోల మార్ఫింగ్, ఫోన్ ట్రాపింగ్ల కారణంగా వందల సంఖ్యలో కుటుంబాలు విచ్ఛిన్నం కావడమే కాకుండా అనేక మంది మధ్యంతరంగా జీవితాలను ముగిస్తున్నారు. ఎలక్ట్రానిక్/ కంప్యూటర్ రంగంలో రోజురోజుకి చోటుచేసుకొంటున్న మార్పులు ప్రజలకంటే మోసగాళ్లు సంఘవిద్రోహులు అందిపుచ్చుకుంటున్నారు. సామాన్య ప్రజలకు మారుతున్న సాంకేతక పరిజ్ఞానంపై పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడం వల్ల అమాయకులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలోసోషల్ మీడియాను ఆసాంఘీక మీడియాగా వినియోగిస్తున్న సంస్థలు, వ్యక్తులను నియంత్రించడానికి ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించడమే కాకుండా పటిష్టమైన చట్టాలను కూడా రూపొందించాల్సిన అవసరం వుంది. అమెరికాలో ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (ఎఫ్ఎసి) పేరిట సోషల్ మీడియాలో వచ్చే మోసపూరిత వ్యాపార ప్రకటనలు, పిల్లలను ఏ మార్చే ప్రకటలను నివారించడానికి నిర్దిష్టమైన గైడ్లైన్స్ వున్నాయి.



సెక్షన్ 230 ప్రకారం సోషల్ మీడియాలో తప్పుడు, మోసపూరిత సమాచారం చేరవేసేవారిపై కఠిన చర్యలు తీసుకొనే అవకాశం వుంది. ఇదే చట్టాని సవరించడం ద్వారా ద్వేషపూరిత ప్రసంగాలు, మాటలను ప్రచారం చేయకుండా నిషేధించారు.యూరోప్ దేశాలలో అయితే సమాచారాన్ని దొంగలించిన, దుర్వినియోగం చేసినా భారీ మొత్తంలో జరిమానాలు విధించే విధంగా చట్టం రూపొందించారు. అసాంఘీక అంశాలు, ఉద్రిక్తలు రెచ్చకొట్టే ప్రసంగాలు, చట్టసమ్మతం కానీ సమాచారం ప్రచారం చేయకుండా వుండటం కోసం ప్రత్యేకంగా "డిజిటల్ సర్వీస్ ఆక్ట్" ను రూపొందించడం ద్వారా ఆన్లైన్లో నియంత్రించే ఏర్పాటు చేశారు. అదేవిధంగా అభ్యంతరకరమైన,అసత్య మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియాలో నుంచి తొలగించడానికి వీలుగా "ఈయు హేట్ స్పీచ్ కోడ్"ను రూపొందించారు. జర్మనీలో అభ్యంతరకరమైన, అసత్య మాటలు,ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియాలో నుంచి తొలగించని పక్షంలో పెద్ద మొత్తంలో జరిమానా విధించే విధంగా "నెట్వర్క్ ఎన్ఫోర్స్మెంట్ ఆర్ట్"ను రూపొందించారు. ఆస్ట్రేలియాలో సోషల్ మీడియాను నియంత్రించడానికి "ఆన్లైన్ సేఫ్టీ ఆక్ట్" అమల్లోకి తెచ్చింది. అదేవిధంగా చైనా, సింగపూర్లలో కూడాసోషల్ మీడియా నియంత్రణకు పటిష్టమైన చట్టాలు అమలవుతున్నాయి. ఆయా దేశాలలో ఫేస్బుక్, ట్విట్టర్, యూట్యూబ్ వంటి సంస్థలనిపైన తెలిపిన చట్టాలకు లోబడే సేవలందిస్తున్నాయి. మన దేశంలో అమలులో వున్న సోషల్ మీడియా చట్టాలు చాలాబలహీనంగా వున్నాయి. భారతదేశంలో సోషల్ మీడియా నియంత్రణకు. సంబంధించి 2021వ సంవత్సరంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఇంటర్మీడియటరీ గైడ్లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) రూల్స్ ఒక చట్టం రూపొందించారు.ఈచట్టం ప్రకారం ఆన్లైన్లో అసాంఘీక అంశాలు, ఉద్రిక్తలు రెచ్చకొట్టే ప్రసంగాలు, చట్టసమ్మత కాని సమాచారం నియంత్రించాల్సి వుంది. అయితే ఇందుకు అవసరమైన నిపుణులు, ఇతర సిబ్బందిని తగినంతగా ప్రభుత్వాలు నియమించలేదు. ఈ కారణంగా సోషల్ మీడియా దారుణంగా దుర్వినియోగం అవుతోంది. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఓట్లు సంపాదన, అధికారమే పరామవధిగా చేయకూడని ప్రచారమంతా చేస్తున్నారు. సోషల్ మీడియా ఉచితంగా లభించే వేదిక కావడం వల్ల మరింతగా రెచ్చిపోతున్నారు. ఎవరికి వారు ప్రచారం చేసుకొనే సమయంలో తమగురించి తాము ఎంతగొప్పగా ప్రచారం చేసుకోన్నప్పటికీ ఇబ్బంది లేదు,కానీ ఎదుటి వ్యక్తుల వ్యక్తిత్వాన్ని హననం చేసే విధంగా కామెంట్ చేయడం జీవితాలను అతలాకుతలం చేస్తోంది. ఎన్నికలలో విజయం సాధించడానికి కొన్ని సంస్థలు రాజకీయపార్టీలకు ఇచ్చే సూచనలు నీచంగా వుంటున్నాయి. అసాంఘీక ప్రచారాన్ని సమర్థంగా నివారించాల్సిన అవసరం వుంది. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాల్సిన అవసరం వుంది. ఈ మేరకు మేథావులు, సాంకేతిక నిపుణుల సహకారం తీసుకోవాలి.. ఇదే సమయంలో సోషల్ మీడియా నియంత్రణకు చాలీచాలని స్థానికి పోలీసులతో కాకుండా నైపుణ్యం కలిగిన వారితో ప్రత్యేకంగా పోలీసింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం వుంది. ●

# ఆరోగ్యానికి ప్రమాదకరంగా వాయు కాలుష్యం

డాక్టర్ మోటె చిరంజీవి

మనవ తప్పిదాల వల్లనే కాలుష్యం పెరుగుతున్నది. కారణం. రేపటి తరానికి శాపంగా మారుతున్నది.

పల్లెల నుంచి పట్టణాల వరకు కాలుష్య కోరలు బుసకొడుతున్నాయి. కాలుష్యం అంతటా ఉన్నప్పటికీ మహానగరాల కాలుష్య పరిస్థితులు ప్రాణాంతక స్థాయికి చేరాయి. ఢిల్లీ, ముంబాయి లాంటి మహానగరాల్లో కాలుష్య పరిమితులు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయని,తగు జాగ్రత్తలను పాటించని యెడల నగరవాసులు నరకం చూడనున్నారని భావించాలి. దీనికి కారణం పొరుగు రాష్ట్రాల అయినటువంటి పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ లో కూడా అంత వ్యర్థాలను కాల్చడం ద్వారా కూడా పెరగడానికి కొంత కార ణంగా చెప్పవచ్చు. ఢిల్లీలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర రాజధాని హైదరా బాదులో కూడా కాలుష్యం పంజా అనేటువంటిది విస్తరి స్తున్నది. హైదరాబాద్, వరంగల్ సహా 10 జిల్లాల్లో ఏ క్వాలిటీ ఇండెక్స్ డేంజర్ బెల్స్ కనిపిస్తున్నాయి. హైదరా బాద్ చుట్టుపక్కల జిల్లాల సహా వరంగల్, నిజామాబాద్‌లో ఎయిర్ క్వాలిటీ ప్రమాదకర స్థాయిలో తగ్గుతుంది. హైదరాబాదులో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ( ఏ క్యూ ఐ) 128 ఉండగా, పార్టీక్యూలెటర్ స్థాయి 2.5 గ్రాములు ఉంది. వరంగల్‌లో అత్యధికంగా 148 ఉండగా, పిఎం 2.5 స్థాయిలో క్యూబిక్ మీటర్, గాలిలో 59 మైక్రో గ్రాముల మేర నమోదయింది. తెలంగాణలో ఇప్పుడు చాలా చోట్ల 100నుంచి 150 మార్కును టచ్ చేసింది. ఏక్యూ ఐ స్థాయి 50 నుంచి 100మధ్య ఉంటే గాలి నాణ్యత ఆరోగ్యకరం.100 నుంచి 150 వరకు ఉంటే అనారోగ్యం. 150 నుంచి 200 రికార్డు అయితే ప్రమాదకరం. ఇంకా ఏ క్యూ ఐ 300 దాటిందంటే ప్రాణాలకు అత్యంత ప్రమాదకరం. ఇప్పటికే పరిశ్రమలు పొగ పెడుతుంటే, ఈ మధ్యలో జరిగిపోయిన దీపావళి పండుగతో బాణాసంచా కాల్పులతో అత్యంత వాయు కాలుష్యం ఏర్పడింది. పట్టణాల పరిసర ప్రాంతాల్లోని పారిశ్రామిక ప్రాంతాలు,మైనింగ్లు ఎక్కువగా జరుగుతున్నటువంటి ప్రాంతాల్లోనే వాయు కాలుష్యము ఎక్కువగా ఉంటుంది. తద్వారా వాయు కాలుష్యంతో అనేక మరణాలు పెరగడం జరుగుతుంది. వాయు కాలుష్యం తగ్గడానికి అనేక నివారణ చర్యలు చేపట్టాలి. ఢిల్లీ నేషనల్ క్యాపిటల్ టెరిటరీలో కాలుష్యం అనుమతులకు మించి మూడు రెట్లు పెరిగిందనే ప్రమాదకర విషయాలను బయట పెట్టడంతో నగరవాసులు భయంతో కంపించిపోతున్నారు. పిఎం 2.5 కాలుష్య స్థాయి 0నుంచి 60ఘనపు మీటరుకు మైక్రోగ్రామ్స్ ఉండాలని, కాని నగరంలోని నోయిడా,గుర్గావ్ లాంటి కొన్ని ప్రాంతాల్లో ప్రమాదకరంగా 125వరకు నమోదు అవుతున్నదని గమనించారు. ఢిల్లీలో గాలి కాలుష్యం పెరిగినప్పటికీ, వ్యవసాయ వ్యర్థాలను కాల్చివేయడంమాత్రం కొంత తగ్గిందని అంచనా. పంజాబ్‌లో వ్యర్థాల కాల్చివేత గణనీయంగా తగ్గినట్లు, యూపీలో మాత్రం గత ఏడాదితో పోల్చితే నేడు కొద్దిగా పెరిగిందని తెలుస్తున్నది. వ్యర్థాల



కాల్చివేత కట్టడికి ప్రభుత్వాలు తీసుకుంటున్న పలు చర్యలతో మూడు రాష్ట్రాల్లో పిఎం 2.5 తగ్గడం గమనించారు. 2024 లో పంజాబ్, హర్యానాలతో పోల్చితే యూపీలో 1,581 వ్యర్థాల కాల్చివేతలు జరిగాయి. రానున్న చలి కాలంలో కాలుష్యం మరింత పెరిగే ప్రమాదం ఉన్నందున నేటి నుంచే కట్టడి చర్యలు తీసుకోవాలి. ప్రజలు కూడా నిత్యం వాడే వాహనాల వల్ల కాలుష్యం ఎక్కువగా పెరిగే అవకాశం ఉంది. కొత్త వాహనాల కంటే పాత వాహనాలు ఎక్కువ వాయు కాలుష్యాన్ని విడుదల చేస్తాయని, పాత ట్రక్కుల నుంచి వెలువ డేటువంటి వ్యర్థాలు కొత్త ట్రక్కుల కంటే 6 రేట్లు ఎక్కువ. పాతకాలం నుంచి వచ్చేటువంటి ఉద్గారాలు కొత్త కార్ల కంటే 2.6 రేట్లు ఎక్కువగా విడుదలవుతాయి. మోటార్ వాహనాలు చట్టం 1988 లోని సెక్షన్ 56 ప్రకారం నిర్ణీత అథా రిటీ లేదా ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ద్వారా జారీ అయిన ఫిట్నెస్ సర్టిఫికెట్లు కలిగి ఉంటే తప్ప రవాణా వాహనం చెల్లుబాటు కాదు. రిజిస్ట్రేషన్ చేయకపోతే నడపడానికి కూడా అనుమతి లేదు. ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్‌లో మానవుల జోక్యం లేకుండా వాహనాల ఫిట్‌నెస్ పరీక్షించేటువంటి సదుపాయం ఉంటుంది. పౌరులు తమ వాహనాలను దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి ఏదైనా ఆటోమేటెడ్ టెస్టింగ్‌స్టేషన్ లో పరీక్షించి, సంబంధిత అధికారుల నుంచి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందవచ్చు. ఈ సర్టిఫికెట్ దేశమంతా కూడా చెల్లుబాటు అవుతుంది. సరియైన నిర్వహణ లేని వాహనాలు సమాజానికి పర్యావరణ భద్రతకు హానికరం. అందుకే రైతులు కానీ, ఇతరులు కానీ అధికంగా చెత్త, చెదారం, చెట్లను కాల్చివేయడం చేయకూడదు. పరిశ్రమల నుండి గాలి కాలుష్యం పొగను ఫిల్టర్ చేసేటువంటి పరికరాలను అమర్చుకోవాలి. తద్వారా కొంత వాయుకాలుష్యాన్ని తగ్గించవచ్చు. పరిశ్రమలు ఉన్న ప్రదేశాల్లో అధికంగా చెట్లను నాటాలి. ఈ వాయు కాలుష్యం ద్వారా ముఖ్యంగా శ్వాసకోశకు సంబంధించినటువంటి వ్యాధులు ఎక్కువగా సంభవిస్తాయి. గుండె జబ్బులు, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, సిఓపిడి (క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్), ఊపిరితిత్తుల క్యాన్సర్,స్ట్రోక్‌తో సహా, వివిధ రకాల కాలుష్య సంబంధిత వ్యాధులకు,వాయు కాలుష్యం ప్రధాన ప్రమాద కారకంగా పరిగణించబడుతుంది. వీలైనప్పుడల్లా ప్రజా రవాణాను వినియోగించుకోవాలి. దగ్గర ప్రదేశాల్లో తిరిగేటప్పుడు సైకిల్‌ను ఉపయోగించాలి. కాలుష్య నియంత్రించాలి. రానున్న ఐదేళ్లలో వాయు కాలుష్యాన్ని 20 శాతం నుంచి 30శాతం వరకూ తగ్గించాలన్నదే ముఖ్య లక్ష్యంగా పెట్టుకోవాలి.దీనిలో భాగంగా కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలని ప్రతిఒక్కరికి సూచించాలి. కాలం చెల్లిన వాహనాలపై దృష్టిపెట్టి, కాలుష్య పరీక్షలు నిర్వహిం చాలి. ఈ బైక్‌లు, సీఎన్‌జీ ఆటోలు, సోలార్ వాహ నాలను ఇతర పరికరాల వినియోగాన్ని ప్రోత్సహించాలి. రోడ్లపై దుమ్ము రేగకుండా నీరు చిలకరించే యంత్రాలు,చెత్త ఊడ్చేమిషన్లను కొనుగోలు చేయాలి.మొక్కలు ఎక్కువగానాటాలి. ప్రజలంతా ఐక్యతతో చేసినప్పుడే వాయు కాలుష్యం తగ్గించవచ్చు. ●

# దేశ ప్రగతిలో బాలికలు సమ భాగస్వాములు

డా. సునీల్ కుమార్ పోతన

ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి 2030 ఎజెండాలో భాగంగా 17 లక్ష్యాలను రూపొందించింది. బాలల మధ్య లింగ సమానత్వం, మహిళా సాధికారత సాధించడం వంటివి 17 లక్ష్యాలలో అంతర్భాగం. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం దాదాపు 60 మిలియన్లమంది బాలికలు పాఠశాలకు వెళ్లే సమయంలో లైంగిక వేధింపులకు గురవుతున్నారని వరల్డ్ బ్యాంకు డేటా అంచనా వేసింది. ఇదివారి మానసిక, శారీరక ఆరోగ్యంపై తీవ్రమైన పరిణామాలను కలిగిస్తోంది. తక్కువ హాజరు, అధిక డ్రాపౌట్ రేట్లకు దారితీస్తోంది. ఐక్యరాజ్య సమితి గణాంకాల(2024) ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 122 మిలియన్ల మంది బాలికలు పాఠశాలకు దూరంగా ఉన్నారు. ప్రాథమిక విద్యలో 49శాతం దేశాలు మాత్రమే లింగ సమానత్వాన్ని సాధించాయి. 42 శాతం దేశాలు దిగువ మాధ్యమిక విద్యలో లింగ సమానత్వాన్ని సాధించాయి. ఉన్నత మాధ్యమిక విద్యలో 24 శాతం లింగ సమానత్వం ఉంది. భారత దేశంలో యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్, ఆల్ ఇండియా సర్వే ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ డేటా (2021-22) ప్రకారం ఉన్నత విద్యలో మహిళల స్థూల నమోదు నిష్పత్తి 28.5ఉంది. ఇది పురుషుల స్థూల నమోదు నిష్పత్తి 28.3 కంటే కొంచెం ఎక్కువ. ఇది చెప్పుకోదగిన గర్వించాల్సిన విషయం.ప్రపంచవ్యాప్తంగా కౌమార దశలో ఉన్నవారిలో 75శాతం కొత్త హెచ్ఐవి ఇన్ఫెక్షన్లు బాలికలలోనే సంభవిస్తున్నాయి. ప్రతి ముగ్గురు కౌమార బాలికలలో ఒకరు రక్తహీనతతో బాధపడుతున్నారు. కౌమారదశలో ఉన్న బాలికల్లో ప్రతి నలుగురిలో ఒకరు ఏ విధమైన విద్య, ఉద్యోగం లేదా శిక్షణలో లేరు. అబ్బాయిలతో పోల్చితే ఇది దాదాపు రెట్టింపు. ప్రస్తుతం 20 నుంచి 24 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ప్రతి ఐదుగురు యువతులలో ఒకరు బాల్యవివాహం చేసుకున్నారు. వివాహం చేసుకున్న కౌమార బాలికలలో దాదాపు నలుగురిలో ఒకరు లైంగిక లేదా శారీరక వేధింపులను ఎదుర్కొన్నారు. చిన్నతనం నుండే సమానత్వ సూత్రాలను నేర్పడం ద్వారా, ఆడపిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా,వారిపై చిన్న చూపు చూడకూడదని కూడా భావితరాలకు బోధించాలి. లింగ సమానత్వాన్ని భారతీయ చట్టాలు సమర్థిస్తున్నాయి.



లింగ వివక్షను నిషేధించేందుకు నిబంధనలను భారతీయ న్యాయవ్యవస్థ రూపొందించింది. ప్రతి బిడ్డకు సమాన అవకాశాలను నిర్ధారించడం, కలుపుకొనిపోయే సంస్కృతిని పెంపొందించడం, దేశ ప్రగతిలో ఆడపిల్లను సమాన భాగస్వామిగా చూసే వాతావరణాన్ని పెంపొందించడానికి పునాదిగా పనిచేస్తుంది. దోపిడీ, దుర్వినియోగం, నిర్లక్ష్యం నుండిరక్షణ ముఖ్యం. బాలల అక్రమ రవాణా, బలవంతంగా పని చేయడం వంటి నేరాలకు వ్యతిరేకంగా భారతదేశ న్యాయవ్యవస్థ కఠినమైన చర్యలను తీసుకుంటోంది. ఆడపిల్ల భయం లేకుండా ఎదగడానికి, వృద్ధి చెందడానికి, సురక్షితమైన వాతావరణం కోసం పునాదిని రక్షణ హక్కు కల్పిస్తుంది. చిన్నారులు తమ భద్రత గురించి ఆందోళన చెందకుండా ఉండేలా చూస్తుంది. బదులుగా, విద్య, నైపుణ్యాభివృద్ధి, మరెన్నో మార్గాల ద్వారా స్వీయఅభివృద్ధిపై బాలికలు దృష్టి పెట్టగలరు. తరగతి గది అభ్యాస వాతావరణాల రూపకల్పన, అధ్యాపకులు, సిబ్బంది, సహచరుల ప్రవర్తన నేపథ్య అంశాలు బాలికల ఉన్నత చదువుల ఎంపికపై ప్రభావాన్ని చూపిస్తున్నాయి. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం విభాగాలను అభ్యసిస్తున్న యువతులు ముఖ్యంగా ప్రతికూల ప్రభావాన్ని ఎదుర్కొంటున్నారు. బాలికల విద్యపై పెట్టుబడి పెట్టడం వల్ల సమాజాలు, దేశాలు, ప్రపంచం మొత్తం రూపాంతరం చెందుతుంది. విద్యను పొందిన బాలికలు ఆరోగ్యకరమైన, ఉత్పాదక జీవితాన్ని గడపడానికి ఎక్కువ అవకాశం ఉంది. అధిక ఆదాయాన్ని సంపాదిస్తారు. ఎక్కువగా ప్రభావితం చేసే నిర్ణయాలలో పాల్గొంటారు. తమకు, తమ కుటుంబాలకు మెరుగైన భవిష్యత్తును నిర్మిస్తారు.ఆర్థిక వ్యవస్థలను బాలికల విద్య బలోపేతం చేస్తుంది. అసమానతలను తగ్గిస్తుంది.మరింత స్థిరమైన, స్థితిస్థాపకమైన సమాజాలకు ఇది దోహదంచేస్తుంది. తక్కువ కుటుంబఆదాయం, మారుమూల,వెనుకబడిన ప్రదేశాలలో నివసించడం,వైకల్యం ఉన్నవారు లేదా మైనారిటీ, జాతిభాషావర్గానికి చెందినవారు వంటి బహుళ ప్రతికూలతలనువిద్యా రంగంలో బాలికలు ఎదుర్కొంటున్నారు. సమాజ దృక్పథం ఆడపిల్లల విలువ మారాలంటే సమాజంలోని అనేక రంగాలను చైతన్యవంతం చేయాల్సి ఉంది. సమాజ దృక్పథం మారినప్పుడే భారత దేశంలోని అమ్మాయిలకు హక్కులు నెరవేరుతాయి. బాలికలకు సాధికారత కల్పించేందుకు కేంద్రీకృత పెట్టుబడి, సహకారం అవసరం. బాలికలకు రోజువారీ జీవితంలో వారికి అవసరమైన సేవలు,భద్రత,విద్య, నైపుణ్యాలను అందించడంతో వారు ఎదుర్కొనే ప్రమాదాలను తగ్గించవచ్చు. ●

## మన్నవనుమర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మాధవి



**గుంటూరు క్రైమ్,నవంబర్ 17,ప్రభాతవార్త :** ఆంధ్ర ప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమితులైన మన్నవ మోహనకృష్ణని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి దుశ్శాలువా కప్పి సత్కరించిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గళ్ళా మాధవి,గళ్ళా రామచంద్రరావు.

## రేణుకా అంకమ్మతల్లి దేవాలయ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా



**సత్తెనపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త :** మండలంలోని పాకాలపాడు గ్రామంలో రేణుకా అంకమ్మతల్లి దేవాలయ ప్రతిష్ఠా కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా వెంట ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు ఉన్నారు.

## రామ్మూర్తినాయుడుకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ నివాళి



**అమరావతి, నవంబర్ 17 ప్రభాతవార్త :** నారావారిపల్లెలో మాజీ శాసనసభ్యులు నారా రామ్మూర్తినాయుడుకు ఆదివారం పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ నివాళులర్పించారు. రామ్మూర్తినాయుడు భౌతికకాయానికి పూలమాలలు వేసి సంతాపం తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యేగా చంద్రగిరి నియోజకవర్గానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార ్యక్రమంలో ఎమ్మెల్యే ప్రవీణ్ వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

## బ్లేడుతో పిన్నిపై దాడిచేసిన ఉపాధ్యాయుడు



**జగ్గయ్యపేట, నవంబర్ 17, ప్రభాతవార్త :** మద్యానికి బానిసగా మారిన దొంతా సాంబశివరావు అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు అర్ధరాత్రి బ్లేడుతో తనకు పిన్ని వరస అయిన మణిపై దాడిచేసి మెడపై గాయంచేశాడు. రక్తం స్రవిస్తుండటంతో వెంటనే ఆమె భర్త రమణయ్య ప్రభుత్వవైద్యశాలకు తీసుకువెళ్ళి ప్రథమ చికిత్స చేయించాడు. సేకరించిన సమాచారం ప్రకారం జగ్గయ్యపేట పట్టణ శివారులోని ధనంబోడు కాలనీలో శనివారం రాత్రి దాదాపు గం.11.30ల సమయంలో ఈసంఘటన జరిగింది. రావిరాల గ్రామంలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న నిందితుడు సాంబశివరావు మద్యానికి బాగా అలవాటుపడి గతంలో కూడా పలుమార్లు పలు వివాదాలను సృష్టించినట్లు పరిసర ప్రాంత వాసులు చెప్తున్నారు. నిందితుడి మానసిక పరిస్థితిపై కూడా అధికారులు విచారణ జరుపాలని ధనంబోడు కాలనీవాసులు కోరుతున్నారు. కాగా గాయం లోతుగా కాకపోవటం వలన ప్రాణానికి ప్రమాదం లేదని సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. జరిగిన సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## తిరువూరు నియోజకవర్గంలో సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి కొనుగోలు చేయని సిసిఐ అధికారులు

**ఎ కొండూరు, నవంబరు 17, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలోని తిరువూరు గంపలగూడెం మండలంలోని సిసిఐ కేంద్రాల్లో అధికారులు పత్తి కొనుగోళ్ళు చేయకపోవడంతో తెల్ల బంగారం పండించిన పత్తి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ తిరువూరు గంపలగూడెం మండలంల్లోని కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ కేంద్రాల అధికారులు పత్తిలో తేమశాతం ఉందనే సాకుతో కొనుగోలు చేయడం లేదని సిసిఐ మద్దతు ధర రూ.7500 ప్రకటించగా ఈ రెండు కేంద్రాల్లో అధికారులు కొనుగోలు చేయకపోవడంతో రైతులు బైట దళారులకు క్వింటా రూ.5వేలు నుండి రూ.6వేలకు అయినకాడికి తెగనమ్ముకొని దళారీల చేతిలో ఆర్థికంగా నష్టపోయి పెట్టుబడులు రాక అప్పుల ఊబిలో వడ్డీ వ్యాపారుల చేతిలో విలవిలలాడుతున్నారు. ఈ పత్తిపంట సాగుకు పత్తిరైతులు పత్తిచేలు ట్రాక్టర్లు దున్నటం దగ్గర నుండి పత్తి విత్తనాలు కొనుగోలు మందులు క్రిమి సంహారక మందులు అధిక ధరలకు కొనుగోలు చేస్తూ లక్షలాది రూపాయల పెట్టుబడులు పెడుతుండగా పంట చేతికి వచ్చి విక్రయించే సమయంలో సిసిఐ అధికారుల ఆంక్షలు తీవ్రంగా నష్టం కలిగిస్తున్నాయని ఇకనైనా తిరువూరు గంపలగూడెం మండలాల్లో సిసిఐ కేంద్రాల్లో అధికారులు పత్తి కొనుగోళ్లు చేసే విధంగా చర్యలు తీసుకుని ఆదుకోవాలని తిరువూరు ఎ కొండూరు గంపలగూడెం విస్సన్నపేట మండలాల్లోని రైతుల ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## అమ్మ ఆశ్రమంలో నిత్యవసర వస్తువులు పంపిణీ

**తిరువూరు, నవంబరు 17, ప్రభాతవార్త :** లయన్స్ జిల్లా గవర్నర్ గద్ద శేషగిరి ప్రాధాన్యత సేవా విభాగాలైన "రిలీవ్ హంగర్"లో భాగంగా తిరువూరు అమ్మ ఆశ్రమంలో వృద్ధులు వికలాంగులకు ఆదివారం కోరుకొండ రామ నాగేశ్వరరావు జ్ఞాపకార్థం కుమార్తె పసుమర్తి వెంకట రమణ కుమారి, అల్లుడు పసుమర్తి వెంకటేశ్వరరావు ఆశ్రమ నివాసితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు వెంకటేశ్వరరావు, కొమ్మినేని రాజేష్‌ఖన్నా, గంజా కృష్ణమోహన్, నాగుబండి ప్రకాష్‌రావు, కోరుకొండ గంగాధర్‌రావు, గుండా రంగారావు, నూతక్కి రాఘవరావు పాల్గొన్నారు.




## రుద్రభూమి మహాశివునకు రుద్రాభిషేకం లక్ష బిళ్వార్చన

**జగ్గయ్యపేట, నవంబర్ 17, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణ శివారులోని పాలేటి ఒడ్డున గల రుద్రభూమి శివాలయంలో కార్తీక మాసం పురస్కరించుకుని ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో రుద్రభూమి మహాశివుని దర్శించుకుని రుద్రాభిషేకం, లక్ష బిళ్వార్చన, పుష్పాలంకరణ కార్యక్రమాలను శోభాయమానంగా నిర్వహించారు. ప్రాచీనమైన ఈ రుద్రభూమి శివాలయం భక్తులకు వరప్రసాదంగా పరిణమించింది. ఆలయ ప్రాంగణం, మార్గంలో భక్తుల రాకపోకలకు ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నారు.



## లయన్స్‌క్లబ్ ఆఫ్ విజయవాడ స్మైల్స్ నూతన అధ్యక్షునిగా నమ్మి అప్పారావు యాదవ్

**విజయవాడ, నవంబర్ 17, ప్రభాత'వార్త' :** లయన్స్‌క్లబ్ ఆఫ్ విజయవాడ స్మైల్స్ నూతన అధ్యక్షుడుగా నమ్మి అప్పారావు యాదవ్ పదవీ ప్రమాణస్వీకారం చేశారు. ఆదివారం రాకేష్ పబ్లిక్ స్కూల్లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో నూతన కార్యదర్శిగా వేముల వెంకట్రావు, కోశాధికారిగా ఎన్‌డివి ప్రసాద్ లచే కార్యక్రమ అధ్యడుగా పాల్గొన్న లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లింగం శివశంకర్ చేయించారు. ముఖ్య అతిథిగా దామర్ల శ్రీశాంతి లింగం శివశంకర్, దేవినేని కిషోర్, వివిపిఎస్ ఆంజనేయులు, అన్నం కుసుమ, మేడ పూర్ణచంద్రరావు, టి దుర్గా మల్లేశ్వర, డా ఎం రవీంద్రనాద్, టి అర్జునరావు, పి రత్నం పాల్గొని సేవా కార్యక్రమాలను వివరించారు. దామర్ల శ్రీశాంతి మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి కల్పించేలా కుట్టుమిషన్ల శిక్షణనిస్తునా ్నమన్నారు. నమ్మి అప్పారావు మాట్లాడుతూ వృద్దులకు నేత్ర పరీక్షలు చేయించి ఉచితంగా కళ్లజోళ్ళు, మందులు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎన్‌వి రావు నల్లాని, సూర్యారావు, బిఎస్‌కె పట్నాయక్, రాజగిరి సోమేశ్వరరావు, పి శ్రీనివాసరావు, సురేష్‌బాబు, అవ్వారు శ్రీనివాసరావు, వై బాబూరావు, పి ఏడుకొండలు, జి విజయ్, ఎం కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



### భారత ఆర్థికవ్యవస్థ గందరగోళం

**గుంటూరు కల్చరల్,నవంబర్ 17,ప్రభాతవార్త :** రెండు వారాలుగా తీవ్ర నష్టాలతో కుంగిపోతున్న స్టాక్ మార్కెట్లు,దిగజారుతున్న రూపాయి విలువ వంటి అంశాలు భారత ఆర్థిక వ్యవస్థ ఎంతటి గందరగోళ పరిస్థితికి చేరువవుతుందో తేటతెల్లం చేస్తున్నాయని,అవగాహన సంస్థ ఆందోళన ప్రకటిస్తుంది.ఆహార ద్రవ్యోల్బణం ఇలాగే కొనసాగుతూపోతూ సామాన్యులను ఆహారభద్రతకు దూరం చేసినట్లేనని,పిల్లలు,బాలింతల్లో పౌష్టికాహార లోపం మరింత విజృంభిసు ్తందని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.

# అమరావతి వార్త

## కార్గిల్ విజయ్ దివస్ బైక్ ర్యాలీ

**గుంటూరు కలెక్టరేట్,నవంబర్ 17,ప్రభాతవార్త :** 25వ కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకొని మద్రాస్ ఇంజనీరింగ్ గ్రూప్ బైక్ ర్యాలీని ఆదివారం జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయం,బ్రిగేడియర్ వెంకటరెడ్డి,జెండా ఊపి ర్యాలీని ప్రారంభించి,గుంటూరు సిటీలో బైక్ ర్యాలీని నిర్వహించారు.మాజీ సైనికుల సమస్యల దరఖాస్తులను స్వీకరించి పరిష్కరించారు.కార్యక్రమంలో మద్రాస్ ఇంజనీరింగ్ గ్రూప్ ఆఫీసర్ సుబేదార్ రమేష్,నాయక్ గోవిందరాజులు,జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయ సిబ్బంది,మాజీ సైనికుల సంఘం ప్రతినిధులు రామిరెడ్డి,నరసింహం,సుభాన్,మాజీ సైనికులు,యుద్ధ వితంతువులు పాల్గొన్నారు.





## వీరారాధనోత్సవాలను ఘనంగా నిర్వహించుకుందాం : ఎమ్మెల్యే జూలకంటి



**కారంపూడి, నవంబరు 17 ప్రభాతవార్త:** ప్రపంచ చరిత్ర కలిగిన పల్నాటి వీరారాధ నోత్సవా లను ఘనంగా నిర్వహించుకోవాల్సిన అవసరం పల్నాటి ప్రాంత ప్రజలపై ఉందని శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఉత్సవాల ఏర్పాట్లను ఆదివారం పరిశీలించారు. వీర్ల దేవాలయంలోని కన్నమదాసు ఖడ్గం చేతపూనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీ నుంచి అయిదు రోజులపాటు జరిగే ఉత్సవాల్లో ఆచారవంతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని అన్నారు. ఉత్సవాలకు ప్రతిఒక్కరూ సహాయ సహకారాలు అందించాలన్నారు. ఉత్సవాల వాల్‌పోస్టర్లను కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ అయ్యావారు, పీఠం నిర్వాహకులు విజయ్, తెలుగుదేశం పార్టీ నేతలు పంగులూరి అంజయ్య, చప్పిడి రాము, పంగులూరి పుల్లయ్య, గోళ్ల సురేష్‌యాదవ్, మునుగోటి సత్యం, బోల్నేడి శ్రీనివాసరావు, కటికల బాలకృష్ణ, మస్తాన్‌జాని, మాజీ ఎంపీపీ నాగులునాయక్, శేషగిరి, బ్రహ్మారెడ్డి, పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

### -స్వర్ణపురి పట్టణంలో తిరునాళ్ళ వాతావరణం

**పొన్నూరు, నవంబర్ 17,ప్రభాతవార్త:** టెంపుల్ సిటిగా ప్రసిద్ధిగాంచిన స్వర్ణపురి పట్టణంలోని దేవాలయాలు ఆదివారం భక్తులతో కిటకిటలాడాయి. కార్తీక మాసం, ఆదివారం కావడంతో రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి పర్యాటకుల తాకిడి పెరిగింది. కార్తీకమాసంలో సముద్రస్నానాలు ఆచరించేందుకు బాపట్ల జిల్లా సూర్యలంకకు వెళతారు. మార్గ మధ్యలో స్వర్ణపురి పట్టణంలో ప్రసిద్ధిగాంచిన అతి పురాతన దేవాలయం శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మి సమేత సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయం, శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయం అత్యంత మహిమగల ఆలయాలు కావడంతో సూర్యలంక వెళ్ళే భక్తులు ఈ దేవాలయాలను సందర్శించి వెళుతుంటారు. అందులో భాగంగా సెలవు దినం కావడంతో విఐపిలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల వారు పెద్ద ఎత్తున దేవాలయాలకు వెళ్ళి స్వామివారి ఆశీస్సులు అందుకొన్నారు. అదేవిధంగా సూర్యలంక తిరుగు ప్రయాణంలో కూడా భక్తుల తాకిడి బాగా పెరిగింది. ఆలయాల వద్ద ఆలయ అధికారులు భక్తులకు ఏర్పాట్లు చేశారు. కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్ నేతృత్వంలో సిబ్బంది భక్తులకు ఏర్పాట్లు చేశారు.



## పేద చేనేత విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ

**మంగళగిరి,నవంబర్ 17,ప్రభాతవార్త :** స్థానిక మార్కండేయ ఎడ్యుకేషనల్ సొసైటీ 41వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణంలోని మార్కండేయ కళ్యాణ మండపం లో చేనేత పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీచేశారు. కార్య క్రమానికి సొసైటీ అధ్యక్షులు,ఎమ్మెల్యే మురుగుడు హనుమంతరావు అధ్యక్షత వహించారు.సొసైటీ కార్యదర్శి రాజశేఖర్ సొసైటీ నివేదిక ప్రవేశపెట్టి ప్రసంగించారు. ఇంటర్మీడియట్ నుండి పీజీ వరకు చదివే విద్యార్థులకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని సొసైటీ గురి ్తంచి వారికి పూర్తి ఫీజు చెల్లించి చదివించడం జరుగుతుందన్నారు.ఈ ఏడాది 572మంది విద్యార్థులకు రూ.18,22, 250లు పంపిణీ చేశారు.ఏపి మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మంగళగిరి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ చిలపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద చేనేత విద్యార్థుల కోసం మార్కండేయ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినంద ీనీయ మన్నారు.పేద విద్యార్థులకు తన వంతు సహకారం అందించేందుకు సిద్దంగా ఉన్నానన్నారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు గంజి రవీంద్రనాథ్,సహాయ కార్యదర్శి కొల్లి నాగేశ్వరరావు,ఏపి ఎంఎస్ ఐడిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు,రాష్ట్ర పద్మశాలీయ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర మ్‌న్ నందం అబద్దయ్య,టిటిడి బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి,మాజీ ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి,సొసైటీ గౌరవాధ్యక్షులు జే.బాబు శివ ప్రసాద్,ఎం.విజయమోహనరావు,వి.కన్నబాబు,పి .అజయ్‌కుమార్,దామర్ల కుబేరస్వామి తదితరులు పాల్గొన్నారు.



## వాతావరణ కాలుష్యం వలనే శ్వాసకోశ వ్యాధులు

**గుంటూరు కల్చరల్,నవంబర్ 17,ప్రభాతవార్త :** వృద్ధాప్యం,దూమపానం,వాతావరణ కాలుష్యం వల్ల శ్వాసకోశ వ్యాధులు పెరుతాయని ఈ మధ్య ఎక్కువగా ఉంటున్న సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అవగాహన సంస్థ నిర్వహించిన ఆరోగ్యసభలో పల్మనాలజిస్టు డాక్టర్ డి.ఎస్.ఎస్.వి.శ్రీదేవి అన్నారు.సంస్థకార్యాలయంలో జరిగే సభకు సంస్థ సీనియర్ సభ్యులు కళ్యాణం చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు.ఆరోగ్యసభలో డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ వయస్సు ముదురుతున్న కొద్ది ఊపిరితిత్తుల పనితీరు దెబ్బతింటుందన్నారు.ముక్కులు బిగుసుకు పోవడం,శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉండటం,ఒంటిపై దద్దుర్లు కనిపిస్తే డాక్టర్‌ను సంప్రదించాలన్నారు.ఆరోగ్యసభానంతరం డాక్టర్ శ్రీదేవిని సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.సభలో కిమ్స్ హాస్పటల్ కి చెందిన డాక్టర్ నూరుల్ అహ్మద్,ఎం.కుమార్‌లు పాల్గొన్నారు.

## శాఖా గ్రంథాలయంలో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు కృషి చేస్తాం

### -మంత్రి నాదెండ్ల మనోహర్

**తెనాలి, నవంబరు 17 (ప్రభాతవార్త) :** స్వాతంత్ర్య ఉద్యమ కాలం నుండి గ్రంథాలయాలకు ఓ ప్రాధాన్యత ఉందని, గ్రామ అభివృద్ధికి గ్రంథాలయ అవసరాన్ని నాడు అనేక మంది ఉద్యమాలు చేసి గ్రంథాలయాల ఏర్పాటు ఊరి విరాళాలు ఇచ్చారని, యువతకు ఉపయోగపడేందుకు డిజిటల్ లైబరీ విధానాన్ని తీసుకువస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కొనసాగుతున్న క్రమంలో ఆదివారం మంత్రి నాదెండ్ల మనోహర్ స్థానిక నెహ్రూరోడ్డులోని జాతీయ గ్రంథాలయాన్ని సందర్శించారు. గ్రంథాలయ సిబ్బందిని అడిగి నిర్వహణ



కార్యాచరణ వివరాలు తెలుసుకున్నారు. వాటిని నేటి పద్దతులకు అనుగుణంగా తీర్చిదిద్దుకోవాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. శాఖ గ్రంథాలయంపై ఫ్లోర్లో డిజిటల్ విధానాన్ని అమలులోకి తీసుకువచ్చి యువతకు ఉపయోగపడే విధంగా గ్రంథాలయాన్ని తీర్చిదిద్దుతామన్నారు. గ్రంథాలయ భవన మరమ్మత్తుల కోసం మున్సిపల్ నిదులు వినియోగించే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న, కూటమి పార్టీల నాయకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉదయం పొగమంచు..మధ్యాహ్నం వర్షం..సాయంత్రం చలి

### విచిత్ర వాతావరణంతో అల్లాడుతున్న ప్రజలు

**యడ్లపాడు, నవంబర్ 17, ప్రభాతవార్త :** ప్రకృతి సహజంగా వచ్చే వాతావరణం నేడు లేకుండా ఒకేరోజులో మూడు రకాలుగా విచిత్రమైన వాతావరణం ఉంటూ ఉండటంతో ప్రజలు వాతావరణ



పరిస్తితులకు అలవాటు పడలేక అల్లాడిపోతున్నారు. ఉదయాన్నే విపరీతమైన పొగమంచుతోకూడిన వాతావరణం ఉండటం వల్ల జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్న సమయంలో ఒక్కసారిగా కారుమబ్బులు కమ్ముకొని ఎక్కడో ఒకచోట వర్షం పడటం పరిపాటిగా మారటంతో రైతులు అందోళన చెందుతున్నారు. సాయ ంత్రం అయ్యేసరికి ఈదురుగాలులతో కూడిన చలి వాతావరణానికి పసిపిల్లలు అల్లాడిపోతుండటంతో విచి త్రమైన వాతావరణంచూసి అశ్చర్యం వ్యక్తపరుస్తున్నారు.

## అన్నదాతలు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి: ఎమ్మెల్యే జేటీఆర్

**మాచర్ల, నవంబరు 17 ప్రభాతవార్త:** మాచర్ల నియోజకవర్గంలోని రైతులు ఆధునిక సాంకేతికతను అందుకుని మెరుగైన దిగుబడులు సాధించాలని అన్నారు. ఆదివారం మాచర్ల వ్యవసాయ అనుబంధ




రంగాల యంత్ర సామగ్రి దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించి మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. మాచర్ల పట్టణ తెదేపా అధ్యక్షులు కొమెర దుర్గారావు, కంభంపాటి అనిల్, గాజుల గణేష్, న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి, వజ్రంనాయక్, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరమా సహిత సత్యనారాయణ వ్రతాలు



**గుంటూరు కల్చరల్,నవంబర్ 17,ప్రభాతవార్త :** స్థానికమారుతీనగర్ లోని శ్రీకంచి కామకోటి పీఠ శ్రీమారుతీ దేవాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న కార్తీక మాస మహోత్సవాల్లో భాగంగా ఆదివారం సామూహిక శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు.కార్యక్రమంలో సుమారు 120మంది దంపతులు పాల్గొని సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు.భక్తులందరికీ అన్నప్రసాద వితరణ జరిగింది.కార్యక్రమాలను కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు.ఉదయం స్వామివారికి మహాన్యాస ఏకాదశి రుద్రాభిషేకాలు,ప్రదోషకాలంలో సహస్ర మృతిక లింగార్చన కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించి హారతి మంత్ర పుష్పములు ఇచ్చి ప్రసాద వితరణ చేశారు.

## చూపరులను అలరించిన విజయ హాసిని భరతనాట్యం



**అమృతలూరు, నవంబర్ 17, ప్రభాతవార్త:** గోవాడ కాపుల కార్తీక వనసమారాధన సభకు ముందు విజయవాడకు చెందిన బాలనృత్య కళాకారిణి విజయ హాసిని నాయుడు చేసిన భరతనాట్యం చూపరులను అభురపరచింది. ఈ సందర్భంగా గోవాడ శ్రీ కృష్ణదేవరాయ సేవసమితి రూ.2వేలు, వేమూరు జనసేన ఐటి వింగ్ తరపున ఐటి వింగ్ కోఆర్డినేటర్, సభ్యులు విజయ హాసినికి రూ.2వేలు బహుకరించారు.

## జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో "చిత్రలేఖనం"



**తాడేపల్లి,నవంబర్ 17,ప్రభాతవార్త :** 57వ జాతీయ గ్రంధాలయవారోత్సవాల్లో భాగంగా 4వ రోజు తాడేపల్లి శాఖ గ్రంధాలయంలో సీనియర్స్ విభాగంలో పర్యావరణం అనే అంశంమీద చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా శ్రీను మాస్టారు విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ చిత్రలేఖనం అనేది మనిషిలోని అంతర్ముఖ సృజనాత్మకతను వెలికితీస్తుందని వాళ్ళ భావాలను చిత్రం రూపంలో బయటపడుతుందని లియోనార్డ్ డావిన్సీ,మైకలెంజీలో వంటి మహాకళాకారులు వారి సృజనాత్మకతను జోడించి గొప్పవారిగా పేరు తెచ్చుకున్నారని తెలపడం జరిగిందని గ్రంధాలయాధికారి తెలిపారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : శాసనసభ్యుడు యరపతినేని



**పిడుగురాళ్ల, నవంబరు 17 ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మండలంలోలోని బ్రాహ్మణపల్లిలో గల లక్ష్మీ గణపతి కాటన్ మిల్లులో పిడుగురాళ్ల వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటి ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన సీసీఐ (కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా) పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా రైతులను ఇబ్బందులు పెట్టిందన్నారు. రైతు సంక్షేమమే పరమావధిగా బావించే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నారన్నారు. రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉండి ఆదుకుంటుందన్నారు. రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేలా వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందిస్తున్నారన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. అనంతరం పత్తి కొనుగోలు కేంద్రంలో పత్తిని పరిశీలించి అధికారులకు, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఎమ్మెల్యే యరపతినేని వెంట కూటమి నేతలు ఉన్నారు.

**బుగ్గమల్లేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే యరపతినేని పూజలు:** మాచవరం మండలం మోర్జంపాడులో వేంచేసియున్న శ్రీభ్రమరాంబ సమేత బుగ్గమల్లేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ పూజారులు, కమిటి సభ్యులు ఉడత శ్రీనివాసరావు, మందాది రామకృష్ణలు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో ప్రసన్నాంజనేయస్వామి మండపాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తుల వసతి నిమిత్తం గృహాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆలయంలో సుమారు రూ. 40 లక్షల వ్యయంతో మీనాక్షి సుందరేశ్వరస్వామి కల్యాణ మండపాన్ని నిర్మించారు. అలాగే ఆంజనేయస్వామి మండపం వద్ద మల్లేశ్వరస్వామి, అమ్మవార్ల దేవాలయాలను సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయానికి చుట్టూ బండ పరుపు, భక్తులు కూర్చొని విశ్రాంతి తీర్చుకునేలా సిమెంట్ బల్లలు, పచ్చికతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

**రామ్మూర్తి నాయుడుకు ఘన నివాళి:** పిడుగురాళ్ల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటం వద్ద గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

## నేటి నుంచి పీజీఆర్ఎస్ : జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

**పిడుగురాళ్ల, నవంబరు 17 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంతోపాటు మండల, మున్సిపల్ స్థాయిలో సోమవారం నుంచి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు ఆదివారం తెలిపారు. అర్జీ దారులు తమ ఫిర్యాదులను సంబంధిత మండల, మున్సిపల్ కార్యాలయాల్లో అందించవచ్చన్నారు. ప్రజలకు పాలన మరింత చేరువ చేయడానికి ప్రభుత్వం పీజీఆర్ఎస్‌ను వికేంద్రీకరించినట్లు చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు కోరారు.

## చోరీ కేసులో నిందితులకు జైలుశిక్ష

**నరసరావుపేట క్రైం, నవంబర్ 17 ప్రభాతవార్త :** చోరీ కేసులో మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆర్.ఆశీర్వాదం పాల్ జైలుశిక్షను నిందితులకు విధించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మీరామ్‌నాయక్ కేసు వివరాలను తెలియజేశారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రూ.2లక్షల 80 వేల విలువైన ద్విచక్ర వాహనాలను తమ్మిశెట్టి శివనాగరాజు, మన్నెం రవిలు చోరీ చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు సి.ఐ. ఎం.విజయ్‌చరణ్ తమ సిబ్బందితో దర్యాప్తు చేసి సాక్ష్యాలను సేకరించి నిందితులను కోర్టులో హాజరుపరిచారు.

# క్రమశిక్షణ,పట్టుదలతో జీవిత లక్ష్యాలు సాధించవచ్చు : మాజీ ఎమ్మెల్యే మక్కెన

### ఘనంగా ముగిసిన జోనల్‌లెవల్ ఆటల పోటీలు





నూజెండ్ల,నవంబర్17,ప్రభాతవార్త: విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఆకాక్షించారు. మండలంలోని ఉప్పలపాడు గ్రామంలోని గురుకుల పాఠశాల నందు జరుగుతున్న జోనల్‌లెవల్ ఆటల పోటీలు ఆదివారం ఘనంగా ముగిశాయి. విజేతలైన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు హాజరై విజేతలైన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మక్కెన మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక, మానసిక ఉల్లాసం పెరుగుతుందన్నారు. క్రీడాసూ ర్తితో విద్యార్థులు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలన్నారు. పోటీల నిర్వహణకు అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందించిన స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ మేనేజర్ జీ.వి రమణారావు, జిల్లా కోఆర్డినేటర్ పద్మజ, ప్రకాశం జిల్లా జిసిడివో జయ, ప్రిన్సిపాల్ రమణమ్మ, కాలేజి పీడి జ్యోత్స్న,తెదేపా సీనియర్ నాయకులు రోడ్డా వీరాంజనేయరెడ్డి, రెడ్డి వెంకటరత న్నం, గుడివాడ గురునాథం, బత్తుల గోవిందరాజులు, పఠాన్ నాగూర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ధూళిపాళ్ళకు సముచిత స్థానం కల్పించాలి

### -ఆర్యవైశ్య సంఘం నాయకులు వేడుకోలు

**పొన్నూరు, నవంబర్ 17,ప్రభాతవార్త:** మాకు అత్యంత ఆప్తులు...మా కుటుంబంలో ఒకరు...మా వెన్నంటే ఉండి...సమస్యలు తీరుస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌కు మంత్రి వర్గంలో సముచిత స్థానం కల్పించాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు, కార్యకర్తలు టిడిపి అధినేత చంద్రబాబును వేడుకొన్నారు. తమకు ధూళిపాళ్ళ కుటుంబంతో విడదీయరాని సంబంధం ఉందని, స్వర్గీయ ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి హయాం నుంచే ఆర్యవైశ్యులంతా



ధూళిపాళ్ళ కుటుంబంతోనే ఉన్నామన్నారు. అందువల్లే నరేంద్రకుమార్‌ను ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించుకున్నామన్నారు. ధూళిపాళ్ళ ప్రతిపక్షంలో ఉన్నా...పాలక పక్షంలో ఉన్నా ఎప్పుడూ తమకు మేలు చేసే విధంగానే ఆలోచన చేసేవారన్నారు. అలాంటి నాయకుడిని టిడిపి అధిష్ఠానం పక్కన పెట్టడం సరైన విధానం కాదన్నారు. నరేంద్రకుమార్‌కు సముచితస్థానం కల్పించకపోవడం అంటే తమ మనోభావాలను దెబ్బతీయడమేనన్నారు. వైకాపా ప్రభుత్వంలో ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడిన ఏకైక నాయకుడు ధూళిపాళ్ళ అని చెప్పారు. వైకాపా ప్రభుత్వం సంగం డెయిరీని ఆక్రమించుకునేందుకు కుట్రలు పన్నినా, ధూళిపాళ్ళ వాటన్నింటిని తిప్పికొట్టి సంగంను కాపాడారన్నారు. వైకాపా ధూళిపాళ్ళపై ఎన్ని కేసులు బనాయించినా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగారన్నారు.కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపి పార్టీ కేడర్‌ను చెక్కు చెదరకుండాచూశారన్నారు. అలాంటి నాయకుడికి సముచిత స్థానం కల్పించకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచన చేసి సముచితస్థానం కల్పించాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు కారుమూరి ప్రకాష్, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజా అధ్యక్షుడు బాపనపల్లి ప్రభాకర లక్ష్మీప్రసాదరావు, కోట రవిశంకర్, అవ్వారు వెంకటేశ్వరరావు, రాచపూడి విఘ్నేశ్వరరావు, అన్నవరపు కృష్ణారావు, సుధీర్, కనమర్లపూడి రాంబాబు, తదితరులున్నారు.

## పేదలకు నివేశన స్థలాలు ఇవ్వాలి : సిపిఐ నాయకుడు ఆరేటి రామారావు

**పొన్నూరు, నవంబర్ 17,ప్రభాతవార్త:** పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడంతోపాటు ఇంటినిర్మాణాలు కూడా చేపట్టి ఇవ్వాలని సిపిఐ నాయకుడు ఆరేటి రామారావు డిమాండ్ చేశారు. నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణంలో రెండు సెంట్లు నివేశన స్థలాలు ఇవ్వాలన్నారు. ఇంటినిర్మాణం కోసం రూ.5లక్షలు మంజూరు చేయాలని కోరారు. ఎన్నో ఏళ్ళ నుంచి పేద ప్రజలు ఇంటి వసతి



లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొంతమంది అద్దె ఇళ్ళల్లో ఉంటే మరికొంతమంది రోడ్డు మార్జిన్లలో పూరిగుడిసెల్లో నివాసం ఉంటున్నారన్నారు. ఇళ్ళు లేని పేదలకు సిపిఐ ఆధ్వర్యంలో అర్జీలు వ్రాసే కార్యక్రమానికి ఆదివారం శ్రీకారంచుట్టారు. పేదలు నివాసం ఉంటే ప్రాంతాలకు వెళ్ళి, వారి బాధలను తెలుసుకొని ఇంటి నివేశన స్థలాల కోసం అర్జీలు వ్రాస్తున్నట్లు ఆరేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ శ్రీనివాస్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు హనీఫ్ తదితరులున్నారు.

## మణిపాల్ సిగ్నా నుండి సర్వఃసంపూర్ణ ఆరోగ్య భీమా పథకం

**విజయవాడ, నవంబర్ 17, ప్రభాతవార్త :** మణిపాల్ సిగ్నా నుండి సర్వఃసంపూర్ణ ఆరోగ్య భీమా పథకం విడుదల చేసినట్లు మణిపాల్ సిగ్నా హెల్త్ ఇన్సూరెన్సు ఎండి సిఇఓ ప్రసూన్ సిక్దర్ ప్రకటించారు. పూర్తి ఆరోగ్యబీమా అందించే ఈ పథకం విస్తృత కస్టమర్ విభాగాలకు సరసమైన, సమగ్రమైన ఆరోగ్య కవరేజిని అందిస్తుందన్నారు. భారత్‌లో బీమాపాలసీ లేనివారికి, సరైన కవరేజి లేని వ్యక్తులపై ఈ పథకం ప్రత్యేక దృష్టిసారిస్తున్నామన్నారు.

## తనని తానుగా తెలుసుకోవటమే ముఖ్య జ్ఞానము : కాళిదాసు

**యడ్లపాడు, నవంబర్ 17 : ప్రభాతవార్త :** తనకు తాను తెలుసు కోవటమే ముఖ్య మైన జా ్ఞనమని వేమన చెప్పిన విధంగా రవీంద్రనాథ్‌ఠాగూర్, గురజాడ అప్పారావు, కందుకూరి వీరేశలింగం పంతులు,



రాజారామోహన రాయ్, డాక్టర్ అరుద్ర, విశ్వనాథసత్యనారాయణ, త్రిపురనేని రామస్వామి చౌదరి, అచార్య అత్రేయ రచనలు కవిపద్యాలే కాకుండా కళారంగంలో ఎంఎస్ హుస్సేన్, ఎంఎస్ సుబ్బలక్ష్మీ ఎందరో చిత్రకారులు, కళాకారులు, కవులు, సంగీత విద్యాంసులు మొదలగు వాని గురించి చదివి తెలుసుకోవటంతోనే విజ్ఞాన విషయాలు బాగా పనిచేస్తాయని సీపీఎమ్ నాయకులు నూతలపాటి కాళిదాసు విద్యార్థులకు తెలిపారు. యడ్లపాడు శాఖ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ 57వ వారోత్సవాలలో అయన పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ప్రసన్న, ముత్తవరపు సాంబయ్య, ఎమ్ మల్లిఖార్జునరావు, గోనుగుంట్ల శివరామకృష్ణ, యామర్తి కోటేశ్వరరావు, గ్రంథాలయాధికారిణి సిహెచ్ అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే పుస్తక పఠనం తప్పనిసరి

**బాపట్ల, నవంబర్17,ప్రభాతవార్త:** జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే పుస్తక పఠనం తప్పనిసరని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ అన్నారు.



ఆదివారం బాపట్ల శాఖ గ్రంథాలయం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ అధికారి అంగలకుదురు శివాజీ గణేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు పరుగుపందెం,క్యారమ్స్ పోటీలు,కవి సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలి అంటే పుస్తక పఠనం అనేద తప్పనిసరిఅని తద్వారా మోరల్ వాల్యూస్ తెలుసుకొని పెద్దల పట్ల గౌరవంతో మెలుగుతారని జీవితంలో మంచి మంచి ఉద్యోగాలు సంపాదించి ఎదగటానికి గ్రంధాలయాలు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు.కావున ప్రతి ఒక్కరూ ఖాళీ సమయంలో గ్రంధాలయానిక వచ్చి గ్రంధాలయంలో ఉన్న పుస్తకాలను చదువుకోవాలని మరియు గ్రంధాలయంలో సభ్యులుగా చేరవలెనని తెలిపారు.ఈ కార్యక్రమంలో కవులు డాక్టర్ శ్రీనివాసరావు,కె శ్రీరామచంద్రమూర్తి రెడ్డి,మల్లికార్జున పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరావు స్మార్ట్‌ఫోన్‌ల వలన విద్యార్థినివిద్యార్థులు జ్ఞాపక శక్తిని కోల్పోతున్నారని కావున పుస్తక పఠనన వల్ల వారు మేదస్సు మెరుగుపడుతుందని ఫోన్లకు బానిసవ్వకుండా పుస్తక పఠనం అలవర్చుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. అనంతరం జిల్లా గ్రందాలయ సంస్థ కార్యదర్శి కవులను శాలువాలతో సత్కరించి వారికీ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దలు,విద్యార్థిని విద్యార్థులు,గ్రంధాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయంలో కవి సమ్మేళన పోటీలు

**కర్లపాలెం,నవంబర్17,ప్రభాతవార్త:** కర్లపాలెం శాఖ గ్రంధాలయంలో 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజున ఆదివారం గ్రంధాలయంలో కవి సమ్మేళనం మరియు బాల బాలికలకు ఆటల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో



గ్రంధాలయ పాఠకులు పాల్గొన్నారు.విద్యార్థులకు పలు వ్యాసరచన పోటీలు మ్యూజికల్ ఛైర్ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారిని టివి రమణమ్మ పాల్గొన్నారు.

## దాతల సహకారంతో ప్రసాదం పంపిణీ

**బాపట్ల,నవంబర్17,ప్రభాతవార్త:** కర్లపాలెం శ్రీపెద్దింటమ్మ తల్లి దేవస్థానంలో కమిటీ ఆధ్వర్యంలో దాత సహకారంతో ఆదివారం నుంచి భక్తులకు ఉదయం ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు కమిటీ వారు తెలియజేశారు.



ఈ ప్రసాదం పంపిణీని తునుగుంట్ల రామ్మోహనరావు దంపతులు ప్రసాదం పంపిణీ చేసి ప్రారంభించారు.ప్రస్తుతం ఆదివారం మాత్రమే ప్రసాదం పంపిణీ కార్యక్రమం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

## ఐకమత్యంతోనే రిజర్వేషన్ ఫలాలు సాధ్యం

### -స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ గుంటూరు జిల్లా అధ్యక్షులు మక్కెన ప్రభాకర్ మాదిగ

**గుంటూరు విద్య,నవంబర్ 17,ప్రభాతవార్త :** ఐకమత్యంతోనే రిజర్వేషన్ ఫలాలు సాధ్యం అని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.గుంటూరు పట్టణ కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఏసుబాబు మాదిగ మాట్లాడారు.30ఏళ్ళ సుదీర్ఘ మాదిగల పోరాటం ఫలితంగా సుప్రీంకోర్టు తీర్పుపరంగా రిజర్వేషన్ ఫలాలని ఎబిసిడి వర్గీకరణ చేసి జనాభా దామాషా ప్రకారం రావలసిన రిజర్వేషన్ ఫలాలలను అందించడానికి "రాజీవ్ రంజన్ మిశ్రా"కమిటి ఏర్పాటు పట్ల ప్రభుత్వానికి మాదిగ ఉప కులాల ప్రజలందరూ రుణపడి ఉంటారని స వ్రార్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ గుంటూరు జిల్లా ప్రెసిడెంట్ "మక్కెన ప్రభాకర్" ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.వర్గీకరణ జరిగేంతవరకు ఏకాభిప్రాయంతో,ఐకమత్యంతో ఉండాలని పిలుపునిచ్చారు.గుంటూరు నగర అధ్యక్షునిగా "సుబ్బయ్య మాదిగ" ని,గుంటూరు నగర ఉపాధ్యక్షులుగా "గూడూరు విజయ్"ని,గుంటూరు వన్‌టౌన్ అధ్యక్షులుగా "బల్లారపు శ్యామ్" గుంటూరు వన్ టౌన్ ఉపాధ్యక్షులుగా "ఆరిముల్లా చెంచు" , గుంటూరు టూటౌన్ అధ్యక్షులుగా "సురేష్ మాదిగ" ని,గుంటూరు జిల్లా అధ్యక్షుడు మక్కెన ప్రభాకర్ మాదిగ నియమించి వారికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన

**గుంటూరు క్రైమ్,నవంబర్ 17,ప్రభాతవార్త :** స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో కిమ్స్ శిఖర హాస్పటల్స్ ఇంటర్వేన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ శ్రీదేవి అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యక్రమంలో దగ్గు,ఆయాసం,ఉబ్బసం,పిల్లికూతలు,క్షయ నెమ్ము,తదితర వారసత్వంగా వచ్చే ఊపిరితిత్తుల ఇబ్బందులు,ఊపిరితిత్తుల క్యాన్సర్ వాటి లక్షణాలు అవి రాకుండా చూసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.అలాగే కిమ్స్ శిఖర హాస్పటల్లో అడ్వాన్స్‌డ్ పల్మనరీ ఇంట్రవెన్షన్‌పై వైద్యబృందం వివరించారు.

## నీలంపాటి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**నూజెండ్ల,నవంబర్17,ప్రభాతవార్త:** మండలంలోని రవ్వారం గ్రామంలో వేంచేసి ఉన్న నీలంపాటి అమ్మవారి ఆలయంలో కార్తీక మాసం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు వేకువజాము నుంచి పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నారా రామ్మూర్తినాయుడు మృతికి తెదేపా నాయకులు ఘన నివాళి

**వినుకొండ,నవంబర్17,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోదరులు నారా రామ్మూర్తి



నాయుడు మృతికి వినుకొండ తెదేపా నాయకులు పార్టీ కారా ్యలయంలో సంతాపం వ్యక్తం చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెదేపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా రాజకీయాల్లో నారా రామ్మూర్తినాయుడు ఎంతో క్రియాశీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు డిఎల్‌డిఏ ఛైర్మన్ లగడపాటి వెంకట్రావు, పెమ్మసాని నాగేశ్వరరావు, ఆళ్ళ మన్నయ ్య, శివశక్తి ఫౌండేషన్ మేనేజర్ జీ.వీ రమణారావు, పువ్వాడ కృష్ణ, గురునాథం, సుబ్బారావు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చోరీలకు పాల్పడిన వ్యక్తుల అరెస్టు

**నూజెండ్ల,నవంబర్17,ప్రభాతవార్త:** పలు ప్రాంతాల్లో ద్విచక్రవాహనాల దొంగతనానికి పాల్పడిన మండలంలోని ఐనవోలు గ్రామానికి చెందిన పలువురు యువకులను ఐనవోలు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి పది ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్సై బి. కృష్ణారావు తెలిపారు.



## గ్రంథాలయంలో కవి సమ్మేళనం

**గురజాల, నవంబరు 17 ప్రభాతవార్త:** పట్టణంలోని గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం గ్రంథాలయ అధికారిణి హిమభార్గవి ఆధ్వర్యాన కవి సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కవి సుకూర్ హాజరై విద్యార్థులకు కవుల గురించి, వారు పాడిన పాటలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాఠశాల హెచ్ఎం అమర్, అక్షర స్కూల్, సుభాని స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**నకరికల్లు, నవంబర్ 17 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నకరికల్లులోని శాఖా గ్రంథాలయంలో ఆదివారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించారు. గ్రంథాలయ అధికారి కేసరి రమణారెడ్డి అధ్యక్షత వహించారు. కవి సమ్మేళనం నిర్వహించారు. తెలుగు పండిట్ కె.శివకుమారి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎం.వర్ధనమ్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలకు కవితలు చదివి వినిపించారు. అదే విధంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. గ్రంథాలయాల ప్రయోజనాలను తెలియజేశారు. పోటీలలో విజేతలైన వారికి వారోత్సవాల ముగింపు రోజైన 20వతేదీన బహుమతుల ప్రధానోత్సవం జరుగుతుందని రమణారెడ్డి తెలియజేశారు.

## విద్యార్థిని మృతిపై నివేదిక అందించాలని బాలల హక్కుల కమిషన్ సభ్యుల ఆదేశం

**నరసరావుపేట క్రైం, నవంబర్ 17 ప్రభాతవార్త :** నరసరావుపేట పట్టణంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో రెండు రోజుల క్రితం బలవన్మరణానికి పాల్పడిన ఇంటర్ విద్యార్థిని అనూష మృతిపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి నివేదిక అందించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి ఆదేశాలిచ్చారు. పోలీస్, విద్యాశాఖ అధికారులు సమగ్ర దర్యాప్తు జరపాలన్నారు. జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని తెలిపారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆదేశాలను కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి ఇచ్చారు.

## మెరుగైన సమాజం కోసం కృషి


నరసరావుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త : మెరుగైన సమాజం కోసం కమ్మ సామాజికవర్గం కృషి చేస్తుందని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, సినీ నిర్మాత కంఠమనేని రవిశంకర్ అన్నారు.



పల్నాడు రోడ్డులోని కమ్మ హాస్టల్‌లో ఆదివారం కార్తీక వన సమారాధనను పెద్దలు నాగోతు శౌరయ్య, నల్లపాటి రాము, నలబోతు వెంకట్రావు, వేములపల్లి వెంకటనరసయ్య, వాసిరెడ్డి రవి, యువ నాయకులు డాక్టర్ కోడెల శివరామకృష్ణ, డాక్టర్ కడియాల లలిత్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ప్రత్యేక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మాజీ సిఎం ఎన్టీఆర్, మాజీ సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలను వివరించారు. సాగునీటి ప్రాజెక్ట్‌ల కోసం వందల ఎకరాలను దానం చేసిన ఘనత కమ్మ సామాజికవర్గ పెద్దలకు దక్కుతుందని గుర్తు చేశారు.

## మహారాణా ప్రతాప్‌సింగ్ విగ్రహావిష్కరణ

**నరసరావుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త :** వనభోజన కార్యక్రమాలతో ఐక్యత, స్నేహభావం పెంపొందుతాయని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఆదివారం కోటప్పకొండ వద్ద మహారాణా ప్రతాప్‌సింగ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. హాజరైనవారిని ఉద్దేశించి ఎమ్మెల్యే అరవింద్‌బాబు మాట్లాడారు. ప్రతాప్‌సింగ్ ఒక వ్యక్తి కాదని ఒక శక్తి అని తెలిపారు. పల్నాడు జిల్లాలో ఆయన విగ్రహావిష్కరణ యువతకు ప్రేరణ అన్నారు. భారతీయ క్షత్రియ మహాసభ మహిళా వైస్ ప్రెసిడెంట్ పండరీబాయి మాట్లాడుతూ ప్రతాప్‌సింగ్ విగ్రహాన్ని కార్తీకమాసంలో ప్రారంభించుకోవడం



సంతోషమన్నారు. బొందిలి అన్నదాన సత్రంలో నిర్వహించిన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో సభ్యులు హాజరు కావడం సంతోషమని వక్తలు తెలియజేశారు.

## అల్పిన్‌లిబే నుండి డ్యూయల్ లేయర్ జెల్లీ

**విజయవాడ, నవంబర్ 16, ప్రభాతవార్త :** అల్పిన్ లిబే జస్ట్ జెల్లీ, భారతదేశపు మొదటి హృదయాకారపు డ్యూయల్ లేయర్ జెల్లీని పరిచయం చేస్తున్నట్లు అల్పిన్ లిబే జస్ట్ జెల్లి పర్ఫెట్టి వాన్ మెల్లి సంస్థ ప్రతినిథులు ప్రకటించారు. కేవలం రు.2లకే లభించే ఈ జెల్లీ మృదువైన ఫోమీపొర, జెల్లిపొరతో రుచికరమైన స్ట్రాబెర్రీ రుచి, వినూత్నమైన డ్యూయల్ లేయర్ ఆకృతితో మృదువుగా నమిలే అనుభవాన్నిస్తుందన్నారు.

## రెడ్డి అనేది ఒక కులం కాదు గుణం : మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త :** రెడ్డి అనేది ఒక కులం కాదని గుణం అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. యోగి వేమారెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో వినుకొండ




పట్టణంలోని రెడ్ల సత్రంలో 10వ రెడ్డి కార్తీక వన సమారాధన ఆదివారం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పట్టణంలో కమ్యూనిటీహాల్ నిర్మించుకోవడం సంతోషమన్నారు. యోగి వేమారెడ్డి సేవాసమితి పేద కుటుంబాలకు రూ.12 లక్షల స్కాలర్‌షిప్ రూపంలో చదువుల కోసం ఇవ్వడం సంతోషమన్నారు. ప్రతి ఊరిలో రెడ్లు మర్రిచెట్టులాగా నిలిస్తే అనేక కులాలు, మతాలు, కుటుంబాలు మనల్ని నమ్ముకొని నడుస్తాయని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

## పట్టభద్రుల సమస్యలు పరిష్కరిస్తా

### -స్వతంత్ర అభ్యర్థి లగడపాటి వేణుగోపాల్

**పొన్నూరు, నవంబర్ 17,ప్రభాతవార్త:** పట్టభద్రుల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని కృష్ణా, గుంటూరు ట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసే లగడపాటి వేణుగోపాల్ అన్నారు. మార్చిలో జరిగే ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే తాను అనేక ప్రాంతాల్లో



పర్యటించానన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు తదితర వర్గాలకు సంబంధించిన వారి సమస్యలు వినడం జరిగిందన్నారు. తాను ఎక్కడికి వెళ్ళినా సాదరంగా ఆహ్వానించారన్నారు. తన పర్యటన సంతృప్తిని ఇచ్చిందన్నారు. తన 50రోజుల పర్యటనలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు యాప్‌లతో చాలా ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారన్నారు. పిల్లలకు చదువు చెప్పడం కంటే ఇతర పనులు ఎక్కువయ్యాయన్నారు. ఇతర పనుల వల్ల విద్యార్థుల విద్యావ్యాసంగంపై దృష్టిపెట్టలేకపోతున్నట్లు చెప్పారు. సిలబస్‌లు కూడా పూర్తి కావడం లేదని తెలిపారు. ఇకపోతే పిఎఫ్ రుణాలు తీసుకొనేందుకు నెలల తరబడి ఎదురు చూడాల్సి వస్తుందన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, ఉపాధ్యాయులు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారన్నారు. తనను గెలిపిస్తే పట్టభద్రులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు.

## పేద ప్రజలకు సేవలందించడమే రోటరీ ధ్యేయం

### -రోటరీక్లబ్ అధ్యక్షుడు డాక్టర్ రవి రాకేష్ దేవ్

**పొన్నూరు, నవంబర్ 17,ప్రభాతవార్త:** పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని, అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని రోటరీక్లబ్ అధ్యక్షుడు డాక్టర్ జె.రవి రాకేష్ దేవ్ సూచించారు. స్థానిక నేతాజీనగర్‌లోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాలులో ఆదివారం ఉచిత నరాల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవిరాకేష్‌దేవ్ మాట్లాడుతూ ఎక్కుమంది ప్రజలు నరాల వ్యాధితో బాధపడుతున్నారని, వారిని దృష్టిలో ఉంచుకొని హైదరాబాదుకు చెందిన ఏషియన్ వాస్కులర్ వైద్యశాల సౌజన్యంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ ఉచిత వైద్య




శిబిరంలో 140మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. 39మంది ఈ నరాల వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. అర్హులైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా రూ.2లక్షలతో ఉచితంగా ఆపరేషన్ చేస్తామన్నారు. ప్రయాణ, భోజన, వసతి కూడా వైద్యశాలవారే భరిస్తారని చెప్పారు. రోటరీక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్యశిబిరంలో ఆరోగ్యశ్రీ లేని వారికి 50శాతం రాయితీతో ఆపరేషన్లు చేసేందుకు వైద్యశాల యాజమాన్యం అంగీకరించిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వీస్ ప్రాజెక్టు డైరెక్టర్ రామారావు, రోటరీక్లబ్ సభ్యులు నన్నపనేని బాలకృష్ణ, నారాయణం మేఘనాథ్, రాధాకృష్ణ, రవీంద్రనాథ్, యాసం వీరయ్య, తోట భానుప్రసాద్, కొత్తమాసు రామకృష్ణ, వెలగా వెంకటేశ్వర్లు, కారుమూరి శ్రీనివాస్, రాజేంద్రచౌదరి, వైద్యులు డాక్టర్ భార్గవ్, డాక్టర్ సాయి వైద్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమీషన్ ను రద్దు చేయాలి

**గుంటూరు విద్య,నవంబర్ 17,ప్రభాతవార్త :** వర్గీ ్గకరణ చేస్తే ఎన్డీయే ప్రభుత్వానికి ఇదే చివరి ప్రభుత్వం అని దళిత బహుజన పార్టీ దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జాతీయ చైర్మన్ వడ్లమూరి కృష్ణ స్వరూప్ ప్రకటించారు.మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రప్రభుత్వానికి లేదని...భారత పార్లమెంట్‌కు మాత్రమే అధికారం ఉంటుందన్నారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 341, 342 ప్రకారం వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు.దళితులను చీల్చి అణచివేయడానికి ప్రభుత్వం కుట్రలకు పాల్పడిందన్నారు.వర్గీకరణ క్రిమిలేయర్‌కు వ్యతిరేకంగా డిసెంబర్ 19న చలో అమరావతి కార్యక్రమం విజయవంతం చేయాలని దళిత జాతులకు పిలుపునిచ్చారు.ఈ సందర ్భంగా చలో అమరావతి కరపత్రం మీడియాసమావేశంలో ఆవిష్కరించారు.కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మడి మహాలక్ష్మీ,పార్టీజిల్లా అధ్యక్షులు కొలకూరి నాగార్జున,మాలమహానాడు ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు పంతగాని సురేష్,పార్టీ ఎన్టీఆర్ జిల్లా మీడియా కన్వీనర్ ఎస్.ఆంజనేయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక ఆవిష్కరణ

**గుంటూరు కల్చరల్,నవంబర్ 17,ప్రభాతవార్త :** స్థానిక లక్ష్మీపురంలోని శ్రీత్యాగరాజస్వామి కళావేదికపై అజోవిభో కందాళం ఫౌండేషన్, సంస్కృతి సంగీత నృత్య, నాటక,సాహిత్య సంస్థ సంయుక్తా ధ్వర్యంలో నందిరాజు చలపతిరావు రచించిన స్త్రీల పాటలు పుస్తకావిష్కరణ సభ జరిగింది.సభకు ప్రముఖ రంగస్థల సినీ నటుడు రచయిత దర ్శకుడు వైఎస్ కృష్ణే ్ణశ్వరరావు అధ్యక్షత



వహించారు.ముఖ్యఅతిధిగా పాల్గొన్న ప్రముఖ సంగీత విద్వాంసురాలు వేమూరి రామలక్ష్మీ గ్రంధాన్ని ఆవిష్కరించారు.విశిష్ట అతిధిగా ఆకాశవాణి విశ్రాంత సంచాలకురాలు ముంజులూరి కృష్ణకుమారి గ్రంధ పరిచయం చేశారు.సభలో ద్రవిడ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తోట వెంకటస్వామి, అజోవిభో కందాళం ఫౌండేషన్ ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ, సంస్కృతి నిర్వాహకులు సర్రాజు బాలచందర్ తదితరులు పాల్గొని రచయిత నందిరాజు చలపతిరావును ఘనంగా సత్కరించారు.

## శారదాంబ జ్యూయలర్స్‌లో డైమండ్ అండ్ గోల్డ్ జ్యూయలరీ ప్రదర్శన

**నరసరావుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త :** పట్టణంలోని శారదాంబ జ్యూయలర్స్‌లో ఈ నెల 18 నుండి 22 వరకు కిస్నా డైమండ్ అండ్ గోల్డ్ జ్యూయలరీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా ఆదివారం తెలిపారు. తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా నాణ్యమైన బంగారు ఆభరణాలు, వజ్రాల విక్రయంలో పల్నాడులోనే ప్రథమస్థానంలో ఉన్న తమ జ్యూయలరీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. దేశంలోనే 29 రాష్ట్రాలలో 3500లకు పైగా రిటైల్ స్టోర్స్‌తో బంగారు వజ్రాభరణాల విక్రయాలలో ప్రజల ఆదరాభిమానాలను కిస్నా సంస్థ పొందిందన్నారు. ఎక్స్‌పోలో కొనుగోలు చేసిన వారికి ఆకర్షణీయమైన బహుమతులను, విలువైన కారును లక్కీ డ్రాలో బహుమతిగా అందిస్తామని నాగసరపు సుబ్బరాయగుప్తా తెలియజేశారు.

## శాఖా గ్రంథాలయంలో కవి సమ్మేళనం

**నరసరావుపేట టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త :** పల్నాడురోడ్డులోని శాఖా గ్రంథాలయంలో ఆదివారం కవి సమ్మేళనం నిర్వహించారు. గ్రంథాలయ అధికారిణి యడ్లపాటి రాధ పర్యవేక్షణలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కొనసాగాయి. ప్రముఖులు రత్నాకరం రాము, పి.వి.ఎస్.ఆర్.ప్రసాదరావు, ఈపూరి వెంకటరెడ్డి, కాసులనాటి నాగరాజుశర్మ, జన్నాభట్ల లక్ష్మీనారాయణ తదితరులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వారి సందేశాలు, కవితలు వినిపించారు. యడ్లపాటి రాధ మాట్లాడుతూ సోమవారం 6,7 తరగతుల విద్యార్థులకు పద్యాల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

## ఆర్యవైశ్యుల సేవలు సమాజంలో ఆదర్శనీయం : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త :** సమాజానికి ఆర్యవైశ్య సామాజికవర్గ సేవలు ఆదర్శనీయమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. పట్టణంలో ఆర్యవైశ్య సామాజికవర్గం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వనసమారాధన జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య పెద్దలు ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది సాంప్ర దాయంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం సంతోష



మన్నారు. అన్ని రంగాలలో ఆర్యవైశ్యులు రాణించడంతో పాటు తమవంతుగా వారు సేవా కార ్యక్రమాలను నిర్వహిస్తారన్నారు. వారు లేని సమాజాన్ని ఊహించుకోవడం కష్టమని వారికి అండగా నిలుస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా, అత్తులూరి సుబ్బారావు, ఐనవోలు సాంబశివరావు, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**నకరికల్లు, నవంబర్ 17 ప్రభాతవార్త :** మండలంలోని చేజర్ల గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ




ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రూ.100లు సభ్యత్వం తీసుకొని రూ.5 లక్షల వరకు ప్రమాద బీమాతో పాటు కుటుంబసభ్యులకు విద్య, ఉద్యోగ, వైద్య సహాయం అందుతుందన్నారు. దేశంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన ఘనత, చరిత్ర తెలుగుదేశంపార్టీది అని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంరెడ్డి విద్యాసంస్థల ఛైర్మన్ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి, వివిధ హోదాలలో ఉన్న జిల్లా, నియోజకవర్గ, పట్టణ నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## నారా రామ్మూర్తినాయుడుకు ఎమ్మెల్యే కన్నా నివాళి

**సత్తెనపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోదరుడు నారా రామ్మూర్తినాయుడు చిత్రపటానికి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు. ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ చంద్రగిరి మాజీ శాసనసభ్యులు రామ్మూర్తినాయుడు మృతి



విచారకరమన్నారు. ఆయన కొన్ని రోజులుగా ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వారి కుటుంబం ఆదర్శనీయమని తెలిపారు. ఎమ్మెల్యేగా ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వివరించారు.

## జనసేన నేత బొర్రా వెంకట అప్పారావుకు సత్కారం

**సత్తెనపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త :** జనసేన నేత బొర్రా వెంకట అప్పారావుకు ఆదివారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



సత్కారం చేశారు. కమ్మ సేవాసమితి కార్తీక వనసమారాధన కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త బొర్రా వెంకటఅప్పారావును ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సత్కరించారు. కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నా:** స్థానిక రఘురామ్‌నగర్‌లో పల్నాడు పశుగ్రాస పెంపకందారుల, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం లిమిటెడ్ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వివిధ హోదాలలో ఉన్న జిల్లా, నియోజకవర్గ, పట్టణ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అమరావతి గ్రంథాలయంలో వారోత్సవాలు

**అమరావతి, నవంబర్ 17 ప్రభాతవార్త :** అమరావతి శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్యాన్స్, చదవడం, వివిధ అంశాలపై కథ, రూపాల పోటీలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టి.బ్రహ్మయ్య



కుటుంబసభ్యులు తనూజ పాల్గొన్నారు. వివిధ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు, విద్యార్థులకు గ్రంథాలయ అధికారి ఎం.వెంకాయమ్మ అభినందనలు తెలిపారు.

## వెలుగు సమాఖ్య ప్రెసిడెంట్‌గా నాగలక్ష్మి నియామకం

**అమరావతి, నవంబర్ 17 ప్రభాతవార్త :** అమరావతి మండల వెలుగు సమాఖ్య కార్యాలయంలో ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. సమాఖ్య ప్రెసిడెంట్‌గా చిలకల నాగలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఏపిఎం కృష్ణప్రియ తెలిపారు. సెక్రటరీగా ఎస్.మరియమ్మ, కోశాధికారిగా భాగ్యలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్‌గా పి.శివకుమారి, జాయింట్ సెక్రటరీగా భూక్యా బాలమ్మ ఎంపికయ్యారు. నూతనంగా నియమితులైన వారిని డ్వాక్రా గ్రూపు సభ్యులు అభినందించారు.

## కార్తీక వనసమారాధనలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో జరిగిన కార్తీక వనసమారాధనలలో ఆదివారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆయా సామాజికవర్గాల క్యాలెండర్ల ను ఆవిష్కరించారు.అలాగే అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కమ్మ సేవాసమితి



కార్తీక వన సమారాధన ఏర్పాటు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇటువంటి కార్యక్రమాలు ఐక్యతకు దోహదపడతాయన్నారు. సమాజ సేవలోనూ కమ్మ సామాజికవర్గం పెద్దలు ముందుంటారని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వివిధ హోదాలలో ఉన్న జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు ఉన్నారు.

## గోవాడలో ఘనంగా కాపు కార్తీక వనసమారాధన

**అమృతలూరు, నవంబర్ 17, ప్రభాత వార్త:** కాపులు అన్ని రంగాల్లో ఎదగాలని కాపు నాయకులు, జంపని షుగర్ ఫ్యాక్టరీ మాజీ ఛైర్మన్ దాది సూరయ్య పిలుపునిచ్చారు. గోవాడ శ్రీ బాలకోటేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో ఆదివారం గోవాడ కాపుల 2వ కార్తీక వనసమారాధన మహోత్సవము శ్రీకృష్ణ దేవరాయ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గోవాడ గ్రామ కాపులు,పలువురు ప్రముఖులు ఆలయ ప్రాంగణం చల్లాని వాతావరణంలో ఉసిరి చెట్టుకింద బోజనం చేశారు. అంతకు ముందు జరిగిన సభలో దాది సూరయ్య మాట్లాడుతూ కాపు యువత రాజకీయాల గురించి రెచ్చగొట్టే వాళ్ళ వెనుక వెళ్లవద్దని హితవుపలికారు. మనకు మననాయ కుడు పనవ్‌కళ్యాణ్ అండగా ఉంటారని తెలిపారు. మనం ఓట్లకు అమ్ముపోయే వాళ్ళంకాదని, మనలను అవమానిస్తే సహించమని, మనలను మనం



కాపాడుకుండామని, మన వెనుక జాన్సీలక్ష్మీబాయి లాంటి ఆడవాళ్లు ఉన్నారని చెప్పారు. కాపులు ఎవరి వైపు ఉంటే వాళ్ళదే విజయమని తెలిపారు. జనసేన పార్టీ అధికార ప్రతినిధి, అడ్వకేట్ కన్నా రజనీ మాట్లాడుతూ వంగవీటి మోహన్‌రంగ తరువాత ప్రభుత్వాన్ని, ప్రజల భవిష్యత్‌ను కాపాడానికి మన అన్న మరో రంగా పవన్‌కళ్యాణ్ వచ్చారని ఆనందం వ్యక్తంచేశారు.అనంతరం కాపు నాయకులు దాది సూరయ్య,కన్నా రజనీ, కర్ణా మురళీకృష్ణ,డా.కమ్మెల హరీష్, దాసరి రాము, బండారు హుస్సేన్, మాజీ ఎమ్మెల్యే కిలారు రోశయ్య, ప్రిదర్శిని విద్యాసంస్థల వ్యవస్థాపకులు చందు రామారావు, విజయలక్షి లను శ్రీ కృష్ణదేవరాయ సేవాసమితి సభ్యులు, యువత ఘనంగా సన్మానించారు

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి: ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**దుర్గి, నవంబరు 17 ప్రభాతవార్త:** రైతులు పత్తి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. అడిగొప్పల గ్రామం వద్ద శ్రీలక్ష్మీ



నరసింహ జిన్నింగ్ మిల్లులో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పత్తి పంటను సీసీఐ కేంద్రంలో మద్ధతు ధరకు అమ్ముకోవాలని తెలిపారు. ఆయన వెంట తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామ్మూర్తినాయుడు మృతి బాధాకరం: ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**కారంపూడి, నవంబరు 17 ప్రభాతవార్త:** సొంత ప్రయోజనాల కంటే కార్యకర్తల సంక్షేమం, పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన వ్యక్తి నారా రామ్మూర్తినాయుడు అని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం కారంపూడి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజకీయాల్లో స్వల్ప



వ్యవధిలోనే రామ్మూర్తి నాయుడు ప్రత్యేకతను చాటుకున్నారని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో పంగులూరి అంజయ్య, బాలునాయక్, పంగులూరి పుల్లయ్య, చప్పిడి రాముడు, రాముడు, పూర్ణయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మాచర్లలో రెండు ద్విచక్రవాహనాలు దగ్ధం

**మాచర్ల, నవంబరు 17 ప్రభాతవార్త:** ఇంటిముందు నిలిపిన రెండు ద్విచక్రవాహనాలను గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేసిన ఘటనలు మాచర్ల పట్టణంలో చోటు చేసుకున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... స్థానిక వినాయకుని గుట్ట కాలనీలో అక్షరభారతి విలేకరి పోలేపల్లి ఆనంద్ ఇంటి ముందు పార్క్ చేసిన బైకును శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. గమనించిన యజమాని నీళ్లుపోసి మంటలను ఆపాడు. అదేప్రాంతంలో లక్ష్మయ్యకు చెందిన బైక్‌ను కూడా గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేసినట్లు పోలీసులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు మాచర్ల పట్టణ ఎస్సై సంధ్యారాణి ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## వైభవోపేతం శివపార్వతుల కళ్యాణం


**గురజాల, నవంబరు 17 ప్రభాతవార్త:** కార్తీక మాసంను పురస్కరించుకొని పట్టణంలోని సుంకరగుంట వద్ద వేంచేసియున్న శ్రీఅమ రలింగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం శివ పార్వతుల కళ్యాణం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. హిందువులకు కార్తీకమాసం పరమ పవిత్రం కావడంతో శైవాలయాలు భక్తుల రాకతో కిక్కిరిసిపోతున్నాయి. శివనామస్మరణతో



ఆలయాలు పులకించుపోతున్నాయి. పలు సామాజిక వర్గాల సంఘీయులు వన భోజనాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పులుకూరి కాంతారావు, మాజీ సర్పంచ్‌లు గడిపూడి చెన్నయ్య, యేచూరి శ్రీనివాసరావు, శివనాగు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా సత్యనారాయణ స్వామి వ్రత పూజలు

**మాచర్ల, నవంబరు 17 ప్రభాతవార్త:** కార్తీక మాసం సందర్భంగా ఆదివారం మాచర్ల



పట్టణంలోని పలు దేవాలయాల్లో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఆలయ అర్చకులు కొండవీటి రాఘవాచార్యులు ఆధ్వర్యంలో, ఇష్టకామేశ్వరి వీరభద్రస్వామి దేవాలయంలో బత్తినపాటి భరణి ఆధ్వర్యంలో సత్యనారాయణస్వామి విశిష్టతను కథల రూపంలో భక్తులకు వివరించారు. ఈ పూజా కార్యక్రమాలను తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. అనంతరం భక్తులకు కార్తీక కార్తీక సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవీ అమ్మవారి దేవాలయ అధ్యక్షులు భవనాసి వెంకటేశ్వర్లు, కార్యదర్శి మాశెట్టి సైదారావు, కోశాధికారి సన్నిధి హనుమంతరావు, వీరభద్రస్వామి అభివృద్ధి కమిటీ సభ్యులు గంగిశెట్టి రాధాకృష్ణమూర్తి, ఓబులశెట్టి హనుమంతరావు, పందిరి బాలగురవయ్య, ఒరుగంటి చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## కుడి కాలువలో పడి ఇంజినీరింగ్ విద్యార్థి గల్లంతు


**మాచర్ల, నవంబరు 17 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణ శివారలోని కుడి కాలువలో ఇంజినీరింగ్ విద్యార్థి గల్లంతైన ఘటన ఆదివారం సాయంత్రం జరిగింది. మాచర్ల మండల పరిధిలోని న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న మౌనేష్ కుడి కాలువలో స్నానం చేసేందుకు మరో ఇద్దరు స్నేహితులతో కలిసి వెళ్లాడు. కుడి కాలువలో నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో మౌనేష్ నీటి ఉధృతికి కొట్టుకొనిపోయాడని స్నేహితులు తెలిపారు. గల్లంతైన విద్యార్థి ఏలూరుకు చెందినవాడు. మాచర్లలో ఉంటూ కళాశాలకు వస్తాడని అధ్యాపకులు తెలిపారు. యువకుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.



విద్యార్థి మౌనేష్
(ఫైల్ ఫోటో)

## గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు

**మాచర్ల, నవంబరు 17 ప్రభాతవార్త:** గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మాచర్ల పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో ఆదివారం వ్యాసరచన పోటీలు గ్రంథాలయ అధికారి ఫణిభూషణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పుల్లారావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు, హెచ్‌ఎం కిరీటిరెడ్డి హాజరయ్యారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల సందర్భంగా ఈ పోటీలు నిర్వహించినట్లు ఫణిభూషణరావు తెలిపారు. ఈ పోటీలో పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నా రు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు.



# మనుగడ కోల్పోతున్న ఫ్యామిలీ డాక్టర్ వైద్యసేవలు

**- రోజుకో గ్రామం ఇంటింటికి వైద్యం ఎక్కడ ...? - 104 వాహనం ద్వారా అందించే ఉచిత వైద్యసేవలు అంతంత మాత్రమే - ఫ్యామిలీ వైద్యసేవలకు గైర్హాజరవుతున్న డాక్టర్లు**

**పెదకూరపాడు, నవంబర్ 17 ప్రభాతవార్త :** పేద ప్రజలకు సకాలంలో వైద్యసేవలు అందించాలనే దృక్పధంతో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ డాక్టర్ వైద్యసేవలు గ్రామాల్లో మచ్చుకైనా కానరావడం లేదని ప్రజలు అంటున్నారు.14 సంచార వాహనం ద్వారా మండలంలో రోజుకో గ్రామానికి వెళ్ళి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించాలి. ఒక డాక్టర్, ఒక సిహెచ్ఓ ఒక ఏఎన్ఎం, ఒక కంప్యూటర్ ఆపరేటర్, ఒక డ్రైవరు, ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు వైద్యసేవలు అందించాలి. సమాచార వాహనం ఒకచోట నిలబెట్టుకొని అక్కడికి వచ్చిన వారికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందిస్తున్నారని ప్రజలు తెలిపారు. ఇంటింటికి వైద్యసేవలు అంటే గ్రామాల్లో పర్యటిస్తూ ప్రతి గృహాన్ని సందర్శించి వారి వివరాలు సేకరించి అవసరమైన చికిత్స అందించటం ద్వారా ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలకు నిలువైన నిదర్శనం దొరుకుతుందని ప్రజలు అంటున్నారు. సిబ్బంది ఉండి కూడా నియోజకవర్గంలోని కొన్ని 104 వాహనాల్లో డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో సిహెచ్ఓ ద్వారానే కార్యక్రమాన్ని మమా అనిపించడం సర్వ సాధారణంగా గ్రామాల్లో కనిపిస్తుంది.



పర్యవేక్షణ లోపం : పర్యవేక్షించాల్సిన డిఎంహెచ్ఓ, ఉన్నతాధికారులు ఆఫీసులకే పరిమితం కావడంతో గ్రామాల్లో పర్యటించాల్సిన 104 సంచార వాహనం ఫ్యామిలీ వైద్యసేవలు మందకొడిగా సాగుతున్నాయని ప్రజలు అంటున్నారు.

## అర్హులైన బ్రాహ్మణులకు సంక్షేమ ఫలాలు: ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

మాచర్ల, నవంబరు 17 ప్రభాతవార్త: అర్హులైన బ్రాహ్మణులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తానని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం



మాచర్ల పట్టణంలోని ఆర్టీసీ గ్యారేజీ సమీపంలోని శ్రీగాయత్రి బ్రాహ్మణ సంక్షేమ సంఘం సమాఖ్య ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన భవన గదులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గాయత్రీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో ఆయన వెంట తెదేపా నాయకులు, కార్యకర్తలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతన ఆత్మీయ భావన వనసమారాధన విధానం : మంత్రి నాదెండ్ల మనోహర్

**తెనాలి, నవంబరు 17 (ప్రభాతవార్త) :** ఆధ్యాత్మిక చింతనతో కూడిన ఆత్మీయ భావనే వనసమారధన విధానమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. శ్రీ పద్మశాలీయ బహుత్తమ సంఘం ఆధ్వర్యంలో వైకుంఠపురంలో నిర్వహించిన కార్తీక వనసమారాధన మహోత్సవంలో వేలాది మంది పద్మశాలీ సంఘీయులు పాల్గొన్నారు. రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమారాధనలో ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. సమారాధనలో భాగంగా ప్రముఖ పండితులు మృత్యుంజయశర్మ ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయ మహా యజ్ఞం అత్యంత భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని హోమ ద్రవ్యాలతో, ఆహుతులిచ్చారు. అదే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని విశేషంగా అలరింపజేశాయి. పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్, పద్మశాలీయ బహుత్తమ సంఘం అధ్యక్షులు తిరువీధుల సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి పంచమర్తి భాస్కరరావు, కోశాధికారి గట్టుబాల శ్రీనివాసరావు, పెద్ద శ్రేష్టులు, జొన్నాదుల కృష్ణ, సత్యనారాయణ, జొన్నాదుల వెంకట కోటేశ్వరరావు, తాడిపర్తి వరప్రసాదరావు, సలహా సభ్యులు గుంటి వెంకట్, దివి హేమంత్‌కుమార్, అక్కల శ్రీరామ్, పలువురు సభ్యులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేలు సినిమా షూటింగ్‌లో బిజీ...!

**తెనాలి, నవంబరు 17 (ప్రభాతవార్త) :** ఒకవైపు శాసన సభతో బిజీ...మరోవైపు సినిమా షూటింగ్‌లో బిజీ...నిత్యం ప్రజా జీవితంలో ప్రయాణం చేసే ఎమ్మెల్యేలు తెనాలిలో ఆదివారం భారత మాజీ ఉప ప్రధాని 50సంవత్సరాలు పార్లమెంటేరియన్‌గా ప్రపంచ రికార్డు సొంతం చేసుకున్న బాబు జగజ్జీవన్‌రామ్ సినిమా షూటింగ్ లో పాల్గొన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు భగత్‌సింగ్ పాత్రలో, చంద్రశేఖర్ ఆజాద్‌గా పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్‌చంద్ర నటిస్తున్న క్రమంలో సినిమా పట్ల కొందరి సందేహాలను దర్శకుడు దిలీప్‌రాజా మా ఏపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో విశ్లేషించారు. పలు సన్నివేశాల చిత్రీకరణ కోసం ప్రత్యేకమైన సెట్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇదే షెడ్యూల్లో భగత్‌సింగ్‌కు బ్రిటీష్ పాలకులు ఉరిశిక్షను అమలు చేయవలసిందిగా ఆదేశించిన అనంతరం జైలుకు తల్లి వచ్చి భగత్‌సింగ్‌తో మాట్లాడిన సన్నివేశాన్ని కునాలిలో చిత్రీకరిస్తామన్నారు. తెల్లవారి తుపాకీ తూటాలకు బలయ్యేకన్నా తనను తానే కాల్చుకుని ప్రాణత్యాగం చేసిన చంద్రశేఖర్ ఆజాద్‌పై బ్రిటీష్ సైనికుల ముట్టడి సన్నివేశాన్ని తెనాలిలో చిత్రీకరిస్తున్నట్లు దర్శకుడు వివరించారు. శాసనసభ సమావేశాలు పూర్తి అయ్యాక మరో నలుగురు ఎమ్మెల్యేలు ఇతర సినీనటులతో కలిసి వివిధ ప్రాముఖ్యంగల పాత్రల్లో నటిస్తారని దిలీప్‌రాజా పేర్కొన్నారు. కాగా బాబు జగజ్జీవన్‌రామ్‌కు భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ సమకాలికులని, నాటి సాతంత్ర్య ఉద్యమంలో వీరి ప్రాధాన్యత ఉన్నందునె కేవలం జగజ్జీవన్‌రామ్‌తో వారికి ఉన్న ఉద్యమ నేపధ్యాన్ని జోడిస్తున్నామని దర్శకులు దిలీప్‌రాజా అన్నారు. మీడియా సమావేశంలో ప్రధాని పాత్రదారి మిలటరీ ప్రసాద్, నరేష్‌కుమార్ పాల్గొన్నారు.





## హైమాక్స్ లైటింగ్ ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్

**తెనాలి, నవంబరు 17 (ప్రభాతవార్త) :** ఆధ్యాత్మిక చింతనలో తెనాలి ప్రాంతానికి సుపరిచితమైన ఆలయం శ్రీ రామేశ్వరాలయమని ఆలయంలో నూతన వెలుగులు నింపుతూ హైమాక్స్ లైటింగ్ విధానం ఏర్పాటు చేసుకోవడంలో దాతల సహకారం ముదాహమని రాష్ట్ర పౌరసర ఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక గంగానమ్మపేటలోని శ్రీ పర్వతి వర్ధని సమేత శ్రీ రామేశ్వర స్వామి ఆయలంలో ఆతలు ఇక్కుర్తి వీరశేఖరరావు దంపతుల వితరణతో ఏర్పాటు చేసిన నూతన ఐమాక్స్ లైటింగ్ విధానాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. తొలుత ఆలయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ కార్యక్రమంలో పాల్గొని కార్తీక దీపాలు వెలిగించారు. 11లక్షలతో ఏర్పాటు చేసిన నూతన లైటింగ్ విధానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమణకుమారి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, కమీషనర్ బి.శేషన్న, హరిదాసు గౌరీశంకర్, తదితర కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## వైకుంఠపురంలో వైభవంగా శ్రీసత్యదేవ వ్రతములు

**తెనాలి, నవంబరు 17 (ప్రభాతవార్త) :** కార్తీకమాస ప్రాధాన్యతా క్రమంలో ఆదవారం స్థానిక శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధానంలో, సామూహిక శ్రీ రమా సహిత శ్రీ సత్యదేవుని వ్రతాలు వైభవంగా నిర్వహించారు. 151మంది దంపతులచే అర్చకులు అలహరి రవికుమార్, సత్యనారాయణ గౌతమ్, శ్రీనివాసాచార్యులు వైధిక క్రతువు నిర్వహించారు. యాజ్ఞీక స్వామి వేదంత నాగ మారుతి వ్రత విశిష్టతను వివరించారు. ఆలయ ఈవో అనుపమ మాట్లాడుతూ కార్తీక మాసంలో వచ్చే ఐదు ఆదివారాలు ఆలయ ప్రాంగణంలో సామూహిక శ్రీ సత్యదేవ వ్రతాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ కుంభం సాయిబాబు, సభ్యులు బొద్దులూరి సరస్వతి నాగేశ్వరరావు, కురగంటి సునీత, రవిశంకర్, దేవరకొండ వెంకటరమణ, శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా కార్తీక కోటి దిపోత్సవం

తెనాలి, నవంబరు 17 (ప్రభాతవార్త) : స్థానిక గంగానమ్మపేట శ్రీ విద్యాపీఠం నందు కార్తీక మాస విశిష్టతను చాటుతూ కోటి దిపోత్సవం తృతీయ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. శ్రీ గణపతిపూజ మృత్యుంజయ స్వామి వారికి పంచామృతాలతో రుద్రాభిషేకము, బిల్వ పత్రార్చన నివేదనల అనంతరం శ్రీ వెంకటేశ్వర యోగి గురాజీ కార్తీక మాస విశిష్టతను వివరించారు. టిడిపి దాస సాహిత్యం ప్రాజెక్టు గుంటూరు కృష్ణాజిల్లాల అధ్యక్షులు గడ్డిపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీ బాలస్వామిజీ ఆధ్వర్యంలో చేయు కార్యక్రమాల్లో తమకు, సంకీర్తన చేయడం పూర్వజన్మ సుకృతం అన్నారు. బాల స్వామిజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు, హరిహరులు ప్రసాదించాలని అనుగ్రహబాషణ చేస్తూ మూడు కోట్ల ఒత్తులతో, కోటి దిపోత్సవం నిర్వహించుకోవడం శుభప్రదం అన్నారు. కార్యక్రమంలో సాలిగ్రామ మఠం ఛైర్మన్ నంబూరు వెంకట కృష్ణమూర్తి, కార్యదర్శి రావూరి సుబ్బారావు, సహాయ కార్యదర్శి ముద్దాబత్తుని రమణయ్య, ట్రెజరర్ గోపు రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు జయలక్ష్మీ, మాతృ మండలి సభ్యులు పాల్గొన్నారు.



## కొలతల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు

**తెనాలి, నవంబరు 17 (ప్రభాతవార్త) :** ప్రజలకు విక్రయించే వినిమయ వస్తువుల తూనికలు కొలతల్లో మోసాలకు పాల్పడే వ్యాపారులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తూనికలు కొలతలు ఇన్‌స్పెక్టర్ బి.శేషసాయి హెచ్చరించారు. డిప్యూటీ కంట్రోలర్ టీ షాలేమ్‌రాజు ఆదేశాల మేరకు పట్టణంలోని పలు ప్రాంతాలలో ఉన్న వ్యాపారుల దగ్గర నుండి తూనికలు కొలతలను సంబంధిత అధికారులు పరిశీలించారు. అదే విధంగా పట్టణంలోని పలు ప్రాంతాలలో చికెన్, మటన్ కూరగాయల దుకాణాలను విస్తృతంగా తనిఖీ చేసి అక్రమాలకు పాల్పడుతున్న పలువురు వ్యాపారులపై జరిమానా విధించారు. చినరావూరు తోట మరియు పట్టణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న మాంసాహార విక్రయశాలల్లో మోసాలు జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. వ్యాపారులు ఉపయోగించే కాటా రాళ్ళకు ఎప్పటికప్పుడు ముద్రలు వేయించుకోవాలని సూచించారు. లైసెన్స్ వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై కేసు నమోదు చేశారు. కాటాలలో కొలతలతో ప్రజలను మోసగించటం చట్టరీత్యా నేరమని ఆయన అన్నారు. టెక్నికల్ అసిస్టెంట్ ఎస్.రవికిషోర్ తదితర అధికారులు తనిఖీలలో పాల్గొన్నారు.



## ఎఎస్ఎన్ ఫార్మశి కళాశాల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

**తెనాలి, నవంబరు 17 (ప్రభాతవార్త) :** జాతీయ ఫార్మశీ వారోత్సవాలలో భాగంగా మండలంలోని బుర్రిపాలెం గ్రామంలోని ఇందిరా కాలనీ ప్రాధమిక పాఠశాల నందు ఏఎస్ఎన్ ఫార్మశీ కళాశాల ఆధ్వర్యంలో ఆదివారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్థానికులకు షుగర్, బిపి, హిమోగ్లోబిన్, బ్లడ్ గ్రూపింగ్, తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఫార్మశీ వారోత్సవాలను పురస్కరించుకుని ఎఎస్ఎన్ ఫార్మశీ కళాశాల పలుచోట్ల మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐపిఎ–ఎస్ఎఫ్ మెంటర్స్ జి.నందగోపాలకృష్ణ, పి.భార్గవి, ప్రెసిడెంట్ డ్యూటీ డాక్టర ఎస్.సునీల, ఎపిటిఐ–ఎపి స్టేట్ బ్రాంచ్ ప్రెసిడెంట్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటరమణ, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్స్ టి.జ్యోతిబసు, కె.కళ్యాణ చక్రవర్తి, గ్రామ సర్పంచ్ పి.విజయలక్ష్మి, యూత్ రెడ్‌క్రాస్ ఏ.ఎస్.ఎన్.ఇన్‌చార్జి టి.లక్ష్మీదుర్గ, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ కోసం ప్రభుత్వం వేసిన కమిషన్ను రద్దు చేయాలి

**-దళిత హక్కుల సేవా సమితి డిమాండ్**

తెనాలి, నవంబరు 17 (ప్రభాతవార్త) : విభజించు పాలించు అనే విధంగా ఈ కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పేరుతో కుట్రపన్నుతుందని దళిత హక్కుల సేవా సమితి నాయకులు పలువురు పేర్కొన్నారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఈ పాలకులు బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కులను కాలరాస్తున్నారని కూటమి పాలకులు అనుసరిస్తున్న విధానాలను దళిత నాయకులు ఒక ప్రకటనలో దయ్యపట్టారు. ఎస్సీ వర్గీకరణ కోసం కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ను వెంటనే రద్దు చేయాలని, సామాజిక వర్గంకు చెందిన వ్యక్తి దళితులకు న్యాయం చేయలేరని, అందు వలన ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమీషన్‌ను రద్దు చేయాలని దళిత హక్కుల సేవా సమితి డిమాండ్ చేసింది.

## చిత్రలేఖనంతో విద్యార్థులలో సామర్థ్యాలను వెలికితీయవచ్చు

**కొల్లిపర,నవంబరు 17 ప్రభాతవార్త:** చిత్రలేఖనం పోటీలలో పాల్గొనటం వలన విద్యార్థులలో ఉన్నటువంటి సామర్థ్యాలను వెలికితీయవచ్చని గ్రామపెద్ద మర్రెడ్డి బ్రహ్మారెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని కొల్లిపర, మున్నంగి,తూములూరు శాఖా గ్రంధాలయాల్లో అధికారులు ఆటలు,వ్యాచరచన,చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా తూములూరు గ్రంధాలయంలో జరిగిన కార్యక్రమంలో బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలన్నారు.ఆయా కార్యక్రమాలలో గ్రంధాలయాధికారులు సాంబశివనాయక్,సుబ్బారావు,సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా చక్రాయపాలెంలో అయ్యప్ప పడిపూజ

**కొల్లిపర,నవంబరు 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చక్రాయపాలెంలో ఆదివారం అయ్యప్ప పడిపూజ కన్నుల పండువగా నిర్వహించారు.గురుస్వామి గ్రంధి సుబ్బారావు,చందు వెంకయ్య ఆద్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.పడిపూజ పురస్కరించుకుని అయ యృప్పస్వాములు కళశాలతో ఊరేగింపు నిర్వహించటంతో భక్తులు తరలి వచ్చారు.అయ్యప్పస్వామిని గ్రామంలో మేళతాళాలతో,వివిధ వేషాధారణలతో ఊరేగింపు నిర్వహించారు.అనంతరం అయ్యప్పస్వాములు పడిపూజ నిర్వహించారు.ప్రత్యేక భజనలు..కేరళ సన్నిదానంలో జరిగే దివ్యపడిపూజ.. పూలంగిసేవ,పుష్పాభిషేకం నిర్వహించారు.హారతి..పడిపాట పవళింపు సేవా కార్యక్రమాలు నిర్వహించటంతో పాటు మండపాన్ని విద్యుత్ ధీపాలతో సుందరంగా అలంకరించారు.



## కొల్లిపరలో ఆశ్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వనసమారాధన

**కొల్లిపర,నవంబరు 17 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపరలో ఆశ్యవైశ్య సంఘ అద్యక్షుడు అన్నవరపు రమేష్ ఆద్వర్యంలో వనసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వనసమారాధన సందర్భంగా ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో పండితులు సత్యన్నారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించి కార్తీక మాసం విశిష్టతను గురించి వివరించారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.అనంతరం ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేసారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ మండల అద్యక్షుడు మునగాల రామలక్ష్మణరావు,ప్రధాన కార్యదర్శి తాతా సతీష్‌కుమార్,కార్యదర్శి చుండూరు వెంకటరత్నం, ఆర్యవైశ్య సంఘ నాయకులు సుగ్గుల సురేష్‌కుమార్,బొల్లిశెట్టి హరీష్,చుండూరు జగదీష్,మునగాల శివకోటేశ్వరరావు,కోడూరు అనిల్,కొరాల మురళి,మహిళా కార్యవర్గసభ్యులు,శ్రీవాసవీసేవాసమితి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారుల వస్త్ర వేడుకకు హాజరైన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, నవంబర్ 17 (ప్రభాతవార్త) :** చిన్నారుల వస్త్ర వేడుకకు ఆదివారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. మండలంలోని రెంటపాళ్ళ గ్రామంలో జరిగిన నూతన వస్త్రవేడుకకు హాజరై చిన్నారి తేజశ్రీ, సాయిని ఆశీర్వదించారు. వారి కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కన్నా వెంట పార్టీ నాయకులు ఉన్నారు.



## అనంతవరం శాఖ గ్రంధాల ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ

**కొల్లూరు, నవంబరు 17 (ప్రభాతవార్త) :** 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు సందర్భంగా



కొల్లూరు మండల పరిధిలోని అనంతవరం శాఖా గ్రంధాలయం ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అనంతవరం ఈ కార్యక్రమంకు 50మంది విద్యార్థినీ, విద్యార్థులు దేశభక్తి గేయాలు పోటీలను గ్రంధాల శాఖ అధికారిని కనకదుర్గ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దేశభక్తి గీతాలపై పోటీలు

**కొల్లూరు, నవంబరు 17 (ప్రభాతవార్త) :** 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రమైన కొల్లూరు శాఖా గ్రంధాలయంలో ఆదివారం సబ్ జూనియర్స్, జూనియర్స్‌కు,



సీనియర్స్‌కు వారికి నచ్చిన దేశభక్తి గీతాలు అనే అంశంపై పోటీలు నిర్వహించడమైనది. ఈ పోటీలకు ఎన్.శివరామకృష్ణ ఈవో అమర్తలూరు గ్రూప్ టెంపుల్స్, జి.మహేంద్ర, వి.ఏ.ఏ.దోనేపూడి, మరియు కె.ఆదినారాయణ, సర్వేయర్ కిష్కిందపాలెం గ్రంధాలయాధికారి, విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడు గ్రంధాలయంలో కొనసాగుతున్న వారోత్సవాలు

**రొంపిచర్ల, నవంబర్ 17 ప్రభాతవార్త :** నరసరావుపేట మండలంలోని ఉప్పలపాడు శాఖా గ్రంధాలయంలో ఆదివారం గ్రంధాలయ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. గ్రంధాలయ అధికారి పాశం నారాయణరెడ్డి, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగు ఉపాధ్యాయులతో కవి సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నారులకు రచనలు, కవితల గురించి వివరించారు. అదే విధంగా పలు అంశాలపై వ్యాసరచన పోటీలను గ్రంథాలయ అధికారి పాశం నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోతురాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అరవింద్‌బాబుకు వినతిపత్రం అందజేత

**రొంపిచర్ల, నవంబర్ 17 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుకు సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని ఆదివారం అందజేశారు. పట్టణంలోని 32,33 వార్డులకు చెందిన స్థానికులు పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అరవింద్‌బాబును కలిశారు. శిశుమందిర్, బరంపేట శివారు ప్రాంతాలలో మౌలిక వసతులు లేవన్నారు. ముఖ్యంగా మంచినీటి సౌకర్యం, డ్రైన్లు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నట్లు తెలియజేశారు. సాధ్యమైనంత త్వరగా తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే అరవింద్‌బాబును కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు సిపిఐ నాయకులు కాసా రాంబాబు, వైదన వెంకట్, చిన్నసైదా, రామకృష్ణ, రాణి, లక్ష్మి, అబ్దుల్లా, సాయి తదితరులు పాల్గొన్నారు.

## టొయోటా నుండి అర్బన్ క్రూయిజర్ టైసర్ ప్రత్యేక ఎడిషన్

**గుంటూరు, నవంబర్ 17, ప్రభాత'వార్త' :** తమ ప్రసిద్ధ మోడల్స్ గ్లాన్జా, అర్బన్ క్రూయిజర్ టైసర్, అర్బన్‌క్రూయిజర్ హైరైడర్లలో ప్రత్యేకమైన లిమిటెడ్ ఎడిషన్‌ను విడుదల చేసినట్లు టొయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రతినిథులు ప్రకటించారు. ఇటీవల విడుదలైన ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్లకొచ్చిన అద్భుత స్పందన తరువాత ఈ స్పెషల్ ఎడిషన్ టొయోటా జెన్యూన్ యాక్సెసరి ప్యాకేజీలనందించడంతో తమ నిబద్ధతను రుజువు చేస్తుందన్నారు. స్పెషల్ లిమిటెడ్ ఎడిషన్ కాకుండా, టొయోటా గ్లాంజా, అర్బన్ క్రూయిజర్ టైసర్, రూమియన్ (సీఎన్‌జి మోడల్స్ మినహా) లో రు.1లక్ష ప్రత్యేక ఇయర్‌ఎండ్ ఆఫర్లిస్తామన్నారు.

## పియాజియో ఇండియా 25వ ఏప్రిలియా డెలివరి

**విజయవాడ, నవంబర్ 17, ప్రభాత'వార్త' :** పియాజియో ఇండియా ప్రతిష్టాత్మక ద్విచక్ర వాహన బ్రాండ్లయిన వెస్పా, ఏప్రిలియా కోసం అధీకృత రిటైలర్ ఇన్నోవియా మోటార్స్ విజయవాడలో 25వ ఏప్రిలియా ఆర్ఎస్ 457 ని డెలివరి చేసింది. ఇన్నోవియా మోటార్స్ సిఇఓ ఎ వినోద్‌రెడ్డి, ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్ బాబూరావుల చేతుల మీదుగా వలిశెట్టి వెంకటేష్‌కి అందించారు. ఏప్రిలియా ఆర్ఎస్ 457 రేసింగ్ స్ట్రిప్స్, ఒపలెసెంట్ లైట్, ప్రిస్మాటిక్ డార్క్ అనే మూడు విభిన్న రంగులతో లభిస్తుందని వినోద్‌రెడ్డి వెల్లడించారు.

## కృష్ణావాటర్ సరఫరాకు నూతన పైప్‌లైన్ నిర్మాణంలో పాత పైప్‌లకు కలపవద్దు

**ఎ కొండూరు, నవంబరు 17, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో కోట్లాది రూపాయల నిధులతో గుత్తేదార్ నిర్మిస్తున్న కృష్ణాజలాల పైప్‌లైన్ నిర్మాణంలో గుత్తేదార్ పైప్‌లైన్ కోసం సరైన లోతు, అలాగే కొన్ని చోట్ల ఈ కృష్ణా వాటర్ రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకులకు సరఫరా చేసే నిమిత్తం గత 40 సంవత్సరాల క్రితం ఉన్న నాసిరకం పైప్‌లైన్‌కు కలుపుతూ ఈ కొత్త పైప్‌లైన్ చీమలపాడు ట్యాంకుకు ఏర్పాటు చేయడం పట్ల ఈ ఓవర్ ట్యాంక్‌కు కృష్ణావాటర్ పైప్‌లైన్ లీకేజీ నాసిరకం వల్ల ప్రజలు ట్యాంపుల్లో కలుషిత నీరు సేవించాల్సిన పరిస్థితులు దాపురిస్తాయని దీనివల్ల ప్రజలు అంటువ్యాధులు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతునానరు. ఈ కోట్లాది రూపాయల పైప్‌లైన్ నిర్మాణం సమయంలో గుత్తేదార్ ఒంగోలులో ఉంటూ గుమాస్తాల పర్యవేక్షణతో పనులు చేయిస్తున్న సంబంధిత ఆర్‌డబ్లుఎస్ అధికారులు గుత్తేదార్‌పై చర్యలు తీసుకోకపోవడం మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇకనైనా ఈ మండలంలో ఎ కొండూరు, కృష్ణారావుపాలెం, చీమలపాడు తదితర గ్రామాల్లో పైప్‌లైన్ల నిర్మాణంపై విచారణ జరిపించి గుత్తేదార్ పనుల పర్యవేక్షణలో నాణ్యమైన పనులు జరిపించి కోట్లాది రూపాయల కృష్ణావాటర్ పైప్‌లైన్ నిదులు దుర్వినియోగం కాకుండా గుత్తేదార్‌పై చర్యలు తీసుకోవాలని మండల ప్రాంత ఎస్సీ ఎస్టీ బిసి ముస్లీం మైనార్టీ వర్గాల ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## శ్రేయోభిలాషులే అతిధులుగా ప్రారంభమైన శశి గ్రూప్ నాల్గోవ బ్రాంచ్

**తెనాలి, నవంబరు 17 (ప్రభాతవార్త) :** బ్రతుకు బ్రతికించు నినాదమే విధానంగా ఎతు_్త పల్లాను దాటుకుంటూ తెనాలిలో వినియోగదారుల ఆదరణే పెట్టుబడిగా స్వీట్స్ బేకరీ, ఫుడ్ వ్యాపార రంగంలో తనదైన ముద్ర వేసుకున్న శశి గ్రూప్ నిర్వాహకులు, ఆధ్యాత్మిక సామాజిక సేవా రంగాలలో తనదైన విధానంతో ముందుకు వెళుతున్న వైకుంఠపురం దర్మకర్తల మండలి మాజీ ఛైర్మన్ వుప్పల వరదరాజులు, కుమారుడు అనీల్‌తో కలిసి తమ శశి గ్రూప్ ద్వారా 4వ స్వీట్స్ బేకరి సంస్థను ఆదివారం చెంచుపేట ఉమేష్‌చంద్ర బొమ్మ సెంటర్‌లో నూతనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వరదరాజులు మాట్లాడుతూ బ్రతుకు, బ్రతికించు అనే విధానాన్ని నమ్ముకుని, ఏర్పాటు చేసిన శశి గ్రూప్ సంస్థల ద్వారా తన కుటుంబంతో పాటు మరి కొంత మందికి ఉపాధి కల్పించే సంతృప్తి మరింత ముందుకు నడిపిస్తుందన్నారు. చెంచుపేట పరిసర ప్రాంత వినియోగదారులకు మెరుగైన వ్యాపార సేవలు, ఆధునిక పద్ధతుల ద్వారా త్వరిత గతిన అందించనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు, వ్యాపార వేత్తలు నూకల వెంకట వేణుగోపాలరావు, మునగాల మోహన్‌శ్యామ్ ప్రసాద్, నంబూరు కృష్ణమూర్తి, కాట్రగడ్డ ప్రసాద్, డాకా సాంబిరెడ్డి, రావి భగవద్దత్తు, పీవీ సురేష్‌బాబు, కొణిజేటి గోపికృష్ణ, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

18-11Pg5.qxd:18-11Pg5.qxd 01/01/01 8:03 AM Page 1



# ఆప్ మంత్రి కైలాశ్ గెహ్లోత్ రాజీనామా



**న్యూఢిల్లీ, నవంబరు 17:** అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆమ్ ఆద్మీపార్టీకి భారీ షాక్ తగిలింది. ఢిల్లీ రవాణా మంత్రి కైలాష్ గెహ్లోత్ ఆ పార్టీకి రాజీనామాచేసారు. ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాచేసి కేజ్రీవాల్‌కు లేఖపంపించారు. ఢిల్లీ ప్రభుత్వం అసంపూర్తి వాగ్దానాలు చేస్తోందని, పార్టీ తీవ్రమైన సవాళ్ల ఎదుర్కొంటున్నది గెహ్లోత్ ఆలేఖలో ఆరోపించారు. ఢిల్లీ ప్రజలకు సేవచేయాలని నిబద్ధతతో ఏర్పడిన ఆప్ ఆశయాలను ఆ పార్టీనేతల రాజకీయ ఆశయాలు అధిగమించాయని మండిపడ్డారు. ఢిల్లీ మంత్రి కైలాష్ రాజీనామాపై ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ స్పందించారు. బిజెపి దిగజారుడు రాజకీయాలతో కుట్రలను విజయవంతంగా అమలుచేస్తోందన్నారు. బిజెపి ఒత్తిడితోనే కైలాష్ రాజీనామా చేసారని, గెహ్లోత్‌ను సిబిఐ, ఇడి వంటి ఏజెన్సీలు టార్గెట్ చేయడంవల్లనే రాజీనామా చేసారన్నారు. ఐదేళ్లపాటు ప్రభుత్వంలో ఉన్న గెహ్లోత్ అలాంటి ఆరోపణలు చేయలేదని బిజెపి ఇచ్చిన స్క్రిప్టునే ఆయనిపుడు చదువుతున్నారని ఆరోపించారు. అదేసందర్భంగా ఢిల్లీ బిజెపి


## మరోవైపు బిజెపి మాజీ ఎమ్మెల్యే ఆప్‌లో చేరిక

కూడా స్పందించింది. ఆప్ మునిగిపోయే పడవ అని అర్థం అవుతున్నదని, కేజ్రీవాల్‌తో ఉన్న ప్రతి ఒక్కరూ బయటకు వచ్చేస్తున్నారని వివరించింది. బిజెపి ప్రతినిధి షెహజాద్ పూనావాలా మాట్లాడుతూ కైలాశ్ గెహ్లోత్‌మంత్రి పదవికి ఆప్ సభ్యత్వానికి రాజీనామా చేసారన్నారు. ఆప్ ప్రస్తుతం ఖాస్ ఆద్మీపార్టీగా మారిందని ఎద్దేవా చేసారు. ఢిల్లీప్రజలకు ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేసి అవినీతిలో కూరుకుపోయిందన్నారు.

ఇదిలా ఉంటే మంత్రి కైలాశ్ రాజీనామా చేసిన కొద్దిసేపటికే బిజెపి మాజీ ఎమ్మెల్యే అనిల్‌ఝా ఆప్‌లో చేరారు. ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ సమక్షంలో ఆయన ఆప్ తీర్థం పుచ్చుకున్నారు. కిరారి అసెంబ్లీ స్థానం నుంచి గతంలో రెండు సార్లు బిజెపి ఎమ్మెల్యేగా కొనసాగారు. కేజ్రీవాల్‌పై ప్రశంసలు కురిపిస్తూ పూర్వాంచల్ వర్గంకోసం పనిచేసిన ఏకైక వ్యక్తి కేజ్రీవాలేనన్నారు. ఢిల్లీలో ప్రజలకు అంతంతమాత్రంగానే ఉన్న మౌలికవసతులను మెరుగుపరిచారని, గత పదేళ్లలోప్రతి ఇంటికీ తాగునీరు అందేలా కృషి చేసారని అన్నారు.

అదే కార్యక్రమంలో పాల్గొన్నా ఆప్ జాతీయ కన్వీనర్ అరవిం ద్‌కేజ్రీవాల్ స్పందిస్తూ అనిల్‌ఝా పూర్వాంచల్ కమ్యూనిటీలోని పెద్దనేతల్లో ఒకరని అన్నారు. యూపి, బీహార్‌నుంచి విద్య ఉపాధికోసం ప్రజలు ఢిల్లీకి వస్తారని, కొన్నేళ్లనుంచి బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఈ ప్రజల అవసరాలను గుర్తిం చడం మానేశాయన్నారు. తాను సిఎం అయ్యాక వారి కాలనీలను అభివృద్ధి పరచి జీవన ప్రమాణాలు మెరుగుపరిచానని మాజీ సీఎం గుర్తు చేసారు.

# హైపర్‌సోనిక్ క్షిపణి విజయవంతం



**న్యూఢిల్లీ, నవంబరు 17:** భారత్ తొలిసారిగా సుదూర లక్ష్యం ఛేదించే హైపర్‌సోనిక్ క్షిపణిని పరీక్షించి విజయవంతం అయింది. ఆదివారం ఉదయం కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వెల్లడించారు. ఈ పరీక్షతో భారత్ దీర్ఘశ్రేణి హైపర్ సోనిక్ క్షిపణులున్న దేశాల జాబితాలోచేరింది. 1500 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ఇది ఛేదిస్తుంది. వివిధ రకాల వార్‌హెడ్‌లను అమర్చేలా ఈ క్షిపణిని డిజైన్‌చేసారు. ఒడిశా తీరంలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలామ్ ఐలాండ్‌లో ఈపరీక్ష నిర్వహించారు. అత్యాధునిక మిలిటరీ టెక్నాలజీని సాధించిన అతికొద్దిదేశాల జాబితాలో ఇపుడు భారత్‌కూడా చేరిందని రక్షణశాఖ ఎక్స్‌లో పోస్టుచేసింది. పరీక్షకు సంబంధించిన విడియోకూడా జతచేసింది. ఈ పరీక్ష సమయంలో క్షిపణి గమనాన్ని వివిధ వేదికలనుంచి అత్యంత అప్రమత్తంగా ట్రాక్ చేసారు. చివరిదశలో అత్యంత కచినచతత్వంతో లక్ష్యాన్ని ఢీకొన్నట్లు డిఆర్‌డిఒ వెల్లడించింది. హైదరాబాద్‌లోని డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలామ్ మిసైల్ కాంప్లెక్స్‌లో దీనిని రూపొందించారు. దేశంలోని ఇతర డిఆర్‌డిఒ ల్యాబ్‌లు పరిశ్రమలు సహకరించాయి. సైనిక దళాలకు చెందిన కీలక అధికారులు శాస్త్రవేత్తల సమక్షంలో ఈపరీక్ష జరిగింది. శబ్దవేగానికి ఐదు రెట్లకంటే అధిక వేగంతో ఈక్షిపణి ప్రయాణిస్తుంది. అంటే సుమారు గంటకు 6200 కిలోమీటర్లకుపైగా వేగం అన్నమాట ఈ క్షిపణుల సాంకేతికతకు పదును పెడితే గంటకు 24,140 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటాయి. అంత స్పీడ్‌లోకూడా శత్రుదేశాల రాడార్లు, గగనతల రక్షణవ్యవస్థలకు చిక్కకుండా తన దిశనను మార్చుకునే శక్తి దీని గ్లైడ్ వెహికల్‌కు ఉంటుంది. దీనికి ఘన ఇంధన ఇంజన్ అమర్చి ఉండటంతో సుమారు 30 కిలోమీటర్ల ఎత్తుకు చేరుతుంది. అక్కడినుంచి రాకెట్ ఇంజిన్ విడిపోతుంది. దీనికి అమర్చిన గ్లైడ్ వెహికల్ లక్ష్యం దిశగా దూసుకుపోతున్నది. అదే ఖండాంతర క్షిపణులు అయితే భూమినుంచి చాలా ఎత్తుకు వెళ్లి బాలిస్టిక్ గమనంలో లక్ష్యంపై పడతాయి. వీటిని రాడార్లుట్రాక్‌చేయడం చాలా తేలిక. కానీ హైపర్‌సోనిక్ క్షిపణి పూర్తిగా భిన్నం. ఇది రాడార్‌పరిధిలోకి వచ్చేసరికే శత్రువు స్పందించడానికి అతిస్వల్ప సమయం ఉంటుంది. దీనితో లక్ష్యాన్ని తేలిగ్గా ఛేదిస్తుంది. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో ధ్వనివేగంతోపోటీపడే ఆయుధాలకోసం అమెరికా, సోవియట్ యూనియన్‌లు తీవ్రంగా ప్రయత్నించాయి. అదే సమయంలో ఐక్యరాజ్యసమితి బాహ్య అంతరిక్ష ఒప్పందంలోని లొసుగులను వాడుకుని దిగువ భూకక్ష్యను పాక్షికంగా ఉపయోగించుకునే ఫోబ్స్ ఆయుధాలను తయారు చేయడం ఆరంభించాయి. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం తర్వాత అమెరికా ఆప్రాజెక్టులనుంచి బయటకు వచ్చేసింది. రష్యాసైతం తగిన నిధులు లేకపోవడంతో వాటిని అటకెక్కించింది. 1972లో చేసుకున్న క్షిపణి నిరోధక ఒప్పందంనుంచి 2002లో అమెరికారష్యాలు బయటకు వచ్చేసాయి. ఆతర్వాత క్షిపణిరక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడంపై అమెరికా దృష్టిపెట్టింది. రక్షణ వ్యవస్థలను ఛేదించి దాడిచేసే హైపర్‌సోనిక్ ఆయుధాలను రష్యా అభివృద్ధిచేసింది. వాటినుంచి పుట్టుకొచ్చిందే అవన్‌గార్డ్ క్షిపణి. చైనా కూడా తొలిసారి 2017లో డిఎఫ్-17 మధ్యశ్రేణి క్షిపణి అమర్చిన హైపర్‌షోనిక్ ఆయుధాన్ని పరీక్షించింది..చైనా లాంగ్‌మార్చ్ రాకెట్‌తో ఫోబ్స్‌ను పోలిన ఆయుధాన్ని పరిశీలించింది. అమెరికా సైతం తాజాగా హైపర్‌సోనిక్ పరిజ్ఞానాన్ని విజయవంతంగడా పరీక్షించింది. మరోవైపు భారత్, ఆస్ట్రేలియా,ఫ్రాన్స్, జర్మనీ,జపాన్ ఉతనతరకొరియాలు ఈ తరహా పరిజ్ఞానం కోసం ప్రయోగాలు కూడా ముమ్మరంచేస్తే ముందు భారత్ ఈదిశగా ఘనవిజయం సాధించింది.

# ప్రాజెక్టులు గుజరాత్‌కు పోతున్నాయి..

## మహారాష్ట్ర యువత ఉపాధినిసైతం లాగేస్తున్నారు

## ఎన్నికల ప్రచారంలో ప్రియాంక గాంధీ ధ్వజం



**ముంబయి, నవంబరు 17:** ఫాక్స్‌కాన్, ఎయిర్ బస్‌ప్రాజెక్టులను గుజరాత్‌కు తరలించడం వల్లనే మహారాష్ట్ర యువతకు ఉద్యోగాలు లేకుండా పోతున్నాయని కాంగ్రెస్ కార్యదర్శి వాయనాడు కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంకగాంధీ వాద్రా ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ఆమె బిజెపిపైనా, ఎన్డీయే సర్కారుపైనా విమర్శల దాడిచేసారు. మహారాష్ట్రలో 2.5 లక్షలకుపైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆమె అన్నారు. యువత తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకుంటూ కొత్త విషయాలను నేర్చుకుంటున్నా కూడా రాష్ట్రప్రభుత్వం వారికి ఉద్యోగావకాశాలు కల్పించడంలేదని మండిపడ్డారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడంతో మహాయుతి ప్రభుత్వం విఫలం అయ్యిందనిదుయ్యబట్టారు. రాష్ట్రంలో ఉన్న సమస్యలనుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు మహాయుతి నాయకులు లడ్కీబిహిన్ వంటిపథకాలు తెరపైకి తెచ్చారని విమర్శించారు. ప్రజలు వారి మాయమాటలను నమ్మకుండా అభివృద్ధిగురించి ఆలోచించాలని మహిళలు డబ్బుకోసం కాకుండా మెరుగైన జీవితంకోసం ఓటువేయాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్ష మహావికాస్ అగాఢీ అధికారంలోకి వస్తే సోయాబీన్ పంట క్వింటాలుకు రూ.7వేలు కనీస మద్దతుధర ఇస్తామన్నారు. సమిష్టిగా ఉంటే భద్రతతో ఉండవచ్చని బిజెపనిచేస్తున్న నినాదాలు పేద ప్రజలకోసం కాదని పెద్దపెద్ద వానయపారాలుచేస్తున్న వారి మిత్రులు ఐక్యంగా ఉండాలని ఆయన సూచిస్తున్నారని అన్నారు. ఆ పార్టీ ఎవరి అభివృద్ధిగురించి కృషిచేస్తున్నదో దేశం మొతానతనికి తెలుసని అన్నారు. పదేళ్ల మోడా పాలనలో రైతులు కార్మికులు కాదువ్యాపారవేత్తలపరిశ్రమలు భద్రంగా ఉన్నాయని అన్నారు. విమానాశ్రయాలు ఓడరేవులు దేశంలోని పలు ప్రధాన కంపెనీలు ఆదాని అధీనంలో ఉన్నాయని గుర్తుచేసారు. ప్రభుత్వ విధానాలు ఒక వ్యక్తికి అనుకూలంగా ఉండేలా మోడీ మార్పులు చేస్తున్నారని ప్రియాంక గాంధీ ఆరోపించారు. దేశానికి చెందిన ఆస్తులను ఒకరికి కేటాయించడానికి చూపించే నిబద్ధత యువతకు ఉద్యోగాలు కల్పించడంపై కూడా ఉండాలన్నారు. కాంగ్రెస్ హయాంలో రాజకీయ నాయకులు ప్రజలకు జవాబుదారీగా ఉండేవారని, ప్రస్తుత ఎన్డీయే సర్కారు హయాంలో అదే కొరవడిందన్నారు. ఎంవిఎ అధికారంలోకి వస్తే ఉపాధి కల్ప,, ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పరిపాలన సాగిస్తామని హామీ ఇచ్చారు. నవంబరు 20న జరగనున్న ఎన్నికల్లో మహాయుతి కూటమికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

# అంబులెన్స్‌కు దారి ఇవ్వని కారు యజమాని రూ. 2.5 లక్షల జరిమానా.. డ్రైవింగ్ లైసెన్స్ రద్దు





**తిరువనంతపురం, నవంబరు 17:** వాహదారుడికి కేరళ పోలీసులు షాక్ ఇచ్చారు. ఏకంగా రూ.2.5లక్షల విధించడంతోపాటు సదరు వాహనదారుడి డ్రైవింగ్ లైసెన్స్‌ను సైతం రద్దు చేశారు. అంబులెన్స్‌లో ఉన్న పేషెంట్‌ను ఆస్పత్రికి తరలిస్తుండగా వాహనం యజమాని దారి ఇవ్వకపోవడంతో పోలీసులు చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించి విడియో వైరల్‌గా మారింది. సాధారణంగా వాహనంలో ప్రయాణిస్తున్న సమయంలో ఎవరైనా హారన్ ఇచ్చిన సంద ర్భంలో దారి ఇస్తుంటారు. ముఖ్యంగా అంబులెన్స్‌లు వచ్చిన సందర్భంలో ఎట్టి పరిస్థితుల్లోనైనా దారి ఇచ్చేందుకు ప్రయత్నిస్తుంటారు. కానీ, ఓ ప్రబుద్ధుడు మాత్రం అం బులెన్స్‌కు దారి ఇవ్వకుండా డ్రైవర్‌ను ఇబ్బందులకు గురిచేశాడు. ఈ ఘటన కేరళలో చోటుచేసుకుంది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ రోగిని అంబులెన్స్‌లో ఆస్ప త్రికి తరలిస్తున్నారు. ఎదురుగా వెళ్తున్న కారు ను దాడి అంబులెన్స్ ముందుకు వెళ్లేందుకు ప్రయ త్నించగా ఏమాత్రం సైడ్ ఇవ్వలేదు. అంబు లెన్స్ సైరెన్ మోగుతున్నా వాహనం హారన్ ఇస్తున్నా కారు యజమాని ఇదేమీ పట్టించు కోలేదు. అయితే, అంబులెన్స్‌లోనే ఉన్న మరో వ్యక్తి కారు యజమాని ప్రవర్తనను విడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ప్రస్తుతం ఈ విడియో తెగ వైరల్ అయ్యింది. ఈ క్రమంలో కేరళ పోలీసులు స్పందించారు. సదరు కారు యజమాని ఇంటికి వెళ్లి రూ. 2.5 లక్షల జరిమానా విధించారు. అంతటితో ఆగకుండా డ్రైవింగ్ లైసెన్స్‌ను సైతం రద్దు చేసినట్లు తెలుస్తున్నది. కారు యజమాని తీరుపై పలువురు యూజర్లు విమర్శలు గుప్పించారు. రోడ్డు భద్రతా నియ మాలు, చట్టాల్లో భాగంగా అంబులెన్స్‌లకు దాకి ఇవ్వడం ఓ ముఖ్యమైన అంశమని, దానికి దారి ఇవ్వని వారు శిక్షార్హులని నిర్ధారించగలరా? అంటూ ఓ యూజర్ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీనిట్యాగ్ చేశారు. కారు యజమాని ప్రవర్తన సిగ్గుచేటని ఒకరు.. కొందరిలో కనీస స్పృహ లేకుండా పోతుందని మరో యూజర్ పేర్కొన్నారు.

# బిజెపి నేత నవ్‌నీత్ కౌర్‌పై పార్టీ ర్యాలీలోనే దాడులు

**ముంబయి, నవంబరు 17:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారం రేపటితో అంటే సోమవారం సాయంత్రంతో సమాప్తం అవుతుంది. ఈక్రమంలోనే రాజకీయ పార్టీలన్నీ తమ ప్రచారాన్ని మరింత ఉధృతంచేసాయి. అలాంటి వేళ



ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న బిజెపినేత మాజీ ఎంపి నవనీత్‌రాణాపై పలువురు వ్యక్తులు దాడికి దిగారు. అమ్రావతిలో దరియాపూర్ సమీపం లోని ఖల్లార్‌గ్రామంలో ఆదివారం ఈ దాడి జరిగింది. ఎన్నికల ప్రచారంలోభాగంగా పార్టీ అభ్యర్థికి మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నవనీత్‌రాణా ప్రసంగిస్తున్న సమ యంలో పలువురు వ్యక్తులు ఆమె ప్రసంగానికి అడ్డుతగిలారు. ఆమె అవేమీ పట్టించుకోకుండా తన ప్రసంగం పూర్తి చేసారు. అనంతరం సభా వేదికపైనుంచి ఆమె దిగుతున్న సమ యంలో పలువురు వ్యక్తులు ఆమెతోపాటువెంట ఉన్న పార్టీ మద్దతుదారులపై కుర్చీలువిసిరారు. దీనితో ఆమె స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసారు. నిందితులను పట్టుకోకుంటే హిందూ సంఘాలు ఆందోళనకు దిగుతా యని ఆమె హెచ్చరించారు. ఇపుడు ఈ దాడిఘటన విడియోవైరల్ అయింది. పోలీసులు కేసు దర్యాప్తులో భాగంగా నింది తులను గుర్తించేందుకు కృషి చేస్తున్నారు.

# హోంమంత్రి అమిత్‌షా ప్రచారానికి బ్రేక్



**ముంబయి, నవంబరు 17:** మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం తుది అంకానికి చేరిన నేపథ్యంలో ఆదివారం అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. మహారాష్ట్రలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నిర్వహించాల్సిన పర్యటన రద్దయింది. షెడ్యూలు ప్రకారం నాలుగు ర్యాలీల్లోకేంద్ర మంత్రి పాల్గొనాల్సి ఉంది. కతోల్, సవ్నేర్, నాగ్‌పూర్ జిల్లా గడ్చిరోలి, వార్దా జిల్లాల్లో కేంద్రమంత్రి ప్రచారం నిర్వహించాలి. ఈ ప్రాంతంలో గట్టిపట్టు సాధించే వ్యూహంతోనే బిజెపి ముందుకు సాగుతోంది. అయితే పాలనాపరమైన అనివార్యపరిస్థితుల కారణంగా ర్యాలీలను రద్దుచేసుకుని అమిత్‌షా ఢిల్లీకి వెళ్లారని బిజెపి విదర్భ సంస్థాగత కార్యదర్శి వెల్లడించారు. అమిత్‌షాకు బదులుగా ఆయన పాల్గొనే ర్యాలీల్లో కేంద్ర వ్యవసాయశాఖమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్, మాజీ మంత్రి స్మృతి ఇరాని సహా పలువురు బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు. దీనికిముందు అమిత్‌షా సోషల్‌మీడియా ఎక్స్‌ద్వారా బాలాసాహెబ్ థాకరే వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. సనాతన ధర్మం, జాతీయ ప్రయోజనాలకు బాలాసాహెబ్ తన జీవితం అంకితంచేసారని సిద్ధాంతాలకు కట్టుబడే విషయంలో ఎప్పుడూ చర్చ వచ్చినా బాలాసాహెబ్ ఆదర్శంగా నిలుస్తారన్నారు. సనాతన సంస్కృతి సాంప్రదాయాలకు అనేక సవాళ్లు ఎదురైన సమయంలోనూ సిద్ధాంతాలకు కట్టుబడి బాలాసాహెబ్ నిలిచారని ప్రశంసించారు. కాగా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఒకే విడతలో నవంబరు 20న జరుగుతాయి. నవంబరు 23న ఫలితాలు ప్రకటిస్తారు. సీఎం ఏక్‌నాథ్‌షిండే సారథ్యంలోని శివసేన ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ఎన్సీపీతో కలిసి మహాయుతి సర్కారు మళ్లీ అధికారంలోకి వచేస్తున్నట్లు బిజెపి ఎంతో ధీమాగా ఉంది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలే అసెంబ్లీ ఎన్నికల్లోనూ తమకు విజయం తెస్తాయని విపక్ష ఎంవిఎ కూటమిలోని కాంగ్రెస్ ఎన్సీపీ ఎస్పీ, శివసేనథాకరే, కాంగ్రెస్‌లు గట్టి నమ్మకంతో ఉన్నాయి.

# ఖమైనీ వారసుడిగా కుమారుడు మొజ్తాబా ఖొమైనీ



**టెహ్రాన్, నవంబరు 17:** ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ ఆరోగ్యపరిస్థితి విషమించడంతో ఆయన వారసుడు ఎవరన్న అంశంపై పతాక స్థాయిలో చర్చలు జరిగాయి. ఖమేనీ వారసు డిగా తన రెండోకుమారుడు మోజ్తాబా ఖమేనీని నియమించినట్లు తెలుస్తోంది. అయితే ఈ అంశం అత్యంత గోప్యంగా ఉంచాలని అక్కడ అధికారులను హెచ్చరించారని సమాచారం. 60 మంది అసెంబ్లీ సభునయలతో సెప్టెంబరు 26న ఖమేనీ సమావేశం నిర్వహించి ఆ సమయంలో మోజ్తాబాను తన వారసుడిగా నియమిస్తున్నట్లు చెప్పారన్న కథనాలు వచ్చాయి. ఆయన నిర్ణ యంపై మొదట వ్యతిరేకత వ్యక్తం అయినప్పటికీ ఆ తర్వాత ఏకగ్రీవంగా అంగీకరించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ విషయాన్ని అత్యం త గోప్యంగా ఉంచాలని లీక్‌లకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని కూడా ఖమైనీ హెచ్చరించారరని సమాచారం. ఆదేశంలో ప్రస్తుతం నెలకొన్న ఆందోళన పరిస్థితుల కారణంగా మొజ్తాబా నియామకాన్ని రహస్యంగా ఉంచారని అధికారవర్గాలు కూడా ధృవీకరించాయి. 1989లో రుహోల్లాఖొమైనీ మృతి తర్వాత ఆదేశ సుప్రీం లీడర్‌గా అలీఖమేనీ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఆయన వయసు 85 ఏళ్లు వాస్తవానికి ఆయన వారసుడిగా భావించిన ఇబ్రహీం రైసీ ఇటీవల హెలికాప్టర్ ప్రమాదంలో మరణించినప్పటికీ అలి ఖమేనీ ఆరోగ్యం విష మించడంతో ఆయన అధికారిక గృహంలోనే వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

# మణిపూర్ సిఎం నివాసంపై నిరసనకారుల దాడులు



**ఇంపాల్, నవంబరు 17:** మణిపూర్‌లో మళ్లీ అల్లర్లు చెలరేగుతున్నాయి. మిలిటెంట్లు పేట్రేగిపోతున్నారు. ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌వ్యక్తిగత నివాసంపై నిరసనకారులు దాడులకు దిగినట్లుపోలీసులు తెలిపారు. భద్రతా బలగాలు, నిరసనకారులకుమధ్య ఘర్షణ చోటుచేసుకుంది. సీఎం అల్లుడి నివాసం సహా ముగ్గురుమంత్రులు ఆరుగురు ఎమ్మెల్యేల నివాసాలపైనా దాడులు జరిగాయి. వారిఇళ్లల్లోకి నిరసనకారులు చొరబడి ఫర్నిచర్ వాహనాలను ఇతర సామగ్రిని తగలబెట్టారని పోలీసులు తెలిపారు. అంతటితో ఆగకుండా శనివారం అర్ధరాత్రి దాటినతర్వాత జిరిబామ్ పట్టణంలోని పలు నివాసాలు, రెండు ప్రార్థనామందిరాలపై దాడులుచేసి నిరసనకారులు నిప్పుపెట్టారు. వారిని చెదరగొట్టేందుకు భద్రతా బలగాలు టియర్‌గ్యాస్‌ను ప్రయోగించాయి. ఈ ఘటనల నేపథ్యంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. ఇంటర్నెట్ సేవలను కూడా నిలిపివేసారు. అల్లర్లపై కేంద్ర హోంశాఖ అప్రమత్తం అయింది. హింసాత్మక చర్యలకు పాల్పడేవారిపై తీవ్రచర్యలు తీసుకోవాలని భద్రతా బలగాలకు ఆదేశించింది. మణిపూర్‌లో మళ్లీ ఘర్షణలు చెలరేగుతుండటంతో పరిస్థితులు మరింత తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయని కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తంచేసారు. శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించినమణిపూర్‌లో ప్రధాని మోడీ పరనయటించి శాంతిభద్రతలు నెలకొనేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. మిజోరమ్‌కు చెందిన విద్యార్థి సంఘం మిజోజిర్లాయ్ పాల్ ఈసంఘటనపై స్పందిస్తూ మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు కొనసాగుతుండటంతో అక్కడ ఉన్న మిజోరం విద్యార్థులభద్రతకు తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరింది. నిర్వాసితుల శిబిరంనుంచి గత సోమవారం ఆరుగురు మైయిటీ తెగ వ్యక్తులు కనిపించకుండాపోయి ఆ తర్వాత వారి మృతదేహాలు వెలుగులోకి వచ్చాయి. అస్సాం మణిపూర్ సరిహద్దుల్లో జిరీ, బరాక్ నదుల సంగమ ప్రాంతంలో లభించడంతో ఆగ్రహించిన మైయిటీ తెగ ప్రజలుభారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.

# ఘన వ్యర్థాల నిర్వహణకు 2016 నిబంధనలు అమలు తప్పనిసరి: సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, నవంబరు 17:** దేశ రాజధాని ఢిల్లీలో ఘన వ్యర్థాల నిర్వహణపై సుప్రీం కోర్టు అసం తృప్తి వ్యక్తం చేసింది. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్-2016 అమలులో ప్రభుత్వ ఏజెన్సీలన్నీ విఫలమయ్యాయంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది. స్టేక్ హోల్డర్లందరితో సమావేశం ఏర్పాటు చేసి ఈ అంశంపై చర్చించాలని చీఫ్ సెక్రటరీని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఢిల్లీలో 2016 నాటి నిబంధనలు సక్రమంగా అమలు చేయడం కీలకమని చెప్పింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ అగస్తీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం ఈ నెల 11న జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అధికారులందరూ సమస్య పరిష్కారంపై ఏకతాటిపైకి రాలేదని 2016 నాటి ఆదేశాల అమలుకు సంబంధించి గడువును చెప్పకపోతేతామే కఠినమైన ఆదేశాలు జారీ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగా కోర్టుకు నివేదిక సమర్పించాలని స్టేక్ హోల్డర్లను సుప్రీంకోర్టు ఆదేశించింది. సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయాలను చెప్పేందుకు డిసెంబరు 13వరకు గడువు విధించింది. ఇతర కేసుల్లో మాదిరిగానే నిబంధనలు కాగితాలకే పరిమితయ్యాయని పేర్కొంది. ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో నిబంధనలు అమలు చేయడంలో విఫలమైతే దేశంలోని ఇతర నగరాల్లో ఏం జరుగుతుందో ఊహించవచ్చని చెప్పింది. ఈ అంశంపై విచారణను వచ్చే 16వ తేదీకి వాయిదా వేసింది. ఢిల్లీ, ఎన్‌సిఆర్ ప్రాంతంలో కాలుష్యంపై సుప్రీం కోర్టులో ఘనవ్యర్థాల నిర్వహణ అంశం ప్రస్తావనకు వచ్చింది. 2026 నాటికి దేశ రాజ ధానిలో ప్రతిరోజూ ఉత్పతిత్త అయ్యే 11,000 టన్నుల ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేసేసామర్థ్యాన్ని మించిపోతుందని ఢిల్లీ ఎండిసి అక్టోబరు 18న సుప్రీం కోర్టుకు తెలిపింది. జూలై 26న దేశ రాజధానిలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనలను సరిగ్గా అమలు చేయకపోవడంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఢిల్లీలో ప్రతిరోజూ 3వేల టన్నులకుపైగా ఘనవ్యర్థాలు శుద్ధికాకుండా మిగిలిపోతున్నాయని ఇది ప్రజారోగ్యంపై దుష్ప్రభావాలు చూపుతుందని పేర్కొంది.దేశరాజధానిలో రోజుకు 11,000 టన్నులకు పైగా ఘనవ్యర్థాలు ఉత్పత్తి అవుతుండగా, ప్రాసెసింగ్‌ప్లాంట్ల రోజువారీ సామర్థ్యం 8,073 టన్నులు ఉందంటూ సుప్రీంకోర్టు ఎండిని మందలించింది.

# ప్రాణహాని ఉంది, రక్షణ కల్పించండి

## మాజీ ఇంటెలిజెన్స్ అధికారి వికాస్ యాదవ్ కోర్టుకు నివేదన



**న్యూఢిల్లీ, నవంబరు 17:** సిక్కు వేర్పాటువాది గురుపత్వంత్‌సింగ్ పన్ను హత్యకు కుట్రకేసులో భారత మాజీ ఇంటెలిజెన్స్ అధికారి వికాస్ యాదవ్‌పై అమెరికా అభియోగాలు నమోదు చేసిన క్రమంలో తనకు ప్రాణహాని ఉందని వికాస్ ఢిల్లీకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదయిన కేసు నిరాధారమైనదని, తనపై తప్పుడు అభియోగాలు నమోదుచేసారని రెం డుపేజీల అభ్యర్థనలో పేర్కొన్నారు. మరోవైపు ఆయన న్యాయబృందం సైతం వికాస్‌భద్రత గురించి ఆందోళన వ్యక్తంచేసింది. కేసు విచా రణకు హాజరుకాకుండామినహాయింపు ఇవ్వాలని కోర్టును కోరింది. ఈ అభ్యర్థనను ఆమోదించిన న్యాయస్థానం వచ్చే ఏడాది ఫిబ్రవరి 3న జరిగే విచారణకు రావాలని కోరింది. అమెరికా గడ్డపై పన్ను హత్యకు కుట్ర జరిగిందని, దాన్ని తాము భగ్నంచేసామని అగ్రరాజ్యం గత ఏడాది ఆరోపించింది. భారత ఉద్యోగితో కలిసి పన్ను హత్య చేసేందుకు నిఖిల్‌గుప్తా కుట్రచేసారని అమెరికా ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. ఇప్పటికే చెక్‌రిపబ్లిక్‌జైలులో ఉన్న నిఖిల్‌ను అమెరికాకు అప్పగిం చినట్లు కూడా వార్తలు వచ్చాయి. అమెరికా కోర్టు భారత ప్రభుత్వానికి సమన్లుకూడా పంపించింది. ఈ ఆరోపణలు తీవ్రంగా ఖండించిన భారత్ దర్యాప్తునకు ఒక ప్రత్యేక కమిటీ నియమించింది. ఈక్రమంలోనే ఇటీవల భారత అధికారుల బృందంఅమెరికాలోని విదేశాంగ శాఖ, న్యాయశాఖ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ అభియోగాల్లో పేర్కొన్న భారత అధికారి ప్రస్తుతం ప్రభుత్వంలో పనిచేయడంలేదని న్యూఢిల్లీ అధికారులు తమకు తెలిపారని అమెరికా విదేశాంగమంత్రి మాథ్యూ మిల్లర్ వెల్లడించారు. ఈ బృందం పర్యటన ముగిసిన తర్వాతనే వికాస్‌యాదవ్‌పై అగ్రరాజ్యం అభియోగాలు నమోదు చేసింది. గత ఏడాది డిసెంబరు 18న, కిడ్నాప్, దోపిడి కేసులో వికాస్ ఆతడి అనుచరుడిని ఢిల్లీపోలీసులు అరెస్టు చేసారని తేలింది. దీనిపై ఈ ఏడాది మార్చిలో ఛార్జిషీటు దాఖలు చేయగా ఆమరుసటినెలలోనే వికాస్‌కు బెయిల్ మంజూరయింది.

# దక్షిణ కొరియాకు లౌడ్ స్పీకర్లతో చిత్రవధ

## ఉత్తర కొరియా వింత చేష్టలు!



**ప్యాంగ్‌యాంగ్, నవంబరు 17:** ఉభయ కొరియా దేశాల మధ్య నిత్యం పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. దీనికి తోడు ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ గతంలో తన చెత్త (చెత్త బెలూన్ల) ఆలోచనలతో శత్రు దేశంలోని ఇళ్లు, ఎయిర్‌పోర్టులు, రోడ్లపై రాకపోకలకు అంతరాయం సృష్టించాడు. ఇప్పుడు మరో విచిత్ర ఆలోచనతో దక్షిణ కొరియా సరిహద్దులో మెటాలిక్ గ్రైండింగ్ చేస్తూ ఆ శబ్దాలను అక్కడి ప్రజలకు లౌడ్ స్పీకర్లను ఏర్పాటు చేసి మరీ వినిపిస్తూ నరకం చూపిస్తున్నాడు. కిమ్ వింత చేష్టలను భరించలేక దక్షిణ కొరియా అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

దక్షిణ కొరియాలోని మిలిటరైజ్డ్ జోన్ (డిఎంజడ్) సమీపంలోని ఓ చిన్న గ్రామం డాంగ్సన్. ఉత్తర కొరియా భరించలేని శబ్దం వచ్చే బాంబులను పేల్చడం, మెటాలిక్ గ్రౌండింగ్, ఫిరంగి కాల్పుల వంటి శబ్దాలను లౌడ్‌స్పీకరర్లు ఏర్పాటు చేసి వినిపిస్తూ 24 గంటలు తమను ఇబ్బందులకు గురిచేస్తోందని డాంగ్సన్ గ్రామస్థులు వాపోతున్నారు. ఆ శబ్దాలను చిన్న పిల్లలు, వృద్ధులు భరించలేకపోతున్నారని, ప్రజలంతా నిద్రలేమి, తీవ్రమైన తలనొప్పి, ఒత్తిడితో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరు దేశాల మధ్య జరుగుతున్న యుద్ధంలో ఉత్తర కొరియా తమను పావులుగా వాడుకుంటోందని అన్నారు. అగ్రరాజ్యం అమెరికాతో దక్షిణ కొరియా చేపట్టే సైనిక విన్యాసాలకు స్పందనగా కిమ్ ఇటువంటి ప్రతీకార చర్యలకు పాల్పడుతున్నారని అధికారులు పేర్కొన్నారు. ఉత్తర కొరియా చర్యల వల్ల డాంగ్సన్ నివాసితులకు ఇబ్బందులు కలగకుండా వారి ఇంటి తలుపులు, కిటికీలను స్టైరోఫోమ్‌తో మూసివేస్తున్నామని,ప్రజలు బయటకు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

కొరియా ఇన్‌స్టిట్యూట్ ఫర్ నేషనల్ యూనిఫికేషన్ మాజీ అధిపతి కో యు-హ్వాన్ మాట్లాడుతూ ఉభయ కొరియా దేశాలు ప్రతీకర దాడులను ఆపేసి.. తమ పాత ఒప్పదాలకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఉత్తర కొరియా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ దక్షిణ కొరియా ప్రజల భద్రతకు తీవ్ర ముప్పు కలిగించిందని, చెత్త బెలూన్ల ప్రయోగించి అక్కడి విమానాలు, ఓడల సర్వీసులకు అంతరాయం కలిగించిందని అన్నారు. ఇవన్నీ చూస్తుంటే ఇరు దేశాల మధ్య ఉన్న ఘర్షణను మరింత తీవ్రం చేయడానికి కిమ్ ప్రయత్నిస్తున్నట్లు స్పష్టమవుతోందని పేర్కొన్నారు.

18-11Pg6exHMNWJQE.qxd:18-11Pg6exHMNWJQE.qxd 01/01/01 9:37 AM Page 1





అంతరంగ వీక్షణం పుస్తకావిష్కరణ దృశ్యం

## మానవస్పర్శకు సజీవ రూపమివ్వడమే అసలైన సాహిత్యం

### సాహితీవేత్తల వృత్తిని, ప్రవృత్తిని రికార్డు చేసిన గ్రంథం
### అంతరంగవీక్షణం పుస్తకావిష్కరణ సభలో వక్తలు

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** మానవస్పర్శకు సజీవ రూపాన్నివ్వడమే అసలైన సాహిత్యమని వక్తలు అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం ఠాగూర్ గ్రంథాలయంలో మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ ఆధ్వర్యంలో కొమ్మవరపు విల్సన్ రావు సాహితీవేత్తలతో నిర్వహించిన ముఖాముఖిల సంకలనం ఖిఅంతరంగ వీక్షణంఖి గ్రంథావిష్కరణ సభ జరిగింది. ఈ సభకు సాహిత్య ప్రస్థానం వర్కింగ్ ఎడిటర్ సత్యాజీ అధ్యక్షత వహించారు. పుస్తకాన్ని సీనియర్ పాత్రికేయులు అన్నవరపు బ్రహ్మయ్య ఆవిష్క రించారు. అనంతరం బ్రహ్మయ్య మాట్లాడుతూ ఒక వ్యక్తిని ఇంటర్వ్యూ చేయడం చాలా కష్టం. అందులోనూ సాహితీవేత్తల్ని ఇంటర్వ్యూ చేయడం మహా కష్టం. ఆ కష్టాన్ని ఇష్టంగా చేసుకుని 34 మంది సాహితీవేత్తల్ని ఇంటర్వ్యూ చేయడం, ఆ ఇంటర్వ్యూలన్నీ కలిపి ఒక గ్రంథంగా తీసుకురావడం ఎంత గొప్ప విషయమో జర్నలిస్టుగా నాకు తెలుసన్నారు. అంత కష్టాన్ని ఓర్చి ఈ పుస్తకం సమాజానికి అందించడానికి విల్సన్ రావు కి సాహిత్యంపై వున్న ప్రేమే కారణమన్నారు. అధ్యక్షత వహించిన సత్యాజీ మాట్లాడుతూ ఈ పుస్తకంలోని ఇంటర్వ్యూల ద్వారా గొప్ప గొప్ప సాహితీవేత్తల జీవన నేపథ్యం, వారి కష్టాలు, దుఃఖాన్ని ఈ తరం వారు తెలుసుకోవచ్చున్నారు. పుస్తకాన్ని సమీక్షించిన డా.సుంకర గోపాల్ మాట్లాడుతూ రెండు మూడు తరాల సాహితీవేత్తల వృత్తిని, ప్రవృత్తిని రికార్డు చేసిన విల్సన్ రావు చరిత్రలో ఓ పేజీగా రికార్డవుతారన్నారు. ఈ పుస్తకం సాహితీవేత్తలకే కాదు సాధారణ పాఠకులకు కూడా రిఫరెన్స్ గ్రంథంగా ఉపయోగపడుతుందన్నారు. సాహితీవేత్త బండ్ల మాధవరావు మాట్లాడుతూ విల్సన్ రావు సాహిత్యపు అద్దంలోంచి సమాజాన్ని చూస్తున్న ఒక కొత్త చూపుకు ఈ ఇంటర్వ్యూల గ్రంథం తిరుగులేని నిదర్శనమన్నారు. రచయిత విల్సన్ రావు మాట్లాడుతూ 34మంది సాహితీవేత్తల జీవన, సాహితీ నేపథ్యాన్ని అక్షరాలుగా మార్చడంలో తాను పడ్డ కష్టాన్ని వివరించారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి, మల్లెతీగ కలిమిశ్రీ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమాన్ని చొప్పా రాఘవేంద్రశేఖర్ పర్యవేక్షించారు.



## శివయ్య దర్శనానికి పోటెత్తిన భక్తులు

**శ్రీకాళహస్తి,నవంబరు 17 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి శివభక్తులు పోటెత్తుతున్నారు. వరుస సెలవులతో ఆలయం కిట కిట లాడుతోంది. ఆదివారం శ్రీకాళహస్తి 'జన జాతరగా' మారింది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి స్వతహాగా పర్యవేక్షించారు. ఆదివారం సుమారు 30వేల మంది వరకు శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. అభిషేకాలు 84కు చేరుకోగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 52 జరిగినట్లు అధికారులు వివరించారు. సాధారణంగా ఒక కాలానికి అభిషేకాలకు పది మందిని అనుమతిస్తే అభిషేకం జరిగినంత సేపు దర్శించుకోవచ్చు. కానీ అందరికి అవకాశం లెక్కల్లో ఒక్కొక్క కాలానికి కనీసం పాతిక మందిని అనుమతించటంతో గందరగోళ పరిస్థితి చోటు చేసుకుంది.

కాగా ఆదివారం సుమారు 4500 రాహుకేతుదోష నివారణ పూజలు జరిగాయి. ప్రత్యేక విఐపిల పూజలు కూడా 62జరిగాయి. ప్రత్యేక ప్రవేశ టిక్కెట్లు ఆరువేలు అమ్ముడయ్యాయి. సంస్కరణలతో రోజుకు కనీసం రూ.80వేలు ఆదాయం పెరిగిందని ఇఓ టి. బాపిరెడ్డి వివరించారు.

## హెచ్ఆర్సి, యంయస్యంఇ,లోకాయుక్తలను తరలించరాదు

### రౌండ్ టేబుల్ సమావేశంలో అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి నేతలు డిమాండ్



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వివిధ రంగాలకు చెందిన మేధావులు

**అనంతపురం, నవంబరు 17 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్సి), కడప జిల్లాలో కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన కొప్పర్తి యంయస్యంఇ మెగా పార్క్, లోకాయుక్తలను అమరావతికి తరలించడాన్ని రాయలసీమ ప్రాంత రాజకీయ పార్టీలు, మేధావులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి నేతలు, సిపిఐ నేతలు, వివిధ రంగాలకు చెందిన మేదావులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం వారు రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చర్చించారు. ఈ చర్య శ్రీభాగ్ రాయ లసీమ హక్కుల పత్రం స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఏ దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి, అధికార వికేంద్రీకరణ ద్వారానే ప్రాంతాల మధ్య అసమానతలు తొలగిపోతాయని, శ్రీభాగ్ ఒప్పందం, శ్రీకృష్ణ, శివరామకృష్ణన్, బోత్సవ్ లాంటి మేధావులు కమిటీ నివేదికలు ఇదివరకే చెప్పి ఉన్నాయి. ఈ ప్రాంత ప్రజల ఆవేదన, అసహనాన్ని గమనిం చాలి, లేకుంటే మరొక్కసారి రాయలసీమ ఉద్య మం ఉవ్వెత్తున లేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి నేతలు కెవి.రమణ, జి.నాగన్న, ఆర్. రామకృష్ణరెడ్డి, ఎం.వెంకటేసులు, బి.రాజేష్, శ్రీనివాసులురెడ్డి, నాగలింగయ్య, సిపిఎం నేతలు బాలరంగయ్య, టి.రామాంజినేయులు, చామలూ రు రాజగోపాల్, సి.సోమశేఖర్రెడ్డి, జలసాధన సమితి ఆర్.రామ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలులో హైకోర్టు రాయలసీమ ప్రజల హక్కు

### వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, నవంబరు 17 ప్రభాతవార్త బ్యూరో:** కర్నూలులో హైకోర్టు రాయలసీమప్రజల హక్కు అని ప్రస్తుతం ఉన్న లోకాయుక్త, హెచ్ఆర్సిలను ఇక్కడి నుంచి తరలిస్తే మరో ఉద్యమం తప్పదని అనంతపురం జిల్లా వైసిపి అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాయలసీమ వాసిగా చెప్పుకునే చంద్రబాబునాయుడు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. చంద్రబాబు నాయుడు శంకుస్థాపనలకే హంద్రీనీవాను పరిమితం చేశారని, దివంగత నేత వైఎస్ఆర్ సీఎం అయ్యాక హంద్రీనీవా పనులు చేపట్టి 2012 నుంచి కృష్ణ జలాలు రాయలసీమకు తీసుకురాగలిగారన్నారు. నేడు కరువు ప్రాంతమైన రాయలసీమకు హంద్రీనీవా జలాలు వస్తున్నాయంటే అది దివంగత నేత వైఎస్ఆర్ చలవేనని గుర్తు చేశారు. హంద్రీనీవా సామర్థ్యం 3,850 క్యూసెక్కులు ఉంటే ప్రస్తుతం 2,200 క్యూసెక్కులు వస్తున్నాయన్నారు. 6200 క్యూసెక్కులు సామర్థ్యానికి గతంలోని సీఎం జగన్ మోహన్రెడ్డి జీవో జారీ చేసిందని, నేడు మళ్లీ కూటమి ప్రభుత్వం 3,850 క్యూసెక్కులకే పరిమితం చేస్తున్నారని, దీని వల్ల రాయల సీమకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. విలేకర్ల సమావేశంలో వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సాకే చంద్రశేఖర్, నగరాధ్యక్షులు చింతాసోమశేఖర్రెడ్డి, వైసీపీ నాయకులు ఎద్దుల అమర్నాథ్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజుల్లో శ్రీకాళహస్తీశ్వరుని పాలకమండలి

### ఎంఎల్ఏ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి,నవంబరు17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారం రోజుల లోపల పాలక మండలి నియామకం జరగవచ్చునని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్రెడ్డి ప్రకటించారు. దాంతో ఆశావహుల్లో కొత్త ఆశలు చిగురించాయి. గతంలో ధర్మకర్తల మండలిలో 15 మంది సభ్యులు ఉండే వారని ప్రస్తుతం 17 మందిని చేసారన్నారు. కొత్తగా బ్రాహ్మణుల నుంచి ఒకరు, నాయి బ్రాహ్మణుల నుంచి ఒకరిని పాలకమండలిలో తీసుకోవాలని నిర్ణయించినట్లు వివరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పార్టీ కోసం ఆది నుంచి పని చేస్తున్న వారికి సముచిత స్థానం ఉంటుందని సుధీర్రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో ధర్మకర్తల మండలి పగ్గాలు ఎ వరికి అన్నది నిర్ణయించామన్నారు. ఇక సభ్యులకు సంబంధించి కూటమి నాయకులు సర్దుబాటు జరపాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియ వారంలోపల పూర్తి అవుతుందని వివరించారు. బోర్డులో రిజర్వేషన్లతో పాటు మహిళలకు సంబంధించిన రిజర్వే షన్లను ఖరారు చేయాల్సి ఉం దన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కీలక నామినేటెడ్ పదవుల్లో 'శ్రీకాళ హస్తీశ్వరుని ధర్మకర్తల మండలి' ఉంది. ఇక్కడ ఒక్కటే ఆశావహులకు అవకాశం కల్పించుటకు వీలుంటుంది. రెండేళ్ళ పదవి కాలంతో ఏర్పడే ధర్మకర్తల మండలిని ప్రభుత్వాలు వచ్చిన వెంటనే నామినేట్ చేసుకుంటే రెండుసార్లు నియమించుకోవచ్చు. కానీ అధికారంలో ఉండే పార్టీల్లో పదవులకు సంబంధించి ఏకాభిప్రాయంకుదరటం లేదు. దాంతో ఒక సారి మాత్రమే నియమించుకోగల్గుతున్నారు. గతంలో కూడా తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో గోపాలకృష్ణారెడ్డి మంత్రిగా ఉన్నపుడు కూడా రెండవ బోర్డును నియమించుకోలేక పోయారు. కానీ 1999లో నామినేట్ చేసిన బోర్డు రథసారధికి రెండవ సారి 2003లో వివిధ సమీకరణలతో అవకాశం కల్పించారు. కానీ నెలల్లోనే ఎన్నికలు, ప్రభుత్వం మారటం జరగింది. ఇక గత వైకాపా పాలనలో కూడా మొదట బోర్డు నియామకం చేసుకోలేక పోయారు. ఎన్నికలకు రెండు సంవత్సరాల ముందు బోర్డును నియమించారు. రెండవసారి మళ్ళీ మొదటి ఛైర్మెన్కే పగ్గాలు ఇచ్చారు. కానీ ఆయన మూడు నెలల కన్నా ఎక్కువ ఉండలేక పోయారు. ఎన్నికలు జరగటం ప్రభుత్వం అధికారం కోల్పో యింది. ఏ ప్రభుత్వం అయినా శ్రీకాళహస్తీశ్వరుని పాలకమండలి ఒకసారి మాత్రమే నియమిం చుకోల్గుతున్నారు. ప్రస్తుతం శాసనసభ్యుడు ఆశావహులకు ఓ తీపికబురుఅందించారు. మరి శివయ్య సేవాభాగ్యం సభ్యులుగా ఎవరికి వరిస్తుందో వేచి చూడాలి!

## అంతర్రాష్ట్ర దొంగలముఠా అరెస్టు

### రూ.25.74లక్షలు విలువ చేసే బంగారం, మూడు ద్విచక్రవాహనాలు స్వాధీనం
### నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్పీ మణికంఠ



నిందితులను రిమాండు చూపుతున్న దృశ్యం

**పలమనేరు,నవంబరు 17,ప్రభాతవార్త:** గత కొంత కాలంగా చిత్తూరు జిల్లాలో దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగలముఠాను జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం అరెస్టు చేశారు. ఈ మేరకు స్థానిక పలమనేరు డిఎస్పీ కార్యాలయంలో నిందితులను జిల్లా ఎస్పీ రిమాండ్ చూపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని పలు ప్రాంతాలలో వరుస బంగారు ఆభరణాల దొంగతనమే లక్ష్యంగా నేరస్తులు తెగబడుతున్నారని దీనిపై వచ్చిన ఫిర్యాదుల మేరకు పలమనేరు డిఎస్పీ డి.ప్రభాకర్, చౌడేపల్లె సిఐ రామ్భూపాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా బృందాని ఏర్పాటు చేశామన్నారు. ఈ క్రమంలో వచ్చిన సమాచారం మేరకు తంబళ్లపల్లె మండలం, ఏటిగడ్డ కు చెందిన ముద్దం చంద్రశేఖర్(32), రాసురి హరిక్రిష్ణ (24), మదనపల్లెకు చెందిన దాసరి నాగరాజు(38), ఎల్.భాస్కర్(37), కే.పవన్కుమార్(27), బి.కొత్తకోటకు చెందిన పి.బావాజాన్(35), చౌడేపల్లె మండలం మదుకూరు గ్రామానికి చెందిన గుంతలపేట లక్ష్మీపతి(30)లను అరెస్టు చేశామన్నారు. వీరు ఒంటరిగా ఉన్న మహిళలను లక్ష్యంగా చేసుకుని చౌడేపల్లెలో 4, గంగవరంలో 1, ముదివేడు లో 1, రామసముద్రంలో 2, పలమనేరులో 1, రాళ్ళబుదుగురులో 1, బైరెడ్డిపల్లెలో ఒక బంగారు గొలుసులను, గత రెండు సంవత్సరాలుగా బెంగళూరులో ద్విచక్రవాహనాలను చోరీ చేశారని, ఈ మేరకు వారి వద్ద నుండి 3 ద్విచక్రవాహనాలు, రూ.25,74,000లు విలువ చేసే 332 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని నిందితును రిమాండుకు పంపడం జరిగిందన్నారు. పుంగనూరులో వరుస దొంగతనాలకు పాల్పడిన పుంగనూరు మండలం, సుగాలిమిట్టకు చెందిన బుక్క ప్రసాద్ నాయక్(26)ను సైతం అరెస్టు చేసి అతని వద్ద రూ.6లక్షలు విలువ చేసే 69 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.50వేలు విలువ చేసే ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకుని రిమాండుకు తరలించామని తెలిపారు. నానాటికి నూతన పద్ధతులలో ప్రజలను నేరస్తులు మోసం చేస్తున్నారని, ప్రజలు వారి పరిసరప్రాంతాలలో అనుమానితులను గమనిస్తే వెంటనే పోలీసుకు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాలు నానాటికి పెరిగిపోతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తుల నుండి ఫోన్లకు వచ్చే లింకులను నమోదు చేయరాదని అలా చేస్తే నేరస్తులు ఫోన్లను హాక్ చేసి వ్యక్తిగత సమాచారాలతో పాటు బ్యాంకు నగదును సైతంచోరీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ డి.ప్రభాకర్, పలమనేరు డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆచార్య వెలమల సిమ్మనకు 'జ్ఞానజ్యోతి' పురస్కారం

## ఆచార్య వెలమల సిమ్మన్నకు జ్ఞాన జ్యోతి పురస్కారం

**విజయవాడ,నవంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆచార్య వెలమల సిమ్మన్నకు జ్ఞాన జ్యోతి పురస్కారం లభించింది. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఏటా ఇచ్చే జ్ఞాన జ్యోతి పురస్కారం ఆచార్య వెలమల సిమ్మన్నకు ఆదివారం సాయంత్రం జరిగిన ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో జరిగిన ప్రత్యేక సభలో ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మనుషిలో జ్ఞానాన్ని పెంచేది గ్రంథమని, అటువంటి జ్ఞానాన్ని పెంచే అనేక విజ్ఞానదాయక గ్రంథాలు రచించిన ఆచార్య వెలమల సిమ్మన్న ధన్యలన్నారు. ఉత్కృష్ట రచనల ద్వారా భవిష్యత్తు తరాలకు జ్ఞాన జ్యోతులు పంచారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రచయిత సంఘం అధ్యక్షులు డాక్టర్ సి. భవాని దేవి అధ్యక్షతన, ఈ సభ జరిగింది ప్రపంచ తెలుగు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జివి పూర్ణచందు, సాహితీవేత్త గుమ్మాసాంబశివరావు ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం గౌరవసలహాదారులు గబ్బిట దుర్గాప్రసాద్, ఠాగూర్ గ్రంథాలయం అధికారిణి కే.రమాదేవి తదితరులు పాల్గొని వెలమల చేసిన సాహిత్య, భాషా కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని సంఘం ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్, శర్మ సిహెచ్, ఎస్ఎం. సుభాని, నానా, కేజీ రమేష్ తదితరులు నిర్వహించారు.

## శెట్టిబలిజ కార్తీక వన సమారాధనలో ఉద్రిక్తత

### మంత్రి సుభాష్ వ్యాఖ్యలకు దుమారం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబరు 17, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా కాకినాడ పట్టణంలో మెక్లారిన్ స్కూల్ గ్రౌండ్ ప్రాంగణంలో ఆదివారం జరిగిన శెట్టిబలిజ కార్తీక వనసమారాధనలో మంత్రి సుభాష్ వ్యాఖ్యలు దుమారం లేపాయి. వేదికపై కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ఇద్దరు పోటీ చేస్తుంటే కుల సంఘాలు ఒకరికి మద్దతు చేయడం సరికాదన్నారు. వెంటనే ప్రత్యర్థి వర్గం కార్యకర్త నిన్ను ఎవరూ ఆపలేదు కదా అని మంత్రిని ఏకవచనంతో పరుష పదజాలంతో మాట్లాడటం జరిగింది. సుభాష్కు వ్యతిరేకంగా మాట్లాడిన వ్యక్తిని బలవంతంగా పోలీసులు వేదిక నుండి బయటకు తీసుకు వెళ్లిపోయారు. దీంతో ప్రాంగణంలో కొంతసేపు ఇరువర్గాల మధ్య బాహాబాహీ నెలకొంది. ఒకరిపై ఒకరు కుర్చీలు విసురుకున్నారు. సంస్కారం లేని వ్యక్తులను పట్టించుకోవద్దని మంత్రి తన ప్రసంగాన్ని కొనసాగించారు.

ఈసమారాధనలో మాజీ మంత్రి చెల్లు బోయిన వేణుగోపాల కృష్ణ, మాజీ ఎమ్మెల్యే పిల్లికి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంప తులు, మాజీ ఎమ్మెల్సీ రెడ్డి సుబ్రహ్మణ్యం, టిడిపి నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, చప్పిడి వెంకటేశ్వరరావు, పెంకి శ్రీనివాస్ బాబా, మాజీ కార్పొరేటర్ పలివెల గాయత్రి త్రిమూ ర్తులు, మహిళలు, పిల్లలు, శెట్టిబలిజ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ, విజయవాడ, హైదరాబాద్లకు విమాన సర్వీసులు పెంచిన ఏయిరిండియా

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ, విజయవాడ, హైదరాబాద్లకు ఎయిరిండియా విమాన సర్వీసులు పెంచింది. ఏపీ, టీజీ రాష్ట్రాల విమాన ప్రయాణీకులకు ఇది శుభవార్తే! శీతాకాల సర్వీసుల్లో భాగంగా అదనపు సర్వీసులను ఎయిరిండియా ఎక్స్ప్రెస్ ప్రకటించింది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నుంచి అదనపు సర్వీసులను ప్రకటించడంతో ఈ మూడు నగరాలనుంచి వారంలో నడిచే సర్వీసుల సంఖ్య 173 నుండి 250కి పెరిగాయి. కొత్తగా ప్రకటించిన సర్వీసుల్లో హైదరాబాద్-గ్వాలియర్ డైరెక్ట్ సర్వీస్, విశాఖపట్నం-విజయ వాడ సర్వీస్ఉన్నాయి. హైదరాబాద్ నుంచి బెంగళూరు, కోచికి సర్వీసుల సంఖ్యపెంచారు. అలానే హైదరాబాద్ నుంచి సౌదీ అరేబియాలోని మూడు ప్రధాన విమానాశ్రయాలకు ఎయిరిండియా ఎక్స్ ప్రెస్ సర్వీసులు నడుపుతున్నట్లు కంపెనీ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ అంకుర్ గార్గ్ తెలిపారు. విజయవాడ నుంచి అంతర్జాతీయ గమ్యాలకు విమాన సర్వీసులు నడుపుతున్న ఏకైక సంస్థ ఎయిరిండియానే అని ఆయన చెప్పారు. సీజన్ మొత్తం మీద ఈ నగరాల నుంచి సర్వీసుల సంఖ్య 45 శాతం పెరిగినట్లు అంకుర్ గార్గ్ తెలిపారు.

## దయా స్వరూపిణి కనక దుర్గమ్మ:గరికపాటి



**ఇంద్రకీలాద్రి, నవంబరు17, ప్రభాతవార్త:** అమ్మల గన్నమ్మ బెజవాడ దుర్గమ్మ ఎన్ని అవతారాలు ఎత్తినా అవన్నీ లోకరక్షణార్ధమేనని బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు ప్రవచించారు. భక్తుల కష్టాలను తీర్చడానికి దయాస్వరూపిణి అయిన అమ్మవారు అవతరిస్తారని ఆయనచెప్పారు. ఆదివారం రెండోరోజు విజయవాడ కెబిఎన్ కళాశాలలో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఎస్కెపివివి హిందూహైస్కూల్ కమిటీ సంయుక్త నిర్వహణలో జరిగిన శ్రీ కనకదుర్గాలహరి ప్రవచనామృత కార్యక్రమం దుర్గమ్మ వైభవాన్ని చాటుతూ గరికపాటివారి ప్రవచనం కొనసాగింది. అపర శంకరులు జగద్గురువు ఆదిశంకరాచార్య విరచిత కనకదుర్గాలహరి శ్లోకాలను ఆశువుగా వల్లిస్తూ వాటి అర్ధాన్ని సరళభాషలో భక్తులకందిస్తూ మన తల్లి, తండ్రులు ఎలా స్వలాభాపేక్ష లేకుండా మనకు రక్షణ కల్పిస్తారో అలాగే దుర్గమ్మవారు తన బిడ్డలయిన మనలను కంటికిరెప్పలా దయతో కాపాడుతుందన్నారు. దుర్గ నామస్మరణతో కష్టాలన్నీ పటాపంచలవుతాయని వివరించారు. ముందుగా ఈ ప్రవచానమృత కార్యక్రమానికి బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు, ఎస్కెపివివి హిందూ హైస్కూల్ కమిటీ అధ్యక్షుడు టి శేషయ్య, కెబిఎన్ కళాశాల కార్యదర్శి టి శ్రీనివాసు లు జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రవచన కార్యక్రమం అనంతరం గరికపాటి నరసింహారావును ఘనంగా సత్కరించారు. దుర్గమ్మవారి చిత్రపటాన్ని అందించారు.

ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ బిల్వార్చన సేవను ఈనెల 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్ర హోమం రు.1వెయ్యి, ఊంజల్సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

29వ తేదీ మాస శివరాత్రి సందర్భంగా సాయంత్రం 4 గంటలకు 25కెజిల అన్నంతో అన్నాభిషేకం నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. దుర్గమ్మ ఆలయంలో ఆదివారం నాడు ఇఓ కెఎస్ రామారావు నేతృత్వంలో అఖండ ధ్యానయజ్ఞం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**దుర్గమ్మవారికి బంగారుకాసుల పేరు కానుక :** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి ఆదివారం విజయవాడకు చెందిన ఏ సూరిబాబు మరియు కుటుంబసభ్యులు 65గ్రాముల బరువుకల బంగారు కాసుల పేరును కానుకగా అందించారు. అలాగే హైదరాబాద్కు చెందిన మోటుపల్లి సురేష్ మరియు కుటుంబసభ్యులు రు.1లక్షవిరాళమందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనానంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేష వస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

## కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా వాట్సాప్కాల్ చేయండి

### డిసెంబర్ నుంచి నియోజకవర్గంలో పర్యటిస్తా: మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి భరోసా

**అనంతపురం, నవంబరు 17 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలో వైకాపా నాయకులకు ఏ కష్టం వచ్చినా కార్యకర్తలకు అండగా ఉంటానని, తనకు వాట్సాప్ కాల్ చేయండని. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం అనంతపురం జిల్లా కేంద్రంలో ఉన్న తన నివాసంలో పెద్దవడుగూరు నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు నాయకులతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో పెద్దారెడ్డి మాట్లాడుతూ రెండు వర్గాల నుంచి మార్పు కోరుకుంటేనే ఫలితం ఉంటుంది. నేనొక్కడినే మార్పు కోరుకుంటే ఏం లాభం అన్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తాడిపత్రి నియోజకవర్గంలో ఏ మండలంలో కానీ, గ్రామంలోకానీ గొడవలను ప్రోత్సహించ లేదన్నారు. గ్రామాల్లో ఎక్కువ మంది వ్యవసాయంపై ఆధారపడ్డారని, గ్రామాభివృద్ధి కోసం పని చేశానన్నారు.

ఇప్పుడు మండలాల్లో గ్రామాల్లో చిన్న చిన్న విషయాల్లో కూడా తెలుగుదేశం వారు బెదిరింపులకు పాల్పడుతు న్నారన్నారు. ఎక్కడైనా కార్యకర్తలకు ఇబ్బంది కలిగితే మిగతా మండల నాయకులు, కార్యకర్తలు వారికి మద్ధతుగా పోలీస్స్టే షన్ వద్దకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. నేను సం పూర్ణ సహకారం ఇస్తానని పెద్దారెడ్డి తెలిపారు.

18-11Pg7exHMNWJQE.qxd:18-11Pg7exHMNWJQE.qxd 01/01/01 9:42 AM Page 1



# వైద్య, ఆరోగ్య శాఖలో పారదర్శకంగా ఉద్యోగాల భర్తీ

## మాయగాళ్ల మాటలు నమ్మి మోసపోకండి

## నిరుద్యోగులకు మంత్రి దామోదర రాజనర్సింహ సూచన



**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ ఆరోగ్య శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే వారి మాటలు నమ్మి మోసపోవద్దని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ అన్నారు. ఉద్యో గాల భర్తీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని స్పష్టం చేశారు. ఈమేరకు ఆదివారం మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 11 నెలల్లోనే 7 వేల పైచిలుకు పోస్టులను భర్తీ చేసినట్లు తెలిపారు. మరో 2322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు, 732 ఫార్మసిస్ట్, 1284 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు, 435 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, 156 ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టులు, 45 అసిస్టెంట్ ప్రొఫెసర్, 24 ఫుడ్ ఇన్స్‌పెక్టర్ పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. భవిష్యత్తులో మరిన్ని పోస్టులకు నోటిఫికేషన్లు వస్తాయనీ, విద్యార్హతలు, రాతపరీక్షల ఆధారంగా పారదర్శకంగా పోస్టుల భర్తీ జరుగుతుందన్నారు. అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు ఇచ్చి వారిపై ఫిర్యాదు చేయాలన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి మోసం చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా మంత్రి దామోదర హెచ్చరించారు.

**ర్యాగింగ్ బాధ్యులపై కఠిన చర్యలు**

ఖమ్మం మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ ఘటనపై మంత్రి దామోదర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ర్యాగింగ్ పేరిట విద్యార్థులు భవిష్యత్ పాడు చేసుకోవద్దని సూచించారు. ఈ అంశంపై మంత్రి దామోదర ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ర్యాగింగ్ వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కలిగించాలనీ, అన్ని కాలేజీల్లో ఈమేరకు కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. తమ జూనియర్లతో సీనియర్లు ఫ్రెండ్లీగా ఉండలి తప్పితే ర్యాగింగ్ పేరిట వారిని భయభ్రాంతులకు గురి చేయొద్దన్నారు.

**108 సేవలను బలోపేతం చేస్తున్నాం**

రాష్ట్రంలో 108 సేవలను బలోపేతం చేసేందుకు సీఎం రేవంత్ నేతృత్వంలో వైద్య, ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టిందని మంత్రి దామోదర వెల్లడించారు. అత్యవసర సమయాల్లో పేదలకు వైద్య సేవలు అందించే 108 అంబులెన్స్ సేవలను గిరిజన, గ్రామీణ ప్రాంతాలతో పాటు అర్బన్, పట్టణ ప్రాంతాలలో ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో 108 నంబరుకు సమాచారం ఇచ్చిన వెంటనే విషన్ ఆఫ్ సేవింగ్ లైవ్స్‌లో భాగంగా అత్యల్ప సమయంలో ఘటనా స్థలికి చేరుకుని ప్రథమ చికిత్స అందిస్తూ దగ్గరలోని ఆసుపత్రికి తరలిస్తారన్నారు. దీనికి సంబంధించి భౌగోళికంగా నెట్‌వర్క్‌ను రూపొందిస్తున్నామని మంత్రి దామోదర వెల్లడించారు.

# జోరందుకున్న సమగ్ర కుటుంబ సర్వే

## 58 శాతం పూర్తి..

## ములుగు 87.1శాతం, నల్లగొండ 81.4శాతం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 17:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే 2024) విజయవంతంగా సాగుతోందని ప్రభుత్వం ఆదివారంనాడు వివరాలను తెలిపింది. అన్ని వర్గాల సంక్షేమం, సామాజిక సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వే దేశమందరి దృష్టిని ఆకర్షిస్తోందని పేర్కొంది. నవంబర్ 6న ప్రారంభమైన ఈ సర్వే.. 12 రోజుల్లోనే సగానికిపైగా పూర్తయింది. ఆదివారం (నవంబర్ 17) నాటికి 58.3 సర్వే పూర్తయింది. సర్వేలో ముందుగా నవంబర్ 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఇళ్ల గణనను ప్రభుత్వం చేపట్టింది. సర్వేలో బాగంగా రాష్ట్రంలో మొత్తం 1,16,14,349 ఇళ్లను గుర్తించింది. నవంబర్ 9వ తేదీ నుంచి ఇంటింటి వివరాల సర్వే ప్రారంభించింది. మొత్తం రాష్ట్రంలో ఇప్పటివరకు 67,72,246 గృహాల సర్వే పూర్తయింది. జిల్లాల వారీగా సర్వేలో పురోగతిలో ములుగు(87.1శాతం), నల్లగొండ(81.4శాతం) జిల్లాలు ముందంజలో ఉన్నాయి. జనగాం(77,6శాతం), మంచిర్యాల (74.8శాతం), పెద్దపల్లి(74.3శాతం) తర్వాత వరుసలో ఉన్నాయి. జనసాంద్రత ఎక్కువగా ఉన్న గ్రేటర్ హైదరాబద్ సిటీలో ఇప్పటి వరకు 38.3శాతం సర్వే పూర్తయింది.

నవంబర్ 17 నాటికి సర్వే పూర్తయిన ఇండ్లు:గ్రామీణం: 64,41,183, పట్టణం-51,73,166,మొత్తం-1,16,14,349, బ్లాకులు: గ్రామీణం-52,493,పట్టణం-40,408,మొత్తం-92,901,ఎన్యుమరేటర్లు: గ్రామీణం-47,561,పట్టణం-40,246,మొత్తం: 87,907,పర్య వేక్షకులు: గ్రామీణం-4,947,పట్టణం-3,841,మొత్తం-8788

# బస్సులో ప్రయాణికురాలికి అస్వస్థత

## ఆర్టీసీ సిబ్బంది ఉదారత

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త :** బస్సులో తీవ్ర అస్వస్థతకు గురైన ఓ ప్రయాణికురానికి సకాలంలో ఆసుపత్రికి తరలించి టీజీ ఆర్టీసీ సిబ్బంది తమ ఉదారతను చాటుకున్నారు. హైదరాబాద్ కల్వకుర్తి రూట్ బస్సులో ఆదివారం నందిని అనే మహిళ ప్రయాణిస్తుండగా, బస్సు తుక్కుగూడ సమీపంలోకి రాగానే ఆమెకు తీవ్రమైన కడుపు నొప్పి వచ్చింది. ఈ విషయాన్ని గమనించిన కల్వకుర్తి డిపో కండక్టర్ శశికళ ఆర్టీసీ డ్రైవర్ అంజయ్యను అప్రమత్తం చేసింది. బస్సును ఆపించి అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. అంబులెన్స్‌లో ఆమెను కడ్తాల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ప్రయాణికురాలి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. బస్సులో కడుపునొప్పితో బాధపడుతున్న ప్రయాణికురాలికి సకాలంలో వైద్యం అందేలా చొరవ తీసుకున్న కల్వకుర్తి డిపో కండక్టర్ శశికళ, డ్రైవర్ అంజయ్యను టీజీ ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ ప్రశంసించారు. ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించడంతో పాటు మానవత్వం చాటుకోవడంలోనూ తామేమీ తక్కువ కాదన్నట్లు ఆర్టీసీ సిబ్బంది నిరూపిస్తుండటం సంతోషదాయకమని ఈ సందర్భంగా సజ్జనార్ పేర్కొన్నారు.

# సన్నాలకు నేటి నుండి రూ.500 బోనస్ చెల్లింపు

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం అమ్మకాలు నెమ్మదిగా జోరందుకున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల మేర బోనస్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించి సన్న రకం ధాన్యం అమ్మిన రైతుల బ్యాంకు ఖాతాల్లో ఈ నెల 18వ తేదీ నుండి బోనస్ సొమ్ములు జమకానున్నాయి. ఇందుకు గాను ఇప్పటికే ఆర్థిక శాఖ నిధులు విడుదల చేసిన నేపథ్యంలో అధికారులు వాటిని రైతులకు చెల్లించేందుకు చర్యలు చేపట్టారు. దీనికి గాను కోటి రూపాయల చెక్కులపై అధికారులు సంతకాలు చేశారు. ఈ మొత్తం రైతుల ఖాతాల్లో సన్న రకం ధాన్యం సబ్సిడీ కింద చెల్లించనున్నారు. ఇప్పటికే అధికారులు దీనికి ట్రైయర్ రన్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఈ నెల 11వ తేదీన శాంపిల్‌గా ఓ రైతు అమ్మిన సన్న రకం ధాన్యానికి అతని ఖాతాలో క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్‌గా మొత్తం 30 వేల రూపాయలను జమ చేశారు.

# విద్యుత్ సబ్సిడీగా రూ.180.62 కోట్లు విడుదల

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ జ్యోతి పథకంలో భాగంగా ఉచిత విద్యుత్ నిమిత్తం ఈ నెలకు సంబంధించి ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు కలగిన గృహాల యజమానులకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ నిమిత్తం ఈ నంబరు నెలకుగాను సబ్సిడీ కింద ప్రభుత్వం 180.62 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తాన్ని రాష్ట్రంలోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు చెల్లించనుంది. ఈ నెలకు సంబంధించి గృహాలకు నెలకు 200 యూనిట్ల వినియోగదారులకు జీరో బిల్లులను ఇప్పటికే పంపిణీ సంస్థలు అందచేశాయి. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 50 లక్షల మంది గృహ వినియోగదారులు ప్రయోజనం పొందుతున్నారు. వీరికి ఇప్పటి వరకూ 1,200 కోట్ల రూపాయల మేర విద్యుత్ బిల్లుల రాయితీ లభించింది.

# నాగిల్లలో రెండు హత్యలు

**మాడ్గుల, నవంబరు 17, ప్రభాతవార్త :** మాడ్గుల మండలం నాగిల్ల గ్రామంలో ఆదివారం జరిగిన దాడుల్లో ఇద్దరు వ్యక్తులు హత్యకు గురైనట్లు సమాచారం. నాగిల్లకు చెందిన బర్కం యాదయ్య అనే వ్యక్తి గత పదేండ్ల కిందట భార్యను గొడ్డలితో నరికి హతమార్చిన కేసులో జైలుకు వెళ్ళి గత యేడాది కిందటే బయటకువచ్చినట్లు స్థానికులు తెలిపారు. కాగా ఆదివారం నాగిల్లలో జరిగిన ఓ వివాహంలో పాల్గొనేందుకు వచ్చిన తన భార్య సోదరుడు మేడిపల్లికి చెందిన గడ్డం శ్రీను అనే వ్యక్తి యాదయ్యను పరామర్శించడానికి వెళ్ళగా శ్రీనుపై గొడ్డలితో దాడిచేయడంతో అతడు అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిసింది.

విషయం తెలుసుకున్న మృతుడి కుటుంబీకులు, బంధువులు నాగిల్లకు చేరుకొని జరిపిన దాడిలో యాదయ్య కూడ మృతిచెందినట్లు సమాచారం. కాగా ఆదివారం రాత్రి వరకు యాదయ్య, శ్రీను మృతదేహాలు గ్రామంలోనే ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

# ముగియనున్న విద్యుత్ ఒప్పందాలు

## గడువు తీరనున్న 4684 మెగావాట్ల సరఫరా

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యుత్ సరఫరా నిమిత్తం వివిధ సంస్థలో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు త్వరలో ముగియనున్నాయి. ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరం నుండి 2028-29 వరకూ దశల వారీగా 4684 మెగావాట్ల విద్యుత్ సరఫరా ఒప్పందాల కాల పరిమితి పూర్తవుతున్నాయి. రాష్ట్ర విద్యుత్ అవసరాలను తీర్చేందుకు ఇతర రాష్ట్రాల్లోని పవర్ ప్లాంట్లతో కుదుర్చుకున్న అగ్రిమెంట్ల కాల పరిమితి సమీపిస్తోంది. పవర్ ప్లాంట్లతో చేసుకున్న ఒప్పందాల్లో ప్రధానమైన ప్రాజెక్టుల గడువు మూడేళ్ల లోపుగా ముగియనున్నాయి. ఇందులో భాగంగా 2024-25 సంవత్సరంలో 2284 మెగావాట్లు, 2025-26 సంవత్సరంలో 2,400 మెగావాట్లకు సంబంధించి సంబంధిత సంస్థలతో చేసుకున్న ఒప్పందాలు ముగుస్తున్నాయి. అలాగే వీటితో పాటుగా, మరో 2899 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఒప్పందాల కాలపరిమితి కూడా ముగియనున్నాయి.

ఇందులో భాగంగా 2026-27 సంవత్సరంలో రామగుండం యూనిట్-7కు సంబంధించి 87.86 మెగావాట్ల ఒప్పందం ముగుస్తోంది. అలాగే 2028-29 సంవత్సరంలో 583.9 మెగావాట్ల సింహాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు ఒకటో దశ ఒప్పందం కూడా ముగియనుంది.

ఇక ఏడాది కాలంలో ఛత్తీస్‌ఘడ్‌తో 1000 మెగావాట్ల విద్యుత్ సరఫరా ఒప్పందం 2028-29 సంవత్సరానికి పూర్తికానుంది. ఆ నేపథ్యంలో రాష్ట్ర సర్కార్ అప్రమత్తమైంది. ఈ లోపుగా రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలనే దిశగా చర్యలు చేపట్టినట్లు అధికవర్గాలు వెల్లడించాయి.

# ఆలౌట్‌లు, మస్కిటోకాయల్స్‌తో నిర్వాసితుల సమస్యలు తెలియవు

## మూసీ కలుషిత పరిసరాల్లోని నివాసితులది దుర్భర జీవితం

## ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** ఆల్ ఔట్‌లు, మస్కిటో కాయల్స్ తో పకడ్బందిగా బిజెపి నాయకులు మూసీ నిద్ర కార్యక్రమం చేస్తే నిర్వాసితుల సమస్య తెలియవని ఐటి పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళకత శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లా డుతూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నిజాయితీగా నిద్రకు వెళితే ఆ ప్రాంత వాసుల సమస్యల తెల్సి వచ్చేదని అన్నారు.

నిర్వాసితుల సమస్యలు నిజంగా తెలుసుకోవాలంటే ఆల్‌ఔట్లు, కాయిల్స్ అవసరమా అని ఆయన ప్రశ్నించారు. కలుషితమైన నీరు, గాలి మధ్య మూసి పరిసరాలలో నివాసితులు దుర్భర జీవితం గడుపుతున్నారని ఆయన ఆవేదన చెందారు. మూసి నిర్వాసితుల కష్టాలు తెలవాలంటే అక్కడికి వెళ్ళి ఉండాలని సిఎం అన్నారు. రాష్ట్రంలోని నిందలు వేస్తే మహారాష్ట్రలో ఓట్లు వస్తాయని మూసి నిద్రను ఎంచుకున్నారని శ్రీధర్‌బాబు ఎద్దేవా చేశారు. మంచినీరు మంచి ఇల్లు ఉపాధి కల్పించాలని ప్రభుత్వం చూస్తుందని ఆయన తెఇపారు.

ఓట్లువేసి గెలిపించిన ప్రజలకు మంచి భవిష్యత్ ఇవ్వాలనే ఆలోచన చేయకుండా ఎంపిగా ఎమ్మెల్యేలుగా గెలిచిన వారే ప్రక్షాళనకు అడ్డుపడుతున్నారని దుద్దిళ్ళ విమర్శించారు. గోడలు కడితే సరిపోతుందని బిజెపి నాయకులు అంటున్నారు డిపిఆర్ శాస్త్రీయంగా రానివ్వండి గోడలే కట్టాలో ఇంకేం చేయాలో సలహాలు ఇవ్వండి అని ఆయన అన్నారు. నిద్రపూర్తి చేసిన వెంటనే ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదని మంత్రి బాబు హితవు చెప్పారు.

# కాళేశ్వరం నీళ్లు లేకున్నా.. రికార్డుస్థాయిలో పంట

## బిఆర్ఎస్ తప్పుడు ప్రచారం పటాపంచలైంది:

## ఎక్స్ వేదికగా సిఎం రేవంత్‌రెడ్డి ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 17:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా కీలక పోస్ట్ పెట్టారు. రాష్ట్రంలో ఈ ఏడాది అత్యధికంగా వరి పంట సాగు జరిగిందని చెప్పారు. అసలు కాళేశ్వరం ప్రాజెక్టుతో సంబంధం లేకుండానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత తొలిసారి రికార్డు స్థాయిలో వరిధాన్యం పండిందని సిఎం తెలిపారు. ఈ సంవత్సరంలో 66.77లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగైందని, 153 లక్షల టన్నుల ఉత్పత్తి వచ్చిందనే వార్తను ఎక్స్ లో పోస్ట్ చేశారు. కాళేశ్వరం వల్లే తెలంగాణలో వరిసాగు పెరిగిందన్న బిఆర్ఎస్ తప్పుడు ప్రచారం పటాపంచలైంది. కాళేశ్వరంలో మేడిగడ్డ కుంగి... నీటి నిల్వ చేసే పరిస్థితి లేకపోయినా... ఎన్డీఎస్ఏ సూచన మేరకు అన్నారం, సుందిళ్లలో నీటిని నిల్వ చేయకపోయినా... కాళేశ్వరంతో సంబంధం లేకుండా తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి రికార్డు స్థాయిలో వరి ధాన్యం పండింది. ఇది తెలంగాణ రైతుల ఘనత.. వారి శ్రమ, చెమట, కష్టం ఫలితం తెలంగాణ రైతు దేశానికే గర్వకారణం. ఈ ఘనత సాధించిన ప్రతి రైతు సోదరుడికి హృదయపూర్వక అభినందనలు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాగా, గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాళేశ్వరంలోని ప్రధాన బ్యారేజీ మేడిగడ్డ ప్రాజెక్టు మూడు పిల్లర్లు కుంగిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టు కూలిపోయే ప్రమాదం ఉందని ఇంజినీరింగ్ నిపుణులు చెప్పడంతో నీటిని నిల్వ చేయకుండా కిందకు వదిలేశారు. ఈ ప్రాజెక్టులో అవినీతి జరిగిందని.. నాణ్యత లోపంతోనే పిల్లర్లు కుంగినట్లు ఆరోపణల నేపథ్యంలో ప్రస్తుతం కమిషన్ వేసి ప్రభుత్వం దర్యాప్తు చేస్తోంది.

# రైతుల ఖాతాల్లో రూ.33 కోట్ల బోనస్

## వెయ్యికోట్లు బోనస్ కోసం విడుదల చేసిన మా ప్రభుత్వం

## రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ, కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రైతుల నుంచి 12.29 లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం సేకరించారని ఇందులో 2,.76లక్షల మెట్రిక్ టన్నులు సన్నాలని దీని కోసం రూ.33 కోట్లు బోనస్‌గా రైతులకు ఖాతాలో వేశామని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి తెలిపారు. గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ ధాన్యం సేకరణఖు రూ.30వేల కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్వేష్ వివరించారు. సన్నాలకు బోనస్ ప్రకటించడంతో క్వింటాల్‌కు బహిరంగ మార్కెట్‌లో కూడా వ్యాపారులు రైతులకు మూడు వేల రూపాయలు చెల్లించడానికి సుముఖత వ్యక్తంచేశారని ప్రభుత్వం నుంచి పోటీ కారణంగా రైతులకు లాభం జరుగుతోన్నదని అన్వేష్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తుంటే చూసి ఓర్వలేక పోతున్నారని బిజెపి బిఆర్ఎస్ పార్టీలు తోడు దొంగలని ఇద్దరి కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని ఎఫ్‌సిఐ నిబంధనల ప్రకారం లేని వాటికి కూడా తెలంగాణ ప్రభుత్వం 2800 రూపాయలు క్వింటాల్‌కు ధర చెల్లిస్తున్నదని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం నంబరు 16నాటికి పోయిన ఏడాది కేవలం 11.45లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసిందని మేం 0.84లక్ష మెట్రిక్‌టన్నులు అధికంగా కొనుగోలు చేశామని ఆయన తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకపోయినా పంటలు అధికంగా పండినాయని ఈ సీజన్‌లో 155 లక్షల మెట్రిక్‌టన్నులు ఉత్పాదన చేశారని తెలిపారు. కాంటా పెట్టిమూడురోజుల్లోనే బోనస్ ఎమ్మెస్పీ కలిపి ఇస్తున్నామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నెలలకమానం కొనుగోలు చేసినధాన్యం ధర ఇవ్వకుండా వేధించేవారిని ఆయన తెలిపారు. ఇప్పటికే మా ప్రభుత్వం ఐదువందల బోనస్ చెల్లించడానికి వెయ్యికోట్లు విడుదల చేసిందని ఆయన తెలిపారు. గతంలో కెసిఆర్ సన్నాలకు బోనస్ ప్రకటించకపోగా వరి వేస్తే ఉరే అని భయపట్టారని ఆయన తెలిపారు.

# అందుబాటులో రైతు బీమా మొబైల్ యాప్

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రైతు బీమా పథకాన్ని సక్రమంగా అమలు చేసేందుకు గాను ప్రత్యేకంగా ఒక మొబైల్ యాప్‌ను వ్యవసాయ శాఖ అందుబాటులోకి తీసుకొస్తోంది ఈ యాప్‌తో పథకం అమలులో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను నివారించి, సజావుగా అమలు చేయవచ్చని భావిస్తోంది. రాష్ట్రంలోని 18 నుండి 60 ఏళ్ల లోపు వయసు ఉన్న రైతులు ఏ కారణం వల్ల మృతి చెందినా, సంబంధిత కుటుంగానికి 5 లక్షల రూపాయల చొప్పున సాయం అందిస్తోంది. అయితే కొన్ని సాంకేతిక సమస్యతో 10 శాతం మంది రైతు కుటుంబాలకు ఈ పథకంలో సాయం అందడం లేదు. ప్రధానంగా వయో పరిమితి, ఆధార్‌లో తప్పులు, నామినీ పేర్లు సరిగా లేకపోవడం, బ్యాంక్ ఖాతల నెంబరులో పొరపాట్లు, మరణ ధృవీకరణ పత్రాల జాప్యం, నామినీ వివరాలు సక్రమంగా లేకపోవడం వంటి కారణాలతో రైతు కుంటుంబాలకు బీమా పరిహారం అందడం లేదు. వీటితో పాటు బీమా పరిధిలోకి కొత్త రైతుల నమోదులోనూ సమస్యలు ఎదురవుతున్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని ఈ పథకాన్ని మరింత పటిష్టంగా, సమస్యలు లేకుండా ఉండేలా యాప్‌ను అందుబాటులోకి తీసుకురానుంది.




# మిస్డ్‌కాల్ చేయండి.. సమగ్రకుటుంబ సర్వేపై అనుమానులు నివృత్తి చేసుకోండి

## టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే పై ఏలాంటి అనుమానాలు ఉన్నా నివృత్తి చేసుకోవడానికి 7289087272ని ఏర్పాటు చేశామని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఆదివారం గాంధీభవన్‌లో ఇంటింటి సమగ్ర కుటుంబసర్వే మిస్డ్‌కాల్ నెంబరు పోస్టరును టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఆవిష్కరించారు. గాంధీభవన్‌లో రుద్ర సంతోష్ పర్యవేక్షణలో కనెక్ట్‌సెంటర్ టీమ్‌తో రోజుకు 200 మందికి పైగా సందేహాలను నివృత్తి చేస్తూ సేవలు అందించేలా ఏర్పాటు చేశామని బొమ్మ మహేష్ తెలిపారు. రాబోయే 15 రోజుల్లో 30వేల కార్యకర్తలతో నేరుగా అనుసంధానం చేసేలా ప్రణాళిక రూపొందించామని ఆయన తెలిపారు. ఇప్పటికే సుమారు 15వేల మందితో సమన్వయం చేస్తూ సర్వే ప్రాముఖ్యతలను సందేశాలను నివృత్తిచేయడం జరిగింది. మిస్డ్‌కాల్ చేస్తే మీకు దిశ నిర్ధేశించడానికి మా కార్యకర్తలు ఎప్పుడు తోడుగా ఉంటారని ఆయన తెలిపారు.

# మెడికల్ కాలేజీల్లో మళ్లీ జడలు విప్పుతున్న ర్యాగింగ్ భూతం

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మెడికల్ కాలేజీల్లో మళ్లీ ర్యాగింగ్ భూతం జడలు విప్పుతోంది. ఇతర రాష్ట్రాలకు చెందిన జూనియర్ విద్యార్థులను కొందరు సీనియర్లు ర్యాగింగ్ పేరిట వికృత చేష్టలు చేసేలా పురిగొల్పడం, అశ్లీల పుస్తకాలను బిగ్గరగా చదవాలని కోరడం, మద్యం, సిగరెట్లు అలవాటు చేసుకోవాలని బలవంత పెట్టడం వంటివి ఎక్కువవు తున్నాయి. రాష్ట్రంలో ఇదివరకటితో పోలిస్తే ప్రస్తుతం మెడికల్ కాలేజీల సంఖ్య భారీగా పెరగడం, ఈ కారణంగా ఇతర రాష్ట్రాల కు చెందిన విద్యార్థులు ఇక్కడ చేరుతుండడం, దీనిని ఆసరగా తీసుకుంటున్న కొందరు సీనియర్లు ఇష్టానుసారం వ్యవహరించడం ఎక్కువవు తోంది. కాగా ఈ తరహా ఘ టనలను మెడికల్ కాలేజిల యాజమాన్యాలు దాచిపెడుతున్నాయనే ఆరోపణలు న్నాయి. ఒకటి అర సందర్బాలలో తప్పించి మెజారిటీ ఘటనల్లో ర్యాగింగ్ ఘటనలు వెలుగు చూడడం లేదని బాధిత విద్యార్థులు చెబుతున్నారు. నల్లగొండ జిల్లాలోని మెడికల్ కాలేజితో పాటు పాలమూరు కాలేజిలో తాజాగా వెలుగుచూసిన ర్యాగింగ్, అ ంతకు ముందు ములుగు మెడికల్ కాలేజిలో బయటకు వచ్చిన ర్యాగింగ్ ఈకోవలోకి చెందిన వేనని చెప్పాలి. ర్యాగింగ్‌ను సుప్రీం కోర్టు నిషేధించి చాలాకాలం అయ్యింది. అయితే ఈ భూతం తరచూ ఏదో ఒక రూపంలో కోరలుచాస్తూ జూనియర్లను వేధించడం, ఇబ్బందులకు గురిచేయడం చేస్తూనే వుంది. ఇంజినీరింగ్ కాలేజీలతో పోలిస్తే మెడికల్ కాలేజీలలో ర్యాగింగ్ కల్చర్ కొంత ఎక్కువనేది బహిరంగ రహస్యం. మెడికల్ కాలేజీలు తక్కు వగా వుండడం, విద్యార్థులు కూడా తక్కువగానే వుంటుండడం వంటి కారణాలతో పాటు అనేక కారణాల వల్ల ర్యాగింగ్ నేటికీ కొన సాగుతూనే వుంది. అప్పటి వరకు ఇంటర్ చదివి నీట్‌లో మంచి ర్యాంక్ సాధించి వైద్య విద్యార్థులుగా కొత్తగా కాలేజీల్లో చేరుతున్న అబ్బాయిలు, అమ్మాయిలను వారి సీనియర్లు ర్యాగింగ్ పేరిట వేధిం చడం కఠిన చట్టాలు అమల్లోకి వచ్చిన తరువాత కూడా కొనసాగుతుండడం సర్కారీ విభాగాల వైఫల్యంగా చెప్పాలి.

## సీనియర్ల నిర్వాకాలను దాచిపెడుతున్న యాజమాన్యాలు

మెడికల్ కాలేజీలో ర్యాగింగ్‌ను నివారించేందుకు యుజిసి కఠిన నిబంధనలను తీసుకువచ్చిందనేది తెలిసిందే. ప్రతీ కాలేజీలో యాంటీ ర్యాగింగ్ కమిటీనిచ యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్‌ను, యాంటీ ర్యాగింగ్ సెల్‌ను ఏర్పాటు చేయాల్సి వుంది. అన్ని విద్యా సంస్థల్లో కీలక విభాగాలు, విద్యార్థుల హాస్టళ్ల వద్ద సిసి టివిలు వుండాల్సి వుంది. ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా విద్యార్థులకు అవగాహ న కలిగించడంపై వర్క్‌షాప్‌లు నిర్వహించాల్సి వుంది. కానీ చాలా కాలేజీల్లో ఇవన్నీ తూతూ మంత్రంగా వున్నాయని, నిబంధనల ప్రకారం వుండాల్సినవి కూడా అనే కచోట్ల లేవని సమాచారం.

మెడికల్ కాలేజీల్లో జూనియర్లను సీనియర్లు అనేకసార్లు వేధింపులకు గురిచేస్తున్న ఘటనలు వెలుగు చూస్తుండడం విదితమే. ఇది కూడా ర్యా గింగ్‌లో బాగమేనని వైద్యులు చెబుతున్నారు. వరంగల్ మెడికల్ కాలేజీల్లో రెండేళ్ల క్రితం హైదరాబాద్‌కు చెందిన ఓ గిరిజన వైద్య విద్యార్థినిని సీనియర్ వేధించడంతో ఆమె ఆత్మహత్యకు పాల్పడడం అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ ఘటనలో వేధింపులకు పాల్పడ్డ సీనియర్‌ను అరెస్టు చేసినా, ఇటువంటి ఘటనలు నే టికీ ఆగకుండా కొనసా గుతూనే వుండడం విశేషం. ఇక తాజాగా నల్లగొండ వైద్య కళాశాలలో కేరళకు చెందిన జూనియర్ విద్యార్థులను కొందరు సీనియర్లు వేధించడం క లకలం రేపింది. దీనిపై విచారణ జరిపిన యాజమాన్యం కొందరు సీనియర్లు మద్యం మత్తులో జూనియర్లను ర్యాగింగ్ చేశారని తేల్చింది. దీనికి కారకులైన ముగ్గురు సీనియర్లతో పాటు ఒక వైద్యుడిపై యాజమాన్యం వేటు వేసింది. ఇటువంటిదే పాలమూరు కాలేజి, ములుగు కాలేజీలోనూ జరిగింది. గత ఏడాద గాంధీ, కాకతీయ మె డికల్ కాలేజీల్లోనూ ర్యాగింగ్ ఉదం తాలు వెలుగు చూశాయి. రాష్ట్రంలో నెల రోజుల క్రితం మెడికల్ కాలేజిలలో మొదటి సంవత్సవరం తరగతులు మొదలయ్యాయి. ఇదే అద నుగా రెండవ, మూడవ సంవత్సరం విద్యార్థులు కొత్తవారిని ర్యాగింగ్ పేరిట టార్చర్ పెడుతున్నారని వార్తలు రాసాగాయి. కొందరు సీనియర్లు జూనియర్లను అర్ధరాత్రి దాటిన తరువాత, తెల్లవారుజామున తమ గదులకు పిలిపించి ర్యాగింగ్ పేరిట అడ్డగోలు పనుతు చేయిస్తున్నారని సమాచారం. కొన్నిచోట్ల అశ్లీల పుస్తకాలను బిగ్గరగా చదవాలని కోరుతున్నారని తెలిసింది. వీటికి భిన్నంగా ఖమ్మం మెడికల్ కాలేజిలో ఓ విద్యార్థికి అసిస్టెంట్ ప్రొఫెసర్ గుండు గీయించిన ఉదంతం సంచల నం రేపింది. హెయిర్ కటింగ్ చైనీయుల తరహాలో వుండడంతో ఆగ్రహించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ సదరు విద్యార్థికి గుండు గీయించగా దీనిపై బాధితుడు కాలేజి యాజమాన్యానికి ఫిర్యా దు చేశా డు. ఈ ఫిర్యాదుమేరకు సదరు అసిస్టెంట్ ప్రొఫె సర్‌ను విధుల నుంచి తప్పించి, విచారణ చేబట్టారు. ఈ తరహా ఘటనలను పూర్తిగా నిలువరించేందుకు వైద్యశాఖ మరింత పగడ్బందీగాచర్యలుచేబట్టాల్సిన అవసరం వుంది.

# రాష్ట్రంలో 40 వేల మెగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ

## ఎనర్జీ పాలసీ-2024 ఖరారు

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చే పదేళ్లలో 40,400 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్‌ను కొత్తగా అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2034-35 ఆర్థిక సంవత్సరం నాటికి ఈ మేరకు పవన, సౌర, పంప్డ్ స్టోరేజ్‌తో కూడిన రెన్యువబుల్ ఎనర్జీని ఉత్పత్తి చేసేందుకు అవసరమైన సామర్థ్యం కలిగిన యూనిట్లను ఏర్పాటు చేయనుంది.

అధికారవర్గాల సమాచారం ప్రకారం దీనికి సంబంధించి పునరుత్పాదక విద్యుత్ పాలసీ-2024ను ఖరారు చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో 10 వేల మెగావాట్ల మేర పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉంది. దీన్ని పదేళ్లలో 50400 మెగావాట్లకు చేయలని లక్ష్యంతో ప్రణాళికను రూపొందించింది. రాష్ట్రంలోని రిజర్వాయర్లపై ఫ్లోటింగ్ సోలార్ యూనిట్లను ఏర్పాటు చేసేందకు ప్రభుత్వం ప్రాధాన్యతన ఇవ్వనుంది. రాష్ట్రంలో ప్రభుత్వ భూముల్లో నామ మాత్రపు అద్దెతో డెవలపర్లు, ప్రైవేటు సంస్థలు, వ్యక్తులకు 10 శాతం రేటుతో లీజు ఇవ్వడం ద్వారా పునరుత్పాదక ఇంధన విద్యుత్ ఉత్పత్తి యూనియట్లను ఏర్పాటు చేయించనుంది.

టారిఫ్ ఆధారిత కాంపిటేటివ్ బిడ్డింగ్ ద్వారా పవన, సోలార్, పంప్డ్ స్టోరేజీ పద్ధతిలో యూనిట్ల ఏర్పాటు బాధ్యతలను ప్రైవేటు వ్యక్తులు, సంస్థలకు అప్పగించనుంది.

డెవలపర్లు రాష్ట్రంలో పవన, సోలార్, పంప్డ్ స్టోరేజీ ల ద్వారా విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకుని, తద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్‌ను ప్రవేటు సంస్థలకు ఓపెన్ యాక్సస్ ద్వారా విక్రయించుకునే అవకాశాన్ని కల్పించనుంది.

# భారత్ మహిళల హాకీ జట్టు జైత్రయాత్ర

## 3-0తో చైనా ఓటమి



ఢిల్లీ: సొంతగడ్డపై భారత మహిళ హాకీ జట్టు తమ జైత్రయాత్రను కొనసాగిస్తోంది. ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్‌లో వరుసగా నాలుగో విజయం నమోదు చేసింది. పారిస్ ఒలింపిక్స్ రజత పతక విజేత చైనా జట్టుతో బీహార్‌లో జరిగిన నాలుగో రౌండ్ లీగ్ మ్యాచ్‌లో భారత్ జట్టు 3-0 గోల్స్ తేడాతో గెలిచింది. భారతన తరపున సంగీత కుమారి 32వ నిముషంలోను, కెప్టెన్ సలీమా టెటె 37వ నిముషంలోను, దీపిక 60వ నిముషంలో ఒక్కో గోల్ సాధించారు. మ్యాచ్ మొత్తంలో భారత్ జట్టుకు 5 పెనాల్టీ కార్నర్లు లభించాయి. ఇందులో చివరిదైన 5 పెనాల్టీ కార్నర్‌ను దీపిక గోల్‌గా మలిచింది. తమకు లభించిన ఏకైక పెనాల్టీ కార్నర్‌ను చైనా జట్టు వృథా చేసుకుంది. ఈ మ్యాచ్‌లో భారతన జట్టుకు ఆరంభంలో గట్టి పోటీ లభించింది. తొలి రెండు క్వార్టర్లు ముగిసే సరికి ఒక్క గోల్ కూడా నమోదు కాలేదు. మూడో క్వార్టర్లో భారత్ క్రీడాకారిణులు ఒక్కసారిగా విజృంభించి 5 నిముషాల వ్యవధిలో 2 గోల్స్ సాధించారు. చివరి నిముషంలో దీపిక గోల్‌తో భారత్ విజయం సంపూర్ణమైంది. ఇక ఇతర నాలుగో రౌండ్ లీగ్ మ్యాచ్‌ల్లో జపాన్ 2-1తో మలేషియాపైనా, కొరియా 4-0తో థాయ్‌లాండ్‌పై గెలిచాయి. కాగా ఆరు జట్ల మధ్య లీగ్ కమ్ నాకౌట్ పద్దతిలో ఈ టోర్నీని నిర్వహిస్తున్నారు. డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ ఆడిన 4 మ్యాచ్‌ల్లోనూ గెలిచి 12 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. మూడు మ్యాచ్‌ల్లో నెగ్గిన చైనా జట్టు 9 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఈ రెండు జట్లకు ఇప్పటికే సెమీ ఫైనల్ బెర్తులు ఖరారయ్యాయి.

# తెలంగాణ గ్రాండ్ మాస్టర్ అర్జున్ సంచలనం



ఢిల్లీ: భారత నంబర్ వన్, తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఇరిగేశి అర్జున్ సంచలనం సృష్టించాడు. ప్రపంచ నంబర్ వన్, నార్వే దిగ్గజం మాగ్నస్ కార్ల్‌సన్‌పై అర్జున్ విజయం సాధించాడు. ఎనిమిదో రౌండ్ గేమ్‌లో అర్జున్ ఎత్తులకు చిత్తయిన కార్ల్‌సన్ 20 ఎత్తుల్లో ఓటమి పాలయ్యాడు. ఓపెన్ విభాగంలో 10 మంది మేటి గ్రాండ్ మాస్టర్ల మధ్య 18 రౌండ్ల పాటు బ్లిట్జ్ టోర్నీ జరుగుతోంది. తొలి రోజు 9 రౌండ్ గేములు జరిగాయి. 9 రౌండ్ గేములు ముగిశాక కార్ల్‌సన్ 6.5 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా, భారత గ్రాండ్ మాస్టర్లు ప్రజ్ఞానంద 6 పాయింట్లతో 2వ స్థానంలోను, అర్జున్ 5.5 పాయింట్లతో 3వ స్థానంలో ఉన్నారు. తొలి రోజు అర్జున్ నోదిర్‌బెక్, నిహాల్ సరిన్, విదిత్, కార్ల్‌సన్‌పై 4 గేముల్లో గెలిచి, విన్సెంట్, డానియల్ దుబోవ్, నారాయణన్‌తో 3 గేములను డ్రా చేసుకుని, సో వెస్లీ, ప్రజ్ఞానందతో 2 గేముల్లో ఓడిపోయాడు. ఇదే టోర్నీలోని మహిళల బ్లిట్జ్ విభాగంలో తొలి రోజు 9 రౌండ్ గేములు ముగిశాక భారత్ ప్లేయర్లు దివ్య దేశ్‌ముఖ్, వంతిక అగర్వాల్, కోనేరు హంపి 4.5 పాయింట్లతో సంయుక్తంగా నాలుగో స్థానంలో ఉన్నారు. భారత్‌కే చెందిన ద్రోణవల్లి హారిక 4 పాయింట్లతో 7వ స్థానంలోను, వైశాలి 3.5 పాయింట్లతో 9వ స్థానంలో ఉన్నారు.



# భారీ స్కోరైనా.. తప్పని ఇంగ్లండ్ ఓటమి

## వెస్టిండీస్ ఓపెనర్ల ఊచకోత

ఢిల్లీ: ఇంగ్లండ్‌తో నాలుగోటీ20లో వెస్టిండీస్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టు కుంది. ఇంగ్లీష్ జట్టు విధించిన భారీ లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించింది. 5 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించిన వెస్టిండీస్ క్లీన్‌స్వీప్ గండం నుండి బయటపడింది. స్వదేశంలో వెస్టిండీస్ బట్లర్ బృందంతో 5 మ్యాచ్‌ల టీ 20 సిరీస్ ఆడుతోంది. ఇందులో భాగంగా తొలి మూడు మ్యాచ్‌లల్లో గెలిచిన ఇంగ్లండ్ ఇప్పటికే సిరీస్‌ను కైవలసం చేసుకుంది. ఈ క్రమంలో ఇరు జట్ల మధ్య సెయింట్ లూయిస్ వేదికగా ఆదివారం తెల్లవారు జామున నాలుగో టీ20 జరిగింది. డారెన్ సామీ జాతీయ క్రికెట్ స్టేడియంలో టాస్ గెలిచిన వెస్టిండీస్ తొలుత బౌలింగ్‌ను ఎంచుకుంది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్‌కు ఓపెనర్లు ఫీల్ సాల్ట్, విల్ జాక్స్ అదిరిపోయే ఆరంభం అందించారు. సాల్ట్ 35 బంతుల్లోనే 5 పోర్లు, 4 సిక్స్‌లతో 55 పరుగులు చేయగా, జాక్స్ 12 బంతుల్లోనే 1 ఫోర్, 2 సిక్సర్లుతో 25 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లలో కెప్టెన్ జోస్ బట్లర్ 23 బంతుల్లో 38 పరుగులతో రాణించగా, జాకోబ్ బెతెల్ మెరుపు ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. మొత్తంగా 32 బంతులు ఎదుర్కొన్న బెతెల్ 4 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 62 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఆఖర్లో సామ్ కర్రాన్ ధనాధన్ ఇన్నింగ్స్ 13 బంతుల్లో 24 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. ఫలితంగా ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 218 పరుగులు చేసింది. వెస్టిండీస్ బౌలర్లలో గుడకేశ్ మోటీ 2 వికెట్లు, అల్జారీ జోసేఫ్, రోస్టన్ ఛేజ్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు. ఇక కొండత లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్ ఆది నుండి దుమ్ము లేపింది. ఓపెనర్లు ఎవిన్ లూయిస్, షాయి హోప్ సుడిగాలి ఇన్నింగ్‌సతో పరుగుల విధ్వంసం సృష్టించారు. ఇంగ్లండ్ బౌలింగ్‌ను ఊచకోత కోస్తూ లూయిస్ సిక్సర్ల వర్షం కురిపించగా, హోప్ బౌండరీలతో పరుగులు రాబట్టాడు. లూయిస్ మొతతనంగా 31 బంతుల్లో 4 ఫోర్లు, 7 సిక్సర్లతో 68 పరుగులు చేయగా, హోప్ 24 బంతుల్లో 7 ఫోర్లు 3 సిక్సర్ల సాయంతో 54 పరుగుల స్కోర్ చేశాడు. వీరి మెరుపు అర్ధ శతకాలకు తోడు కెప్టెన్ రోవ్‌మన్ పావెల్ 38 పరుగులు, షెర్ఫానే రూథర్‌ఫర్డ్ 29 పరుగలతో నాటౌట్‌గా విలువైన ఇన్నింగ్స్ ఆడారు. ఫలితంగా 19 ఓర్లలోనే వెస్టిండీస్ టార్గెట్‌ను పూరిన తచేసింది. 5 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసి ఇంగ్లండ్‌పై ఘన విజయం సాధించింది.

# ఒక్క సెంచరీ చేయని స్టార్స్

## మూడు ఫార్మాట్లలోనూ వైఫల్యం

## ఈ జాబితాలో విరాట్ కోహ్లీ




ఢిల్లీ: దేశాలన్నీ ప్రస్తుతం టీ20, వన్డే సిరీస్‌లతో బిజీబిజీగా ఉన్నాయి. ఈ సంవత్సరం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ20 వరల్డ్ కప్ సహా పలు కీలక సిరీస్‌లు జరిగాయి. చాలా మంది ఆటగాళ్లు అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. కానీ కొందరు స్టార్ ప్లేయర్లు మాత్రం తీవ్ర నిరాశపరిచారు. మూడు ఫార్మాట్‌లలోనూ ఆకట్టుకోలేకపోయారు. గడచిన 10 నెలల్లో ఇప్పటి వరకూ ఒక్క సెంచరీకూడా నమోదుచేయలేకపోయారు. ఈఏడాది ఒక్క సెంచరీ కూడా లేకుండా ఎక్కువ ఇన్నింగ్స్‌లు ఆడిన ఆటగాళ్లుగా నిరాశపరిచారు. అటువంటి వారిలో విరాట్ కోహ్లీ ఒకడు. టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ ఈ ఏడాది దారుణంగా ఆడుతున్నాడు. ఇప్పటి వరకూ 25ఇన్నింగ్స్‌లు ఆడినప్పటకీ ఒక్కటికూడా సెంచరీ చేయలేకపోయాడు. ప్రస్తుత తరం సెంచరీల రారాజుగా భావించే కోహ్లీ ఈఏడాది పదకొండు నెలలుగడుస్తున్నా ఒక్క శతకం కూడా బాదలేదు. ఇది భారత్‌క్రికెట్ వర్గాలనుసైతం కలవరపాటుకు గురిచేసింది. అంతేకాకుండా పలు మ్యాచ్‌ల్లో రెండంకెల స్కోర్లు కూడా చేయలేక వైఫల్యం చెందాడు. అయితే త్వరలోనే ప్రారంభం కానున్న బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో కోహ్లీ బరిలోకి దిగనున్నాడు. ఈ సిరీస్‌లోనైనా అతడు సెంచరీ చేస్తాడని భావిస్తున్నాయి. ఇక పాకిస్థాన్ మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ ఈ ఏడాది ఇంత వరకూ ఒక్క సెంచరీ కూడా కొట్టలేకపోయాడు. మూడు ఫార్మాట్‌లలో కలిపి ఏకంగా 29 ఇన్నింగ్స్‌లు ఆడాడు.ఈ ఇన్నింగ్స్‌లో అఅతడు సాధించిన అత్యధిక స్కోరు 75 పరుగులు మాత్రమే. మొత్తంగా ఈ సంవత్సరంలో బాబర్ ఇంత వరకూ 888 పరుగులు చేశాడు. ఈ లిస్టులో మరో పాకిస్థాన్ ఆటగాడు సైమ్ ఆయుబ్ ఉన్నాడు. ఈ సంవత్సరంలో ఒక్క మ్యాచ్‌లోనూ 100 పరుగులు కూడా చేయలేదు. మొత్తం 29 ఇన్నింగ్స్‌లలో 634 పరుగులు చేశాడు. ఇతని అత్యధిక స్కోరు 82 పరుగులుగా ఉంది. అలాగే న్యూజిలాండ్ ప్లేయర్ గ్లెన్ ఫిలిప్స్ కూడా ఈఏడాది ఇంతవరకూ ఇంకా సెంచరీచేయలేదు. ఈ యేడాదిలో 27ఇన్నింగ్స్‌ల్లో 701 పరుగులుచేశాడు. అతడి అత్యధిక స్కోరు 78 పరుగులే కావడం విశేషం. ఇక ఆస్ట్రేలియా కీలక ఆటగాడు మిచెల్ మార్ష్ ఈ ఏడాది 27 ఇన్నింగ్స్‌ల్లో బరిలోకి దిగినప్పటికీ అంతంత మాత్రంగానే ప్రదర్శన చేశాడు. ఒక్క మ్యాచ్‌ల్లోనూ మూడంకెల స్కోర్ నమోదుచేయలేదు.మొత్తం689పరుగులు చేయగా, వీటిల్లో అత్యధిక స్కోరు 80పరుగులే ఉన్నాయి. ఈ స్టార్ ఆటగాళ్లు ఎంతో మంచి ప్రదర్శనతో సెంచరీలు కొడతారని ఆశించిన అభిమానులకు చివరకు నిరాశ తప్పలేదు.




# పురుషుల హాకీ జట్టుకు తొలిసారి జాతీయ టైటిల్

ఢిల్లీ: సుదీర్ఘ చరిత్ర కలిగిన జాతీయ సీనియర్ పురుషుల హాకీ ఛాంపియన్‌షిప్‌లో కొత్త ఛాంపియన్ అవతరించింది. చెన్నైలో ముగిసిన ఈ ప్రతిష్టాత్మక ఛాంపియన్‌షిప్‌లో ఒడిశా జట్టు తొలిసారి టైటిల్‌ను సొంతం చేసుకుని చరిత్ర సృష్టించింది. ఏకపక్షంగా సాగిన ఫైనల్లో ఒడిశాజట్టు 5-1 గోల్స్ తేడాతో 3సార్లు ఛాంపియన్ అయినహరియాణా జట్టును బోల్తాకొట్టించి జాతీయఛాంపియన్‌గా నిలిచింది. ఒడిశా తరపున శిలానంద్ లాక్రా 48వ నిముషం, 57వ నిముషం, 60 నిముషాల్లో 3 గోల్స్ సాధించగా, రజత్ ఆకాశ్ టేర్కే 11వ నిముషంలో, ప్రతాప్ లాక్రా 39వ నిముషంలో ఒక్కో గోల్ చేశారు. హరియాణా జట్టుకు జోగిందర్ సింగ్ 55వ నిముషంలో ఏకైక గోల్‌ను అందించాడు. 96 ఏళ్ల చరిత్ర కలిగిన జాతీయ ఛాంపియన్‌షిప్‌లో ఒడిశా జట్టుకిదే తొలి టైటిల్ కావడం విశేషం.. మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్ జట్టు 2-1తో మణిపూర్ జట్టును ఓడించింది.

# ఈక్విటీ పెట్టుబడుల్లో సెలక్షన్ మస్ట్

ముంబై, నవంబరు 17: స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టడం కాస్త రిస్క్‌తో కూడుకున్న వ్యవహారమే. అయితే సరైన అవగాహనతో, పక్కా వ్యూహంతో పెట్టుబడి పెడితే కచ్చితంగా లాభాలు సంపాదించే అవకాశం ఉంటుంది. స్టాక్ మార్కెట్లో స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్, లార్జ్ క్యాప్ స్టాక్స్ ఉంటాయి. వీటి గురించి కచ్చితమైన అవగాహన ఉండాలి. అప్పుడే వీటిలో పెట్టుబడులు పెట్టి, మీ ఆర్థిక లక్ష్యాన్ని నెరవేర్చుకోగలరు. డైవర్సిఫికేషన్ స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్, లార్జ్ క్యాప్ స్టాక్‌లను కంపెనీల పరిమా



ణం, మార్కెట్ కేపిటలైజేషన్ ఆధారంగా వర్గీకరిస్తారు. భారీ పెట్టుబడితో, పెద్ద స్థాయిలో వ్యాపారం చేసే కంపెనీ స్టాక్‌లను లార్జ్ క్యాప్ స్టాక్స్ అంటారు. ఇలాంటి కంపెనీలు ఎలాంటి ఒడుదొడుకులు వచ్చినా, తట్టుకొని నిలబడగలుగుతాయి. పెట్టుబడిదారులకు దీర్ఘకాలంలో మంచి రాబడులను అందిస్తాయి. స్మాల్‌క్యాప్ కంపెనీలకు భారీ పెట్టుబడులు ఉండవు. అలాగే వాటి వ్యాపార పరిధి కూడా తక్కువగానే ఉంటుంది. కనుక మార్కెట్ ఒడుదుడుకులను ఇవి తట్టుకోలేవు. కానీ అన్నీ కలిసి వస్తే, ఇవి పెట్టుబడిదారులకు భారీ లాభాలను ఆర్జించిపెట్టగలవు. మిడ్ క్యాప్ కంపెనీల పరిస్థితి కాస్త భిన్నంగా ఉంటుంది. మిడ్ క్యాప్ కంపెనీలకు భారీ పెట్టుబడుల మద్దతు ఉండదు. కానీ చిన్నపాటి మార్కెట్ అస్థిరతలను ఇవి కొంత వరకు తట్టుకోగలవు. అదే సమయంలో ఇవి మంచి గ్రోత్ పొటెన్షియాలిటీని కలిగి ఉంటాయి. కనుక పెట్టుబడిదారులు తమ పోర్ట్‌ఫోలియోను డైవర్సిఫై చేసుకోవాలి. అంటే తమ పోర్ట్‌ఫోలియోలో తగు నిష్పత్తిలో స్మాల్‌క్యాప్, మిడ్ క్యాప్,లార్జ్ క్యాప్ స్టాక్స్‌ను చేర్చుకోవాలి. అప్పుడే రిస్క్‌తగ్గుతుంది. దీర్ఘకాలంలో మంచి రాబడులు రావడానికి అవకాశం ఏర్పడుతుంది. గ్రోత్ ఆపర్చ్యూనిటీస్ స్మాల్‌క్యాప్ కంపెనీలకు వృద్ధి అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా కొత్తగా ప్రారంభించిన కంపెనీలు, బిజినెస్‌లు, స్టార్టప్‌లకు మంచి గ్రోత్ పొటెన్సియాలిటీ ఉంటుంది. కనుక పెట్టుబడిదారులకు భారీ లాభాలు వచ్చే అవకాశముంది. అయితే వీటికి మార్కెట్ కేపిటలైజేషన్ తక్కువగా ఉంటుంది. కనుక మార్కెట్ ఒడుదుడుకులను ఇవి తట్టుకోలేకపోవచ్చు. ఇది పెట్టుబడిదారులకు కాస్త రిస్క్ అనే చెప్పవచ్చు. లార్జ్ క్యాప్ కంపెనీల వద్ద భారీ స్థాయిలో మూలధనం ఉంటుంది. కనుక మార్కెట్ ఒడుదొడుకులను తట్టుకుని ఇవి నిలబడగలుగుతాయి. కనుక పెట్టుబడిదారులకు నష్ట భయం తక్కువగా ఉంటుంది. పైగా దీర్ఘకాలంలో మంచి రాబడులు సంపాదించే అవకాశముంటుంది. మిడ్ క్యాప్ కంపెనీ పరిస్థితి కాస్త మధ్యస్థంగా ఉంటుంది. దీనిలో రిస్క్, రివార్డ్ రెండూ సమాన స్థాయిలో ఉంటాయి. కనుక మీ పోర్ట్‌ఫోలియోలో ఈ మూడు కేటగిరీల స్టాక్‌లను తగు నిష్పత్తిలో చేర్చుకోవడం మంచిది. ఎకనామిక్ ట్రెండ్స్ మార్కెట్‌ట్రెండ్స్, సెక్టోరల్ పెర్ఫార్మెన్స్ ఆధారంగా స్మాల్, మిడ్, లార్జ్ క్యాప్ ఫండ్స్ ప్రతిస్పందిస్తూ ఉంటాయి.

# అమ్మకాల్లో ఇ-కామర్స్ జోష్

న్యూఢిల్లీ, నవంబరు 17: పండుగ సీజన్ దుమ్ము రేపిం ది. బిలియన్ల అమ్మకాలతో ఇ-కామర్స్ రంగం మరింత దూసుకెళ్లింది. భారతదేశంలో దసరానుంచి దీపావళి వరకు పండుగ సీజన్ అమ్మకాలు రికార్డులు బద్దలుకొట్టాయి. టైర్ 2-3 నగరాల ద్వారా నడిచే భారతదేశ ఇ-కామర్స్ రంగం ఈ సంవత్సరం పండుగ సీజన్‌లో సుమారుగా 14 బిలియన్ల (రూ.1.18లక్షల కోట్ల కంటే ఎక్కువ) స్థూల వాణిజ్య విలువ (జిఎంవి) నమోదు చేసింది. గత సంవత్సరం పండుగ కాలంలో పోలిస్తే, ఈ సంవత్సరం ఫెస్టివల్ సీజన్ 12 శాతం వృద్ధిని సూచిస్తుందని ఒక నివేదిక తెలిపింది. నివేదిక ప్రకారం, శీఘ్ర వాణిజ్యం (చిరు విక్రయాలు), ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్, బ్యూటీ, పర్సనల్ కేర్ (బిపిసి), గృహోపకరణాలు, కిరాణాసామాగ్రితో సహా పలువర్గాలలో స్థిరమైన వినియోగదారు ఖర్చులు ఈ వృద్ధికి దోహదపడ్డాయని తెలిపింది. ప్రీమియంఉత్పత్తులు, తక్కువ సగటు అమ్మకపు ధర (ఎఎస్‌పి) వస్తువులతో అధిక కొనుగోళ్లు, ఈ పండుగ సీజన్‌లో (సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 31 వరకు) డైనమిక్ వినియోగదారుల మార్కెట్‌ను సూచించింది. పెద్ద ఉపకరణాలు, ప్రీమియం ఎలక్ట్రానిక్స్ వంటి అధిక ఎఎస్‌పి ఉత్పత్తులు మెట్రో ప్రాంతాలలో బలమైన డిమాండ్‌ను కలిగి ఉండగా, ఫ్యాషన్, ఎఎస్‌పిలో సరసమైన వస్తువులు ఇతర ప్రాంతాలలో ఫ్రీక్వెన్సీ వృద్ధిని కొనసాగించాయని నివేదిక పేర్కొంది. 'భారత్‌లో 2024 పండుగ సీజన్ (టైర్ 2+ కస్టమర్లు) ఖర్చు సామర్థ్యానికి మాకు భరోసా ఇస్తుంది. ఈ కస్టమర్‌లు ఇ కామర్స్‌పై తమ నమ్మకాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ఆన్‌లైన్‌లో వాలెట్‌లో ఎక్కువవాటాను తీసుకువచ్చారు. దీంతో రాబోయే కొన్నేళ్లలో ఇకామర్స్ వృద్ధిని కొనసాగించడానికి మేము సిద్ధంగా ఉన్నాము' అని పేర్కొంది. చిన్న నగరాలు ఖర్చులలో అత్యధిక వృద్ధి రేటును ప్రదర్శించాయి. 2024లో 13శాతానికి ఎగబాకాయి. తగ్గింపుల లభ్యత-ఆఫర్లు టైర్2+ కస్టమర్‌లు అధిక ఎఎస్‌పి ఉత్పత్తులను కేటగిరీలలో కొనుగోలు చేయడానికి వీలు కల్పించింది. ఇంకా, ప్రీపెయిడ్ లావాదేవీలలో మార్కెట్ పెరుగుదల ఉంది. ఇది చిన్న పట్టణాలలో షాపింగ్ అనుభవాన్ని మెరుగుపరిచింది. కొత్త దుకాణదారుల సముపార్జనల రేటు మందగించినప్పటికీ ప్రతి దుకాణదారుల వ్యయం 56 శాతం పెరిగింది.



# వాణిజ్యం

# ఇ -బ్యాంకుల్లో మీ డబ్బులు సేఫ్: ఆర్‌బిఐ

న్యూఢిల్లీ, నవంబరు 17: దేశంలో చాలా మంది తమ బ్యాంక్ ఖాతాను తెరవటానికి ముందు వందసార్లు ఆలోచిస్తుంటారు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది తమకు సమీపంలోని ఏదైనా గ్రామీణ బ్యాంక్ లేదా పోస్టాఫీసు వద్ద డబ్బును పొదుపు చేసుకునేందుకు అకౌంట్ ఓపెన్ చేస్తుంటారు. ప్రభుత్వ హామీ ఉన్న బ్యాంకులు ఉన్నప్పటికీ దేశంలో ఇప్పటికీ చాలా మంది మన పెద్దవాళ్లు బ్యాంకులను నమ్మటంలో వెనుకడుగువేస్తుంటారు. దానికి కారణం వారి బాల్యంలో నష్టాలతో కనుమరుగైన అనేక బ్యాంకులేనని వారు చెబుతుంటారు. అయితే ఇప్పుడు ప్రతి ఏటా మాదిరిగానే రిజర్వు బ్యాంక్ దేశంలోని బ్యాంకులకు సంబంధించి ఒక జాబితాను ప్రకటించింది. పతనం అవ్వటానికి ఆస్కారం లేని కొన్ని బలమైన బ్యాంకులకు సంబంధించిన జాబితాను ఈ క్రమంలో ఆర్బీఐ వెల్లడించింది. తాజాగా రిజర్వు బ్యాంక్ డొమెస్టిక్ సిస్టమ్యాటికల్లీ ఇంపార్టెంట్ బ్యాంకుల (డిఎస్ఐబి) జాబితాను విడుదల చేసింది. 2023లోమాదిరిగానే జాబితాను సిద్ధం చేసిందని వెల్లడైంది. సిస్టమ్యాటికల్లీ ఇంపార్టెంట్ బ్యాంకులు ఆర్‌బిఐచే గుర్తించబడిన ఆర్థిక సంస్థలు. వీటి పతనం ఆర్థిక సంక్షోభాన్ని ప్రేరేపించటంతో పాటు మొత్తం ఆర్థిక వ్యవస్థ స్థిరత్వానికి ముప్పు కలిగిస్తాయి. అందువల్లనే వీటిని ఆర్బీఐ చేత (డిఎస్ఐబి)గా గుర్తించబడ్డాయి. దీనిని 2014లో ప్రారంభించిన తర్వాత.. 2015-16లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసీఐసీఐ బ్యాంకులు జాబితాలో చోటు దక్కించుకున్నాయి. దీని తర్వాత 2017లో స్టేట్ బ్యాంక్, ఐసీఐసీఐతో పాటుగా హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ డిఎస్ఐబి జాబితాలో చోటు దక్కించుకున్నాయి. తాజా డిఎస్ఐబి రూల్స్ ప్రకారం స్టేట్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సీ ఫ్రేమ్‌వర్క్ కింద ఏప్రిల్ 2025 నుంచి మరింత కేపిటల్ మెయిన్టైన్ చేయాల్సి ఉంటుంది. ఫ్రేమ్‌వర్క్ ప్రకారం నియమించబడిన బ్యాంకులు వాటి వ్యవస్థాగత ప్రాముఖ్యతను బట్టి తగిన బకెట్లలో ఉంచబడతాయి. అధిక బకెట్‌కు రుణదాత ఇతర ఫైనాన్స్ మెట్రిక్స్




కాకుండా పెద్ద కేపిటల్ బఫర్‌ను నిర్వహించడం అవసరం. ఈ క్రమంలో స్టేట్ బ్యాంక్ కేపిటల్ అవసరాలు గతంలో ఉన్న 60శాతం నుంచి 20బేసిస్ పాయింట్లు పెంచబడి 80 శాతానికి చేర్చబడిందని ఆర్బీఐ పేర్కొంది. అలాగే హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ ప్రస్తుతం క్యాపిటల్ అవసరాలను 20శాతం నుంచి 40శాతానికి పెంచుతుందని ఆర్‌బీఐ తెలిపింది. అలాగే ఐసీఐసీఐ బ్యాంక్ 20 శాతం మూలధన అవసరాన్ని నిర్వహించాల్సి ఉంటుందని సెంట్రల్‌బ్యాంక్ తన నివేదికలో తేటతెల్లంచేసింది. దీని ప్రకారంప్రభుత్వ యాజమాన్యంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో పాటు ప్రైవేటు రంగానికి చెందిన ఐసీఐసీఐ, హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంకులు ఖాతాలు తెరవటానికి అత్యంత సురక్షితమైనవిగా పేర్కొనబడ్డాయి.


# కాసులు కురిపిస్తున్న స్టాక్ మార్కెట్లు

ముంబై, నవంబరు 17: ప్రస్తుతం స్టాక్‌మార్కెట్‌పైనా శ్రద్ధ చూపుతున్నారు. అయితే ఇటీవల విడుదలైన ఒక నివేదిక ప్రకారం భారతీయ కుటుంబాలు గత పదేళ్లలో స్టాక్ మార్కెట్ ద్వారా ఒక లక్ష కోట్ల డాలర్లు సంపాదించాయి. దేశంలో స్టాక్ మార్కెట్‌కు పెరుగుతున్న ఆదరణకు ఈలెక్కలు ప్రమాణికంగా నిలుస్తున్నాయి. గతంతో పోల్చితే ఇప్పుడు స్టాక్ మార్కెట్‌కు ఆదరణ పెరిగినందున పెట్టుబడులు, రాబడి కూడా పెరిగే అవకాశంఉంది. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సంస్థ అయిన మోర్గాన్ స్టాన్లీ ఈ నివేదికను వెల్లడించింది. దీని ప్రకారం, భారతీయులు స్టాక్ మార్కెట్ నుంచి లాభాలు ఆర్జిస్తున్నారు. అయితే ఈక్విటీలలో మాత్రం ఇప్పటికీ తక్కువగానే పెట్టుబడి పెడుతున్నారు. ఇది వారి ఆదాయంలో మూడుశాతం మాత్రమే ఉంది. రాబోయే యేడాదిలో ఈ సంఖ్య రెండింతలకు చేరుకుంటుంది. దేశంలో గత పదేళ్లలో జాబితా చేయబడిన అన్ని కంపెనీల మార్కెట్ కేపిటలైజేషన్ మార్చి 2014 నాటికి 1.2 లక్షల కోట్ల డాలర్ల నుంచి 5.4 లక్షల కోట్ల డాలర్లకు చేరుకున్నాయి. ఇది ప్రపంచంలో ఐదో అతిపెద్ద మార్కెట్‌గా మారింది. గ్లోబల్ కేపిటలైజేషన్‌లో దేశం వాటా 2013లో కేవలం 1.6శాతం మాత్రమే ఉండేది. ఇప్పుడు 2024నాటికి 4.3శాతానికి చేరుకుంది. గత దశాబ్దంగా బంగారం 22 శాతం పెరిగిన ఎక్కువ సంపదను తీసుకువచ్చింది. బంగారం, ఈక్విటీలలో పెట్టుబడులు ప్రస్తుతం ఆశాజనకంగానే ఉన్నాయి. పెట్టుబడిదారులకు రాబడిని అందిస్తున్నాయి.



# ఉత్పాదకత పెంపులో ఎఐ బూస్ట్

న్యూఢిల్లీ, నవంబరు 17: ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలకు తోడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ప్రభావంతో 2025లో టెక్నాలజీ అమలు, వ్యూహాత్మక భాగస్వామ్యాలకు ప్రాధాన్యత పెరుగుతుందని నాస్కామ్ చైర్‌పర్సన్ సింధు గంగాధరన్ అభిప్రాయపడ్డారు. ఎఐతో పెద్ద ఎత్తున కోతలు ఉంటాయన్న అంశంపై ఆదేశిస్తూ.. నైపుణ్యాల పెంపు, ఉత్పాదకత పెంపొందించడంలో ఏఐని సహాయకారిగా చూడాలన్నారు. దీన్ని అసాధారణ సాంకేతికతగా అభివర్ణించారు. దీనివల్ల ఉద్యోగాల నష్టం తగ్గేనంటూ.. ఉత్పాదకతను కోరుకుంటున్నానని, ఎన్నో ప్రయోజనాలను అందిస్తుందని తెలియజేస్తోంది. మారుతున్న అవసరాలకు అనుగుణంగా కొనసాగాలంటే వ్యాపార సంస్థలు అత్యాధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని ఆమె చెప్పారు. ఈ సంస్థ పరిమాణంతో సంబంధం ఉంది. సాంకేతికపరంగా వస్తున్న మార్పుల నేపథ్యంలో బలమైన భాగస్వామ్యాలతోనే పెద్ద సవాళ్లను అధిగమించి, రాణించగలమన్నారు. లాంగ్వేజ్ నమూనాలను అర్థం చేసుకుని, వాటిని ఏ విధంగా వినియోగించుకోగలమో చూడాలని సూచించారు. భారత్‌లో ఏఐ మిషన్ నైపుణ్యాల పెంపునకు ప్రాధాన్యత అవ్వాలన్నారు. ఎస్ఏపీ ల్యాబ్స్ ఇండియా చీఫ్‌గానూ పనిచేస్తున్న గంగాధరన్ విటా 2,500-3,000 మేర ఉద్యోగులను పెంచుకుంటున్నట్లు చెప్పారు. బెంగళూరు, గురుగ్రామ్, పుణె, ముంబై, హైదరాబాద్‌లో ఎస్ఏపీకి కేంద్రాలున్నాయి. ఇక్కడ అత్యుత్తమ నైపుణ్యాలను గుర్తించడం వారికి కీలకమన్నారు. ఎస్పీకి భారత్ అత్యంత వేగవంతమైన వృద్ధి కేంద్రంగా ఉందని సంస్థ సీఈవో క్రిస్టియన్ క్లీన్ తెలిపారు. భవిష్యత్‌లో అతిపెద్ద కేంద్రాల్లో ఒకటిగా అవతరిస్తుంది. ప్రస్తుతం ఎస్పీకి టాప్10 దేశాల్లో ఒకటిగా ఉంటున్నట్లు చెప్పారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14